



www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక






Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 08 శనివారం | మార్చి 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 172
Navabhoomi daily fallows..
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur


# గులాబీ బాస్ ఎంట్రీ!


- 12 నుంచి 27 వరకు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
- 9 నుంచి జరిగే తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో కేసీఆర్ హాజరు
- అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశానిర్దేశం
- 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం: భారీ బహిరంగసభకు ప్లాన్

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో
బీఆర్ఎస్ వ్యవస్థాపకులు, మాజీ సీఎం కేసీఆర్ వ్యవహారం తెలంగాణ వ్యాప్తంగా మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం నుంచే పార్టీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫాంహౌజ్‌లో పార్టీ ముఖ్యనేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో గులాబీ బాస్ సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, కవిత సహా పలువురు నేతలు హాజరయ్యారు. దాదాపుగా 3 గంటలకు పైగా జరిగిన ఈ భేటీలో కేసీఆర్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 12 నుంచి 27 వరకు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. ఇప్పటికే రాష్ట్ర కేబినెట్‌లో చర్చించి సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అయితే గత బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంలో ఒకరోజు మాత్రమే కేసీఆర్ హాజరయ్యారు. బడ్జెట్ తర్వాత మీడియా పాయింట్ వద్ద మాట్లాడి వెళ్లిపోయారు. ఒకరోజు అసెంబ్లీకి వచ్చి మొహం చాటేశారని కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పించారు. దీంతో ఈసారి జరగనున్న సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారా లేదా అని తెలంగాణ రాజకీయాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈనెల 9 నుంచి జరిగే తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో బీఆర్ఎస్ అధినేత పాల్గొంటారని గులాబీ వర్గాలంటున్నాయి. కాళేశ్వరం, అప్పుల విషయం, ఎన్నికల హామీల అమలు విషయంలో ప్రభుత్వం తీరును సభ సాక్షిగా కేసీఆర్ ఎండగడతారని బీఆర్ఎస్ నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. అంతే కాకుండా పార్టీని సంస్థాగతంగా బలోపేతం దిశగా కేసీఆర్ ప్రణాళికలు రచించినట్లు తెలుస్తోంది. ఏప్రిల్ 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

# నేడు చంద్రబాబు కానుకలు



- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ కానుకలు
- రాష్ట్రవ్యాప్తంగా లక్ష మందికి పైగా మహిళలకు ఉపాధి
- కరువు పీడిత కర్నూలు, అనంతపురం జిల్లాల్లో ఎక్కువగా అమలు
- రూ.250 కోట్లతో కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమానికి శ్రీకారం
- శిక్షణ పొందిన వారికి తొలి 6 మాసాలు ప్రభుత్వమే ఉపాధికల్పన

2

అమరావతి-నవభూమిబ్యూరో
దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మందికి పైగా మహిళలకు ఉపాధి లభించనుంది. దీనిని కరువు పీడిత కర్నూలు, అనంతపురం జిల్లాల్లో ఎక్కువగా అమలు చేయాలని నిర్ణయించారు. ఏపీ సీఎం చంద్రబాబు మహిళలకు వరాలు ప్రకటించనున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ కానుకలను ప్రకటించనున్నట్టు ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి. ప్రధానంగా మహిళలకు 250 కోట్ల రూపాయలతో చేపట్టిన కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమానికి శనివారం సీఎం శ్రీకారం చుట్టనున్నారు. దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మందికి పైగా మహిళలకు ఉపాధి లభించనుంది. దీనిని కరువు పీడిత కర్నూలు, అనంతపురం జిల్లాల్లో ఎక్కువగా అమలు చేయాలని నిర్ణయించారు. ఈ శిక్షణ పొందిన వారికి తొలి ఆరు మాసాలు ప్రభుత్వమే పని కల్పించనుంది. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న యూనిఫాం కుట్టడంతో పాటు.. ప్రభుత్వ కార్యక్రమాలకు అవసరమైన పనులను కూడా వారికే అప్పగించేలా.. ప్రణాళిక సిద్ధం చేసినట్టు సీఎంవో తెలిపింది. అదేవిధంగా చిన్న సూక్ష్మ మధ్యతరగతి పరిశ్రమల్లో మహిళలకు ఉపాధి కల్పించే కార్యక్రమానికి కూడా సీఎం చంద్రబాబు రిబ్బన్ కటింగ్ చేయనున్నారు. తద్వారా.. మహిళలను పారిశ్రామికంగా ప్రోత్సహించనున్నారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేసే ఆయాలు, సిబ్బందికి

# 21 మంది ఐపీఎస్‌ల బదిలీ

- ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీలు, ఇద్దరు డీఐజీలు, ఇద్దరు నాన్ కేడర్ ఎస్పీల బదిలీ
- మిగిలిన 14 మంది ఎస్పీలకు బదిలీ
- వరంగల్ సీపీగా సన్ ప్రీత్ సింగ్, నిజామాబాద్ సీపీగా సాయి చైతన్య, రామగుండం సీపీగా అంబర్ కిషోర్, ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధుశర్మ బదిలీ



2

హైదరాబాద్-నవభూమిబ్యూరో
తెలంగాణ రాష్ట్రంలో మరోసారి భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీ జరిగింది. 21 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీ అయిన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీలు, ఇద్దరు డీఐజీలు, ఇద్దరు నాన్ కేడర్ ఎస్పీలు ఉన్నారు. మిగిలిన 14 మంది ఎస్పీలను బదిలీ చేశారు. అదనపు డీజీ (పర్సనల్)గా అనిల్ కుమార్ నియమిస్తూ, ఎస్పీఎఫ్ డైరెక్టర్‌గా ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. సీఐడీ

# ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్

- ఆర్టీసీ ఉద్యోగులకు 2.5 శాతం డీఏ
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి
- డీఏ వల్ల ఆర్టీసీపై ప్రతి నెలా 3.6 కోట్ల భారం
- ఇప్పటి వరకు 5 వేల కోట్ల విలువైన రూ.150 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో
తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. ఆర్టీసీ యాజమాన్యంతో చర్చించి ఆర్టీసీ ఉద్యోగులకు 2.5 శాతం డీఏ ప్రకటిస్తున్నట్లు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. 2.5 శాతం డీఏ వల్ల ఆర్టీసీపై ప్రతి నెలా 3.6 కోట్ల భారం పడనుందని మంత్రి తెలిపారు. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన తర్వాత ఇప్పటి వరకు రూ.150 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. దాదాపు 5 వేల కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్

# బీఎడ్ పేపర్ లీక్!

- పరీక్ష రద్దు చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- నాగార్జున వర్సిటీ బీఎడ్ మొదటి సెమిస్టర్ పరీక్షలు
- అరగంట ముందే క్వశ్చన్ పేపర్ లీక్
- తీవ్రంగా పరిగణించిన మంత్రి నారా లోకేశ్

2



అమరావతి-నవభూమిబ్యూరో
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బీఎడ్ మొదటి సెమిస్టర్ పరీక్షా పత్రం లీకేజి అంశాన్ని ప్రభుత్వం సీరియస్ గా పరిగణిస్తోంది. నేటి మధ్యాహ్నం 2 గంటలకు జరగాల్సిన ప్రాస్పెక్టివ్స్ ఇన్ చైల్డ్ డెవలప్‌మెంట్ పరీక్షకు సంబంధించి ప్రశ్నాపత్రం నిర్ణీత సమయానికి అరగంట ముందే లీక్ కావడం తీవ్ర కలకలం రేపింది. దీనిపై విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కొన్ని గంటల వ్యవధిలోనే స్పందించారు. పేపర్ లీక్ పై విచారణ నిర్వహించాల్సిందిగా ఉన్నత విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అలాగే పరీక్షను రద్దు చెయ్యాలని నిర్ణయం తీసుకున్నారు.

# కొడాలి నానికి బిగ్ షాక్?

**2 కేసుల్లో హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు మాజీ మంత్రి కొడాలి నాని అనుచరులకు నోటీసులు..!**



అమరావతి-నవభూమిబ్యూరో
గత వైసీపీ ప్రభుత్వంలో కూటమి పార్టీల నేతల్ని టార్గెట్ చేసిన వారిపై ప్రస్తుతం చంద్రబాబు సర్కార్ కొరడా ఝుళిపిస్తోంది. ఇదే కోవలో తాజాగా పోసాని కృష్ణమురళి అరెస్టు తర్వాత నెక్ట్స్ ఎవరన్న దానిపై జోరుగా చర్చ నడుస్తోంది. ఇలాంటి సమయంలో గుడివాడ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. గతంలో ఓ రెండు కేసుల్లో హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు మాజీ మంత్రి కొడాలి నాని అనుచరులకు షాకిచ్చారు.

# షేర్ మార్కెట్ జోష్.. ఇన్వెస్టర్లు ఖుష్

- మార్కెట్ పడిపోతున్న సంతోషపెట్టిన షేర్లు..
- ఒక్క రోజులో 15% లాభం..
- ఇన్వెస్టర్లలో ఆనందోత్సాహాలు

2



అమరావతి-నవభూమిబ్యూరో
స్టాక్ మార్కెట్లో ఊహించిన దాని కంటే ఒకోసారి ఊహించనివే ఎక్కువ జరుగుతాయని మరోసారి తెలుస్తుంది. గత పది రోజులుగా స్టాక్ మార్కెట్ తీవ్ర నష్టాలకి గురైనప్పటికీ కొన్ని పెన్నీ స్టాక్స్ మాత్రం అదరగొడుతూ మంచి రిటర్న్స్ ఇస్తూ ఇన్వెస్టలను ఖుష్ చేస్తున్నాయి. అంతేకాకుండా ఇలాంటి సమయంలో గతం కంటే బాగా పనితీరు కనబరిచాయి. ఈ వారం స్టాక్ మార్కెట్ చివరి ట్రేడింగ్ రోజున మరోసారి పెట్టుబడిదారులను నిరాశపరిచింది. అయితే ట్రేడింగ్ సమయంలో రోజంతా హెచ్చుతగ్గులకు గురైంది. చివరికి సెన్సెక్స్ నష్టాలతో ముగియగా, నిఫ్టీ స్వల్ప లాభంతో ముగిసింది. మరోవైపు ఒక స్టాక్ పెట్టుబడిదారులను సంతోషపరిచింది. స్టాక్ మార్కెట్ పతనం ఉన్నప్పటికీ ఈ షేర్ 15 శాతం వృద్ధి సాధించింది. ఈ షేర్ పేరు త్రివేణి టర్బైన్ లిమిటెడ్. ఇవాళ శుక్రవారం ఈ స్టాక్ రూ.546.90 వద్ద మొదలై ట్రేడింగ్ మొత్తంలో రూ.639కి చేరుకుంది. అయితే తరువాత కొంతవరకు పడిపోయింది. కానీ చివరికి 15 శాతం లాభంతో రూ.615.40 వద్ద ముగిసింది. అయితే ఈ వారం రోజుల్లో ఈ స్టాక్ 27 శాతం లాభపడింది.
షేర్ పర్ఫార్మెన్స్ ఎలా ఉందంటే : ఈ స్టాక్ గత 6 నెలల్లో పెట్టుబడిదారులను నిరాశపరిచింది. కానీ 6 నెలల క్రితం సెప్టెంబర్ 9న ఈ షేర్ ధర రూ. 746, ఇప్పుడు రూ.615.40. ఇలాంటి పరిస్థితిలో ఈ 6 నెలల్లో

# సీఎం ఆప్తుడికి ఎమ్మెల్సీ ఖరారు

- తెలంగాణ ఎమ్మెల్సీ అభ్యర్థులపై దాదాపు స్పష్టత
- 5 స్థానాల్లో కాంగ్రెస్ 3, సీపీఐకు ఒకటి
- ఒక సీటు బీఆర్ఎస్ గెలిచే అవకాశం
- సీఎం ఆప్తుడు కుసుమకుమార్‌కు ఎమ్మెల్సీ ఛాన్స్
- సామాజిక సమీకరణల ఆధారంగా ఎంపిక

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో
తెలంగాణ ఎమ్మెల్సీ అభ్యర్థులపై దాదాపు స్పష్టత వస్తోంది. సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. అయిదు స్థానాలకు జరుగుతున్న ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఒక్క స్థానం దక్కనుంది. కాంగ్రెస్ మిత్రపక్షంగా సీపీఐకు ఒక సీటు కేటాయించనున్నారు. మిగిలిన 3 స్థానాల్లో రేవంత్ సామాజిక సమీకరణాల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక పైన హైకమాండ్‌తో చర్చలు చేస్తున్నారు. అందులో భాగంగా రేవంత్ ఆప్తుడు కుసుమ కుమార్‌కు సీటు ఖాయమైనట్లు సమాచారం. అదే విధంగా మరో రెండు స్థానాల పైన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. రేవంత్ మంత్రాంగం ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక కోసం సామాజిక సమీకరణాల ఆధారంగా చర్చలు జరుగుతున్నాయి. 10వ తేదీతో నామినేషన్ల గడువు ముగియనుంది. దీంతో, ఈ రోజే అభ్యర్థులను కాంగ్రెస్ అధికా రికంగా ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో అద్దంకి దయాకర్ మాల సామాజిక వర్గ నేతకు మొదటి ప్రాధాన్యత దక్కుతుందని భావిస్తున్నారు. రేవంత్ సలహాదారుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి పేరు ప్రచారంలో ఉంది. అయితే, సామాజిక సమీకరణాల ఆధారంగా ఇప్పుడు అవకాశం దక్కకుంటే రాజ్యసభకు పంపే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఎంబీసీల నుంచి మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్, చరణ్ కౌశిక్ రేసులో ఉన్నారు. కుసుమ కుమార్ కు ఛాన్స్ పార్టీ కోసం పని చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని పార్టీ నూతన ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ హామీ ఇచ్చారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ మిత్రుడు కుసుమ కుమార్ పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. డిప్యూటీ సీఎం భట్టితో పాటుగా మంత్రి ఉత్తమ్ సైతం

# అసెంబ్లీకి రావొద్దు!

- ఏపీ మంత్రికి రఘురామ రూలింగ్..!
- సరేనంటూ సభ నుంచి వెళ్లిపోయిన మంత్రి
- ఏపీ అసెంబ్లీలో ఆసక్తికర ఘటన

2



అమరావతి-నవభూమిబ్యూరో
ఏపీ అసెంబ్లీలో ఇవాళ ఓ ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర మంత్రి ఒకరిని ఉద్దేశించి డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు సంచలన ఆదేశాలు ఇచ్చారు. గతంలో అధికార కూటమి చెప్పినా పట్టించుకోకపోవడంతో నేరుగా రఘురామ రంగంలోకి దిగి ఆయన్ను ఉద్దేశించి అసాధారణ రీతిలో రూలింగ్ ఇచ్చారు. దీంతో ఈ విషయం చర్చనీయాంశమైంది. విషయానికొస్తే.. జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కొద్ది రోజులుగా జ్వరంతో బాధపడుతున్నారు. చికిత్స కూడా తీసుకుంటున్నారు. అయినా జ్వరం తగ్గకపోవడంతో ఆయన అలాగే అసెంబ్లీకి

# రాములమ్మకు కీలక పదవి?

- తెలంగాణ రాజకీయాల్లో యాక్టివ్ అవుతున్న విజయశాంతి
- ఢిల్లీ వేదికగా మంత్రాంగం మొదలుపెట్టిన మాజీ సినీనటి
- ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖార్గేతో భేటీ
- ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖార్గే నుంచి కీలకమైన హామీ

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో
రాములమ్మ తిరిగి రాజకీయంగా యాక్టివ్ అవుతున్నారు. కాంగ్రెస్‌లో కీలక పాత్ర పోషించేందుకు సిద్ధమయ్యారు. ఢిల్లీ వేదికగా మంత్రాంగం మొదలు పెట్టారు. ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖార్గేతో భేటీ అయిన విజయశాంతి రాష్ట్రంలో ప్రభుత్వం .. పార్టీ వ్యవహారాల పైన చర్చించారు. తనకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ విషయంలో పార్టీ అధినేత నుంచి స్పష్టమైన హామీ వచ్చినట్లు సమాచారం. పార్టీ కోసం యాక్టివ్‌గా పని చేయాలని సూచించారు. ఇప్పుడు విజయశాంతికి పదవి విషయంలో రేవంత్ నిర్ణయం కీలకంగా మారనుంది. మారుతున్న లెక్కలు కాంగ్రెస్ లో ఇప్పుడు ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక పైన ఉత్కంఠ కొనసాగుతోంది.
అయిదు ఎమ్మె ల్సీ స్థానాలకు ఈ నెల 10న నామినేషన్ల గడువు ముగియ నుంది. అయిదు స్థానాల్లో ఒకటి ప్రతిపక్ష బీఆర్ఎస్ కు వెళ్లనుంది. కాంగ్రెస్ కు దక్కే నాలుగు సీట్లలో ఒకటి మిత్రపక్షం సీపీఐకు కేటాయించేలా నిర్ణయం జరిగింది. సీపీఐ నుంచి చాడా వెంకటరెడ్డికి ఖరారు చేయనున్నట్లు సమాచారం. ఇక, కాంగ్రెస్ ఒక సీటు తమకు కేటాయించాలని ఎంఐఎం అధినేత అసద్ నేరుగా సీఎం రేవంత్ కు ఫోన్ చేసి అభ్యర్థించారు. త్వరలో స్థానిక సంస్థల కోటాలో ఖాళీ అయ్యే ఎమ్మెల్సీ స్థానం కేటాయిస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. దీంతో, మూడు స్థానాలు కాంగ్రెస్ కే దక్కనున్నాయి. పార్టీ కసరత్తు ఈ మూడు స్థానాలకు అభ్యర్థుల ఎంపిక పైన రేవంత్ ఇప్పటికే తన ప్రతిపాదనలు సిద్ధం చేసారు.

# పోసానికి బెయిల్

- పోలీసు కస్టడీ డిస్మిస్..!

2




అమరావతి-నవభూమిబ్యూరో
టాలీవుడ్ నటుడు పోసాని కృష్ణమురళికి భారీ ఊరట లభించింది. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ పై గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన అనుచిత వ్యాఖ్యల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న పోసాని కృష్ణమురళిని హైదరాబాద్ =లో తాజాగా పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత రైల్వే కోడూరు కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్ కు తరలించారు. ఆ తర్వాత వరుసగా ఆయనకు రిమాండ్లు కొనసాగుతున్నాయి. ఈ తరుణంలోపోసానికి భారీ ఊరట లభించింది. వైసీపీ నేత పోసాని కృష్ణమురళి గత ప్రభుత్వ హయాంలో కూటమి నేతలైన చంద్రబాబు, పవన్, లోకేష్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ




# సామ రామ్మోహన్ రెడ్డికి ఎమ్మెల్సీ ఫిక్స్ అయినట్లేనా..

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోరు ముగిసింది. ఇప్పుడు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల పోరు షురూ అయ్యింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో 5 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. మార్చి 29వ తేదీ నాటికి శాసన మండలిలో ఐదు స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఈ స్థానాలు భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. మార్చి 20వ తేదీన పోలింగ్ జరుగనుంది. దీంతో ప్రధాన పార్టీల్లోని ఆశావహులు ఎమ్మెల్సీ సీటు దక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీటు పొందేందుకు రాష్ట్ర స్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు లాబీయింగ్‌లు చేస్తున్నారు. ఈ 5 సీట్లలో కాంగ్రెస్‌కు 4 దక్కే అవకాశం ఉంది.4 ఎమ్మెల్సీలు గెలిచే అవకాశం ఉండటంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల తాకిడీ ఎక్కువైంది. టిక్కెట్ కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఎమ్మెల్సీ రేసులో జీవన్ రెడ్డి, జగ్గారెడ్డి, వేం నరేందర్ రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి, జట్టి కుసుమ కుమార్, కుమార్ రావు, హర్కార వేణు గోపాల్ రావు, అంజన్ కుమార్ యాదవ్, చరణ్ కౌశిక్, సునీతా రావు, సరితా యాదవ్ పేర్లు వినిపిస్తున్నాయి. వీరంతా పార్టీ అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.ఎవరి ప్రయత్నాలు ఎలా ఉన్నా.. ఎమ్మెల్యే కోటాలో టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డికి ఎమ్మెల్సీ కన్ఫామ్ అయినట్లు సమాచారం అందుతోంది. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్‌గా, పార్టీ అధికార ప్రతినిధిగా ఎదిగారు సామ. అడ్వకేట్‌గా, మీడియా స్పోక్స్‌పర్సన్‌గా కాంగ్రెస్ పార్టీకి ఎన్నో విధాలుగా సేవలు అందిస్తున్నారు.



## 10న గ్రూప్-1 ఫలితాలు వెల్లడి.. ప్రకటించిన టీజీపీఎస్సీ



**హైదరాబాద్-నవభూమి:** గ్రూప్స్ ఫలితాల వెల్లడికి టీజీపీఎస్సీ తేదీలను ఖరారు చేసింది. ఈ నెల 10వ తేదీన గ్రూప్-1 ఫలితాలను వెల్లడించనుంది. 10 నుంచి 18వ తేదీ మధ్య గ్రూప్-1, 2, 3 ఫలితాలను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.గ్రూప్-2 ఫలితాలకు సంబంధించి 11వ తేదీన జనరల్ ర్యాంకింగ్ జాబితా ప్రకటించనున్నారు. గ్రూప్-3 ఫలితాలకు సంబంధించి 14న జనరల్ ర్యాంకింగ్ జాబితా విడుదల చేయనున్నారు. ఈ నెల 17న హాస్టల్ వెల్ఫేర్ తుది ఫలితాలను, 19న ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఫైనల్ ఫలితాలను ప్రకటించనున్నట్లు టీజీపీఎస్సీ అధికారులు వెల్లడించారు.

## 138 ఏండ్ల చరిత్ర కలిగిన నిజాం కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్



**హైదరాబాద్-నవభూమి:**138 ఏండ్ల చరిత్ర కలిగిన నిజం కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్ వరించింది. ఈ మేరకు శు క్రవారం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మెయిల్ ద్వారా కళాశాలకు ఏ గ్రేడ్‌ను ప్రకటించింది. దీంతో కళాశాలలో ప్రిన్సిపాల్‌తో పాటు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఏవి రాజశేఖర్ మాట్లాడుతూ.. కళాశాలలోని బోధన, బోధనేతర సిబ్బంది సమిష్టి కృషితోనే కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్ వరించిందన్నారు. కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్ రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఉత్సాహంతో అకాడమిక్‌ను అభివృద్ధి పరచడంతో పాటు మౌలిక వసతులను మరింత పెంపొందిస్తామని తెలిపారు. 138 ఏళ్ల చరిత్ర కలిగిన నిజాం కళాశాలకు ప్రస్తుతం బి ప్లస్ ప్లస్ గ్రేడ్ ఉండేదని అన్నారు. కళాశాల మొత్తంలో కేవలం 14 మంది రెగ్యులర్ ఫ్యాకల్టీలతో కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్ సాధించడం ఆనందంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఎం కుమార్‌ను ఆయన ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి నిజాం కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్ వచ్చిందని తెలిపారు. దీంతో వీసీ ప్రిన్సిపాల్ ఏవి రాజశేఖర్‌ను అభినందించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్ రేణుక, ప్రొఫెసర్ అబ్కా నాగేశ్వరరావు, డాక్టర్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ ఆస్పత్రి ఆవరణలో బాలుడి మాయం.. 24 గంటల్లోనే కిడ్నాపర్లను పట్టుకున్న పోలీసులు



**నల్లగొండ -నవభూమి:**నల్లగొండ ప్రభుత్వ అస్పత్రిలో ఈ నెల 4 వ తేదీన కిడ్నాప్‌నకు గురైన బాలుడిని నల్లగొండ టూటౌన్ పోలీసులు సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఈ కేసును ఛాలెంజ్ గా తీసుకుని టూ టౌన్ పోలీసులకు గైడ్ చేస్తూ కేసును చేధించారు.ఎస్పీ పవార్ తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో నివాసం ఉండే ఎండీ అహ్మద్-షమీ మున్నీసా దంపతులకు ఇద్దరు పిల్లలు. వారికి కూతురు అలీనా (5), కొడుకు రెహమాన్ (3) ఉన్నారు. ఈ నెల 4వ తేదీన సాయంత్రం 4 గంటలకు ఆస్పత్రి ఆవరణలో ఆడుకుంటుండగా అబ్దుల్ రెహమాన్ అదృశ్యమయ్యాడు. బాలుడు కనిపించకపోవడంతో తల్లిదండ్రులు చుట్టుపక్కల అంతా వెతికారు. ఎంతకీ ఆచూకీ దొరక్కపోవడంతో నల్లగొండ టూ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. షమీ మున్నీసా ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు 24 గంటల్లోనే కేసును చేధించారు. బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చారు.బాలుడి ఆచూకీ కోసం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కూడా బాలుడి ఆచూకీ కోసం ఆరు పోలీసు బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. నల్గొండ డీఎస్పీ కె.శివరాం రెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ టూటౌన్ సీఐ రాఘవరావు పర్యవేక్షణలో బాలుడి ఆచూకీని కనుగొన్నారు. నల్లగొండ టూ టౌన్ %ూ×% రావుల నాగరాజు తన సిబ్బంది సాగర్ల శంకర్, లావూరి బాలకోటి, జానకి రామ్ తో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలోని సీసీటీవీ కెమెరాలు పరిశీలించి నేరస్థుడిని గుర్తించారు. నార్కట్‌పల్లి మండలం మాంద్ర గ్రామానికి చెందిన రాపోలు సీతారాములు (40)గా గుర్తించారు. నిందితుడి నుంచి బాలుడిని రక్షించి తల్లిదండ్రులకు అప్పగించారు.నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా.. తన చిన్నమ్మ కూతురు ముద్దముల అరుణకు ముగ్గురు కూతుళ్లు ఉన్నారని.. మగ సంతానం లేకపోవడంతో ఈ బాలుడిని కిడ్నాప్ చేసినట్లు వెల్లడించారు. అనంతరం నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.అతని చిన్నమ్మ కూతురూ ముద్దముల అరుణ కు ముగ్గురు కూతుర్లు వుండి మగ సంతానము లేకపోవడంతో ఆమె కోసం ఈ బాలున్ని కిడ్నప్ చేసినట్టు ఒప్పుకున్నాడు. నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలలో బాలుడు గత కొద్ది రోజుల నుండి ఆడుకోవడము గమనించి అతన్ని కిడ్నాప్ చేసుకుని పోయి మగ పిల్లలు లేని అతని చెల్లెలు అరుణ కు ఇవ్వడము ఇచ్చాడు. అరుణ నుంచి బాలున్ని స్వాదినం చేసుకుని బాలున్ని తల్లిదండ్రులకు అప్పగించారు. నిందితుణ్ణి రిమాండ్ కు తరలించారు.

## తల్లీ కూతుళ్లు అదృశ్యం

**హైదరాబాద్-నవభూమి:**ఇన్‌స్టాగ్రామ్‌లో చాటింగ్ చేస్తున్న భార్యను మందలించాడు భర్త. దీంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. భార్యను చెల్లెలు ఇంటి వద్ద ఉంచడంతో ఇంట్లో చెప్పకుండా భార్య తన కూతురుతో కలిసి అదృశ్యమైన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుంట్లూర్ రావినారాయణరెడ్డి కాలనీలో నివాసం ఉండే గుమ్మడి స్వామికి 2010లో గుమ్మడి ఆశ(35)తో వివాహం జరిగింది. వీరికి వైష్ణవి, నిఖిత అను ఇద్దరు సంతానం. ఆశ కూలీగా పని చేస్తుంది.ఆశ బుధవారం రాత్రి 8గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తితో ఇన్‌స్టాగ్రామ్‌లో చాటింగ్ చేస్తుంది. ఈ విషయాన్ని గమనించిన భర్త స్వామి ఎవరితో చాటింగ్ చేస్తున్నావని ప్రశ్నించడంతో ఆమె మౌనం వహించింది. దీంతో భార్య భర్తల మధ్య గొడవ జరిగింది. వెంటనే స్వామి అంజనాద్రినగర్ కాలనీలో నివాసం ఉండే తన చెల్లెలు రజిత వద్దకు ఆశ, కూతురు నిఖితను తీసుకుని పోయి అక్కడ ఉంచాడు. అనంతరం స్వామి తిరిగి రావినారాయణరెడ్డి కాలనీలోని తన ఇంటికి వచ్చాడు.

# ఇక నుంచి ఫోన్‌లోనే ఇంటి నిర్మాణ పర్మిషన్లు..



**హైదరాబాద్-నవభూమి:**ఇల్లు కట్టాలంటే.. అనుమతి కోసం ఆఫీసుల చుట్టూ తిరగాల్సిందే. అధికారులు అందుబాటులో ఉన్నా.. ఆ డాక్యుమెంట్, ఈ పత్రం అంటూ తిప్పుతూనే ఉంటారు. నెలల తరబడి తిరిగితే తప్ప అనుమతి వస్తుందో లేదో తెలియని పరిస్థితి. అయితే.. ఇప్పుడు ఆ తిప్పలు తప్పినట్టే. కూర్చున్న చోటు నుంచే ఇంటి నిర్మాణ అనుమతులు పొందే అవకాశాన్ని కల్పించింది జీహెచ్‌ఎంసీ. నగరవాసుల ఇబ్బందులను పరిగణలోకి తీసుకుందో లేక, మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా మారుతుందో.. ఇక నుంచి ఇంటి నిర్మాణ అనుమతులు ఫోన్ ద్వారానే ఇచ్చే సౌలభ్యాన్ని కల్పిస్తోంది.ఫోన్‌లోనే 'బిల్డ్ నౌ' వెబ్‌సైట్‌ను ఉపయోగించి దరఖాస్తు చేసుకోవచ్చని.. అధికారులు పరిశీలించి గరిష్ఠంగా 15 రోజుల్లో అనుమతి పొందవచ్చని జీహెచ్‌ఎంసీ చెప్తోంది. ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పని చేయనుండటం గమనార్హం. ఇంటి స్థల విస్తీర్ణం 75 గజాల్లోపు ఉంటే దరఖాస్తును సమర్పించగానే వెంటనే అనుమతి వచ్చేస్తుంది. ఈ కొత్త విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం మొదటగా హైదరాబాద్ పరిధిలో అందుబాటులోకి తీసుకురానుంది. మార్చి 10వ తేదీ నుంచి కొత్త సాఫ్ట్‌వేర్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలుస్తోంది.ఈ 'బిల్డ్ నౌ' యాప్ నిమిషాల్లోనే ఇంటి డ్రాయింగ్ పరిశీలిస్తుంది. భవన నిర్మాణానికి ఆర్కిటెక్ట్‌లు రూపొందించే డ్రాయింగ్‌ను ప్రామాణికంగా తీసుకోనుంది. ప్రస్తుత వ్యవస్థలో డ్రాయింగ్ పరిశీలనకు కొన్ని వారాల సమయం పడుతుండగా.. ఈ యాప్ మాత్రం నిమిషాల్లోనే పరిశీలించి అనుమతి తొందరగా వచ్చే అవకాశాన్ని కల్పించనుంది. అంతేకాకుండా.. జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, టీడీసీపీ, ఇతర స్థానిక సంస్థలు, పట్టణాభివృద్ధి సంస్థలు, అగ్నిమాపక శాఖ, నీటిపారుదల శాఖ, రెవెన్యూ, మూసీ నది అభివృద్ధి సంస్థ, తదితర శాఖలన్నింటితో 'బిల్డ్ నౌ' యాప్‌తో అనుసంధానమై పని చేయనుంది. ఈ యాప్ ద్వారా కేవలం దరఖాస్తు చేసుకుని పర్మిషన్ పొందటమే కాకుండా.. దరఖాస్తుకు సంబంధించిన అప్ డేట్స్.. ఏ అధికారి వద్ద పెండింగులో ఉంది, ఇతరత్రా వివరాలను దరఖాస్తుదారు తెలుసుకోవచ్చు. ఇందుకు సంబంధించిన సమాచారం.. తెలుగు, ఇంగ్లీషు భాషల్లో అందుబాటులో ఉండనుంది.సామాన్యుడు సైతం తనకున్న ఇంటి స్థలంలో ఎన్ని అంతస్థులు కట్టుకోవచ్చు, సెట్ బ్యాక్ ఎంత వదలాలి, దరఖాస్తు విధానం గురించి వెబ్‌సైట్‌లోనే పూర్తి వివరాలు ఉంటాయి. ప్రశ్న అడిగితే చాలు.. ప్రభుత్వ ఉత్తర్వులు, వాటి నిబంధనలతో సహా సూచనలు కూడా యాప్ అందించనుంది. డ్రాయింగ్ ప్రకారం 3డీ ఇంటి నమూనాలను కూడా ఈ యాప్‌లో చూసే అవకాశం ఉంది.

# మహిళా దినోత్సవ వేళ.. సీఎం శుభవార్త.. నేడే ప్రారంభం..



**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు మరో శుభవార్త అందించింది. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 2.5 శాతం డియర్‌నెస్ అలవెన్స్ (డిఏ) పెంపును ప్రకటించారు. ఈ పెంపుతో ప్రతినెల ఆర్టీసీపై అదనంగా రూ.3.6 కోట్లు భారం పడనుండగా.. ఉద్యోగులంతా ఈ నిర్ణయాన్ని హర్షిస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన తర్వాత ఇప్పటి వరకు దాదాపు 150 కోట్ల మంది ఉచితంగా ప్రయాణించారని.. దీని కారణంగా ఉద్యోగులపై అదనపు భారం పడి ఒత్తిడికి గురయినా.. వారు నిరంతరం శ్రమిస్తున్నారని మంత్రి ఉద్యోగులను అభినందించారు.

ఇక.. మహిళా సాధికారతను మరింత బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుంది. కోటి మంది మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసి కోటీశ్వరులుగా మార్చే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి మిషన్ - 2025 కు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మిషన్ కింద.. గ్రామాల్లో సెర్ప్, పట్టణాల్లో మెప్మా పరిధిలో ఉన్న మహిళా సంఘాలను ఐక్యపరిచే నిర్ణయం తీసుకున్నారు. ఇకపై.. ఈ మహిళా సంఘాలన్నీ ఒకే వ్యవస్థ కింద పనిచేస్తూ.. అభివృద్ధికి మరింత దోహదపడతాయి.

మహిళా సాధికారతలో భాగంగా.. ఇందిరా మహిళా శక్తి బస్సుల ప్రారంభానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. మొదటి దశలో %-% మండల మహిళా సమైక్య సంఘాల ద్వారా 150 బస్సులు ఆర్టీసీకి అద్దె ప్రాతిపదికన అందించనున్నారు. తదుపరి దశలో.. మరో 450 బస్సులు చేర్చుతూ.. మొత్తం 600 బస్సులు మహిళా సంఘాల ఆధ్వర్యంలో నడపనున్నారు. ఈ ప్రతిష్టాత్మక పథకాన్ని రేపు సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ విధంగా.. మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. దీనిని పైలెట్ ప్రాజెక్ట్ కింద వరంగల్, ఖమ్మం, కరీంనగర్, మహబూబ్ నగర్ జిల్లాలను చేర్చారు. దీనిలో వీరిని భాగస్వాములను చేశారు. దీని ద్వారా బస్సు ప్రయాణికులకు ఉపశమనం కలగనుంది.

ఇదిలా ఉండగా.. మహిళా సాధికారతకు పట్టం కడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి మిషన్ -2025 కు కేబినెట్ ఆమోదం తెలిపింది. గ్రామాల్లో సెర్ప్ కింద, పట్టణాల్లో మెప్మాగా విడిపోయి ఉన్న మహిళా సంఘాలు ఇకనుంచి ఒకే గొడుకు కింద తెస్తూ తీర్మానం చేశాయి.

# రాములమ్మకు కీలక పదవి?

**(1వపేజీ తరువాయి)** ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ ఈ రోజు అభ్యర్థుల అంశం పైన పార్టీ అధినాయకత్వంతో చర్చించనున్నారు. ఓసీ, ఎస్సీ, మైనార్టీలకు అవకాశం దక్కుతుందని అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో ఓసీని తప్పించి.. బీసీ, ఎస్సీ, మైనార్టీకి ఛాన్స్ ఇస్తారని మరో వాదన వినిపిస్తోంది. ఈ సమయంలోనే మాజీ ఎంపీ విజయశాంతి నేరుగా ఏఐసీసీ చీఫ్ ఖార్గేతో భేటీ అయ్యారు. గతంలో టీఆర్ఎస్ నుంచి ఎంపీగా పని చేసిన విజయశాంతి..2023 ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లోకి వచ్చారు. ఎన్నికల తరువాత ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి యాక్టివ్ రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. అప్పుడప్పుడు ట్వీట్లు చేస్తున్నారు. విజయశాంతికి హామీ రేవంత్ ప్రభుత్వంలో రాములమ్మకు ప్రాధాన్యత ఉంటుందని తొలుత భావించారు. 2024లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో విజయశాంతి తిరిగి మెదక్ నుంచి పోటీ చేస్తారని అప్పట్లో ప్రచారం జరిగింది. కానీ, విజయశాంతి పోటీకి దూరంగా ఉన్నారు. బీఆర్ఎస్ ను టార్గెట్ చేస్తూ సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. ఇప్పుడు నేరుగా ఢిల్లీ నుంచి తన రాజకీయ రీ ఎంట్రీ ఇవ్వాలని విజయశాంతి భావిస్తున్నారు. అందులో భాగంగా ఇప్పుడు ఎమ్మెల్సీ ఎంపిక వేళ ఢిల్లీలో పార్టీ చీఫ్ తో సమావేశం అయ్యారు. మహిళా కోటాలో తనకు ఎమ్మెల్సీ ఇవ్వాలని కోరారు. దీని ద్వారా రాష్ట్రంలో పార్టీ కోసం శక్తి మేర పని చేస్తానని చెప్పినట్లు తెలుస్తోంది. ఇందుకు ఖర్గే సైతం సానుకూలంగా స్పందించారని చెబుతున్నారు. రేవంత్ ఛాయిస్ అయితే, ప్రస్తుతం ఎమ్మెల్సీ సీట్లు కాంగ్రెస్ కు మూడు దక్కనున్నాయి. ఈ మూడు సీట్ల కోసం దాదాపు 14 మంది ముఖ్యులు రేసులో ఉన్నారు. గతంలో హామీ ఇచ్చిన వారితో పాటుగా పార్టీలో సీనియర్లు గా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. అదే విధంగా పార్టీ కొత్త ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ సైతం పార్టీ కోసం పని చేసిన వారికే ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేసారు. ఈ సారి ఎమ్మెల్సీల ఖరారులో కొత్త ఇంఛార్జ్ అభిప్రాయం కీలకం కానుంది. ఇక.. విజయశాంతికి ఈ విడత ఎమ్మెల్సీ సీటు ఇస్తారా.. మలి విడత పరిశీలిస్తారా అనేది స్పష్టత రావాల్సి ఉంది. అదే సమయం లో విజయశాంతికి ప్రాధాన్యత విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ అభిప్రాయం కీలకం కానుంది. దీంతో, ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక ఇప్పుడు పార్టీలో ఆసక్తిని పెంచుతోంది.

# అసెంబ్లీకి రావొద్దు!

**(1వపేజీ తరువాయి)**చ్చేస్తున్నారు. దీంతో ఆయన్ను అసెంబ్లీకి రావద్దని మంత్రి లోకేష్, విష్ణుకుమార్ రాజు తదితరులు వారిస్తున్నారు. అయినా ఆయన వినడం లేదు. ఇవాళ కూడా చేతికి కనోలా పెట్టుకుని అసెంబ్లీకి హాజరయ్యారు. గోరుగల్లు రిజర్వాయర్ పై సమాధానం ఇచ్చి, తన సీట్లో మంత్రి రామానాయుడు కూర్చున్న సందర్భంలో ఈ ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. స్పీకర్ స్థానంలో ఉన్న రఘురాం కృష్ణంరాజు మంత్రి నిమ్మల తామరాకు మీద నీటిబొట్టులా సమాధానం చెప్పారని సరదాగా అన్నారు.దీనిపై మంత్రి లోకేష్ వెంటనే స్పందించి.. అన్నకు బాగోలేదు అయినా అసెంబ్లీకి వచ్చేస్తున్నారు. చెప్పినా వినడం లేదు. మీరైనా రూలింగ్ ఇవ్వండి అధ్యక్షా అని అడిగారు. అలాగే జ్వరం అని నాకు తెలియదు.. రామానాయుడు నాకు చాలా కాలంగా తెలుసు మా ఊరు పక్కవాడే. పట్టుదల మనిషి. జ్వరం తగ్గేవరకు అసెంబ్లీకి రా వద్దని రూలింగ్ ఇచ్చి తీరాల్సిందే అధ్యక్షా అని అసెంబ్లీలో బిజెపి పక్ష నేత విష్ణుకుమార్ రాజు కూడా కోరారు. దీంతో డిప్యూటీ స్పీకర్ రఘురామ .. మంత్రి నిమ్మల పరిస్థితిపై ఆరా తీశారు. విషయం తెలిసి వెంటనే స్పందించారు. డాక్టర్ రామానాయుడు గారు.. మీరు పని రాక్షసుడు.. ప్రజా సేవతో పాటు మీ ఆరోగ్యం కూడా చూసుకోండి. జ్వరం తగ్గేవరకు అసెంబ్లీకి రావద్దు. ఇది నా రూలింగ్ అని నిర్మొహమాటంగా చెప్పేశారు. దీంతో ఆయన అసెంబ్లీ నుంచి బయలుదేరి వెళ్లారు.

# ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌కు జై



**హైదరాబాద్-నవభూమి:**బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నేడు ఎర్రవెల్లి ఫాంహౌస్ లో పార్టీ నేతలతో సమావేశమయ్యారు. వారికి భవిష్యత్ దిశానిర్దేశం చేశారు. తెలంగాణ ప్రజలు ఇవాళ కష్టాల్లో ఉన్నారని, కాంగ్రెస్ హామీలు నమ్మి మోసపోయి గోసపడుతున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిజస్వరూపం ఏంటో ప్రజలకు అర్థమైందని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ కు జై కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్... తెలంగాణ ప్రజలు నిర్మించుకున్న రాజకీయ అస్తిత్వ పార్టీ అని స్పష్టం చేశారు. నేడు బీఆర్ఎస్ తోనే తమకు రక్షణ అని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు.

ఇక, ఏప్రిల్ 27కి బీఆర్ఎస్ పార్టీ పుట్టి పాతికేళ్లు కావొస్తుండడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా వరంగల్ జిల్లాలో లక్ష మందితో సభ నిర్వహిద్దామని అన్నారు. త్వరలోనే సభా వేదిక స్థలాన్ని నిర్ణయిస్తామని చెప్పారు. కాగా, బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో యావత్ తెలంగాణ సమాజానికి భాగస్వామ్యం ఉందని కేసీఆర్ అన్నారు. వరంగల్ సభ అనంతరం పార్టీని క్షేత్రస్థాయి వరకు బలోపేతం చేసి, కొత్త కమిటీలను నియమిస్తామని వివరించారు. పార్టీలో యువత, మహిళల ప్రాతినిధ్యం పెంచుతామని పేర్కొన్నారు.

## సీఎం ఆప్తుడికి ఎమ్మెల్సీ ఖరారు

**(1వపేజీ తరువాయి)**కుసుమ కుమార్‌కు మద్దతు ఇస్తున్నారు. గత 30 ఏళ్ల కాలంగా కాంగ్రెస్ లో ఉన్న నేత కావటంతో.. ఇప్పుడు ఎమ్మెల్సీగా అవకా శం ఇవ్వాలనే ప్రతిపాదనకు దాదాపు ఆమోద ముద్ర పడినట్లు తెలుస్తోంది. ఇక త్వరలో జీహెచ్‌ఎంసీ ఎన్నికలు కూడా జరుగుతాయన్న ప్రచారం ఉండటంతో హైదరాబాదులో దాదాపుగా 5 లక్షల మంది కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు ఉండటంతో కుసుమకుమార్ ఎంపిక కలిసొస్తుందని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. కొన్ని నెలల క్రితం కమ్మ గ్లోబల్ ఫోరం సమావేశాన్ని ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డిని కూడా కుసుమకుమార్ ఆహ్వానించారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణకు సంబంధించి వివాదం నడుస్తున్న నేపథ్యంలో మాదిగ సామాజిక వర్గానికి సీటు కేటాయించాలన్న అభిప్రాయాన్ని మరి కొందరు పార్టీ ముఖ్యులు తెరపైకి తెచ్చారు. తుది జాబితాలో మాదిగ సామాజిక వర్గం నుంచి ప్రధానంగా ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ రేసులో తొలి వరుస లో ఉన్నారు. మైనార్టీ కోటాలో మాజీ మంత్రి షబ్బీర్ అలీకి ఖాయం చేసే అవకాశం కనిపిస్తోంది.పోటీలో ఫిరోజ్ ఖాన్, ఖమ్మం నేత జావెద్ పేర్లు కూడా వినిపిస్తున్నాయి. సీనియర్ నేత జగ్గారెడ్డి ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. తాను పదవి కోసం రాలేదని జగ్గారెడ్డి చెబుతున్నారు. అటు విజయశాంతి పార్టీ చీఫ్ ఖర్గేతో సమావేశం అయ్యారు. ఈ రాత్రికి ఢిల్లీ నుంచి రానున్న ముఖ్యమంత్రి రేవంత్ తిరిగి రేపు సాయంత్రం ఢిల్లీ వెళ్లే అవకాశం ఉంది. నామినేషన్ల గడువు ముగుస్తుండంతో ఈ రోజు ఎమ్మెల్సీ అభ్యర్థుల పైన నిర్ణయం ఖాయంగా కనిపిస్తోంది. దీంతో, ఆశావాహుల్లో ఉత్కంఠ కొనసాగుతోంది.

## చంద్రబాబు కానుకలు

**(1వపేజీ తరువాయి)**సంబంధించి కూడా.. సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నవారు. వారి రిటైర్మెంట్ సమయానికి ఇచ్చే గ్రాట్యుటీని పెంచారు. ఇప్పటి వరకు కేవలం 10-50 వేల లోపు మాత్రమే ఉన్న వారి గ్రాట్యుటీని సర్వీసు ఆధారంగా 25 శాతం చొప్పున పెంచనున్నారు. గరిష్టంగా 2-3 లక్షలు, కనిష్టంగా లక్ష రూపాయలు వచ్చేలా నిర్ణయించారు. ఇక, ఆయాల విషయానికి వీరికి 10-20 వేల లోపుగా ఉన్న గ్రాట్యుటీని 50 వేల వరకు పెంచారు. దీనికి కూడా మహిళా దినోత్సవం రోజే శ్రీకారం చుట్టనున్నారు. ఆయా కార్యక్రమాలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న చంద్రబాబు ప్రారంభించనున్నారు.

## బీఎడ్ పేపర్ లీక్!

**(1వపేజీ తరువాయి)**ఇటువంటి సంఘటనలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని లోకేశ్ స్పష్టం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యాశాఖ అధికారులకు నిర్దేశించారు.

## కొడాలి నానికి బిగ్ షాక్?

**(1వపేజీ తరువాయి)**గుడివాడ మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని అనుచరులపై గతంలో రెండు కేసులు నమోదయ్యాయి. ఇందులో వాలంటీర్లను బలవంతంగా రాజీనామా చేయించడం, లిక్కర్ గౌడాన్ వ్యవహారంలో బెదిరించిన కేసులు ఉన్నాయి. వీటిలో కొడాలి నాని ప్రధాన అనుచరులుగా పేరున్న దుక్కిపాటి శశిభూషణ్ తో పాటు పాలడుగు రాంప్రసాద్, గుడివాడ వైసీపీ అధఈ రెండు కేసుల్లో మాజీ మంత్రి కొడాలి నానితో పాటు అప్పటి ఏపీ బెవరేజెస్ కార్పోరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి , జేసీ మాధవీలత పై గతంలో వివిధ సెక్షన్ల కింద గుడివాడ పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో వారు హైకోర్టును ఆశ్రయించడంతో 41ఏ నోటీసులిచ్చి విచారణ చేయాలని ఆదేశాలు ఇచ్చింది. దీని ప్రకారం గుడివాడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కొడాలి నాని అనుచరులకు 41ఏ నోటీసులు ఇచ్చారు. ఈ కేసుల్లో అనుచరుల విచారణ తర్వాత కొడాలి నానికి కూడా నోటీసులు జారీ చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. గత వైసీపీ ప్రభుత్వంలో కూటమి నేతలైన చంద్రబాబు, లోకేష్ పై కొడాలి నాని తీవ్ర విమర్శలు చేసే వారు. ఆయన మంత్రిగా ఉన్నప్పుడు, ఆ తర్వాత కూడా ఈ దాడి కొనసాగింది. దీనిపై అప్పట్లో టీడీపీ నేతలు ఫిర్యాదులు చేసినా పోలీసులు కేసులు నమోదు చేయలేదు. కానీ కూటమి ప్రభుత్వం రావడంతో ఇప్పుడు కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో కొడాలిని అరెస్టు చేస్తారన్న ప్రచారం కూడా జరుగుతోంది.

## షేర్ మార్కెట్ జోష్..ఇన్వెస్టర్లు కుష్

**(1వపేజీ తరువాయి)**పెట్టుబడిదారులకు 17 శాతానికి పైగా నష్టాన్ని ఇచ్చింది. అయితే, ఒక సంవత్సరం రిటర్న్ మనం పరిశీలిస్తే మాత్రం పెట్టుబడిదారులను సంతోష పెట్టింది అని చెప్పవచ్చు. ఒక సంవత్సరంలో దీని రాబడి 25 శాతం కంటే ఎక్కువగా ఉంది. ఇక ఒక సంవత్సరం క్రితం దీని ధర చూస్తే దాదాపు రూ.485గా ఉండేది.

లక్ష రూపాయల నుండి 7 లక్షల సంపాదన: ఈ స్టాక్ దీర్ఘకాలంలో పెట్టుబడిదారులకు అద్భుతమైన రాబడిని ఇచ్చింది. అంటే 5 సంవత్సరాలలో దాదాపు 600 శాతం రిటర్న్ ఇచ్చింది. 5 సంవత్సరాల క్రితం దీని ధర రూ. 89. ఇప్పుడు రూ.615.40. పోల్చి చూస్తే దీని 5 సంవత్సరాల రాబడి 591 శాతం. మీరు 5 సంవత్సరాల క్రితం అందులో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే ఇప్పుడు ఆ మొత్తం రూ.7 లక్షలుగా మారి ఉండేది. అంటే లక్ష పెట్టుబడి పెడితే 5 సంవత్సరాలలో రూ. 6 లక్షల లాభం వచ్చేది.

మహిళా ఉద్యోగులకు వుమెన్స్ డేకి గిఫ్ట్.. ఇక ఏడాదికి మరో 12 లీవ్స్ ఫ్రీగా తీసుకోవచ్చు.. మహిళా ఉద్యోగులకు వుమెన్స్ డేకి గిఫ్ట్.. ఇక ఏడాదికి మరో 12 లీవ్స్ ఫ్రీగా తీసుకోవచ్చు..కంపెనీ ఏం చేస్తుందంటే : ఈ కంపెనీ 100 మెగావాట్ల విద్యుత్ వరకు పారిశ్రామిక స్టీమ్ టర్బైన్లను తయారు చేస్తుంది. ఈ కంపెనీ 20కి పైగా పరిశ్రమలలో 6,000కి పైగా స్టీమ్ టర్బైన్లను ఏర్పాటు చేసింది. ఈ కంపెనీ 80కి పైగా దేశాలలో కొనసాగుతుంది. అఫీషియల్ వెబ్‌సైట్ ప్రకారం కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.19,562.15 కోట్లు.

## పోసానికి బెయిల్

**(1వపేజీ తరువాయి)**అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులోనే పోసానిని ఏపీ పోలీసులు హైదరాబాద్ లోని ఇంట్లో అరెస్టు చేసి తెచ్చారు. ఆ తర్వాత ఆయనపై రిమాండ్ల పర్వం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కడప మొబైల్ కోర్టులో ఆయన బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. మహేష్ బాబుతో ఎప్పటికీ నటించనని చెప్పిన ఏకైక స్టార్ హీరోయిన్ ఆమె అదే సమయంలో పోసాని కృష్ణమురళిని ఇదే కేసులో కస్టడీకి ఇవ్వాలంటూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్ ను కడప మొబైల్ కోర్టు తోసిపుచ్చింది. అనుచిత వ్యాఖ్యల కేసులో పోసానిని కస్టడీలోకి తీసుకుని విచారించేంత పరిస్థితి లేదని భావించిన కోర్టు.. ఆయనకు బెయిల్ మంజూరు చేసినట్లు తెలుస్తోంది. అలాగే పోలీసు కస్టడీని కూడా నిరాకరించింది. మరోవైపు పోసానికి ఈ కేసులో బెయిల్ లభించినా మిగతా కేసుల్లో నిందితుడిగానే ఉంటూ రిమాండ్ లో ఉన్నారు.



# లాడ్లీజీ మహరాజ్ ఆలయంలో ఘనంగా హెూలి సంబురాలు..



**ప్రయాగ్‌రాజ్-నవభూమి:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మధుర నివాసితుల హృదయాల్లో హెూలీ పండుగకు ప్రత్యేక స్థానం ఉంది. ప్రతి సంవత్సరం మధుర పట్టణం హెూలి పండుగ సందర్భంగా రకరకాల రంగులు పులుముకుంటుంది. గుజియా, తండై లాంటి స్వీట్‌లు, గులాల్, నీటి బెలూన్‌లు దర్శనమిచ్చాయంటే.. మధుర హెూలీకి సిద్ధమవుతోందని అర్థం. 2025 హెూలీ ఉత్సవాలకు కూడా మధుర సిద్ధమైంది. ఈ హెూలీ ఉత్సవాల సందర్భంగా సాంప్రదాయ కళా ప్రదర్శనలు ఉంటాయి. జానపద నృత్యాలను ప్రదర్శిస్తారు. రకరకాల రంగులు చల్లుకుంటారు.
ఈ హెూలీ ఉత్సవాల్లో భాగంగా హెూలీ పౌర్ణమికి సరిగ్గా వారం రోజుల ముందు యూపీ రాష్ట్రంలోని బర్సానాలో లడ్డూ హెూలీ వేడుకను జరుపుకుంటారు. బర్సానాలోని లాడ్లీ మహరాజ్ ఆలయంలో ఈ వేడుకలు జరుగుతాయి. లడ్డూ మార్ హెూలీ పేరుతో ఈ హెూలీ వేడుకలు జరుగుతాయి. ఇవాళ లాడ్లీ మహరాజ్ ఆలయంలో జరుగుతున్న హెూలీ వేడుకలకు సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3
హైదరాబాద్
శనివారం
8 । మార్చి । 2025

# ఆ టాప్ యూనివర్సిటీకి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత దేశ మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ గతేడాది డిసెంబర్ 26వ తేదీన తీవ్ర అనారోగ్యం పాలై ప్రాణాలు కోల్పోయిన విషయం అందరికీ తెలిసిందే. అయితే 92 ఏళ్ల వయసులో చనిపోయిన ఆయనకు అరుదైన గౌరవాన్ని ఇవ్వబోతుంది కర్ణాటక సర్కారు. ముఖ్యంగా బెంగళూరు సిటీ విశ్వవిద్యాలయానికి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు పెట్టబోతున్నట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని నేరుగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధ రామయ్యే ప్రకటించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం. 2024 డిసెంబర్ 26వ తేదీన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈయన అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో కేంద్ర ప్రభుత్వం నిగంబోధ్ ఘాట్‌లో నిర్వహించింది. దేశ అభ్యున్నతి కోసం ఎన్నో సేవలు అందించిన మన్మోహన్ సింగ్ స్మారక నిర్మాణార్థం కేంద్ర ప్రభుత్వం ఇటీవలే భూమిని కూడా కేటాయించింది. ముఖ్యంగా ఢిల్లీలోని రాజ్‌ఘాట్ ప్రాంగణంలో మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ స్మారక నిర్మాణం కోసం కేటాయించిన పక్క ప్లాట్‌లోనే సింగ్ స్మారక నిర్మాణం కోసం భూమి ఇచ్చింది. ఇదంతా ఇలా ఉండగా.. తాజాగా కర్ణాటక ప్రభుత్వం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గౌరవార్థం ఆ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయానికి ఆయన పేరును పెట్టబోతుంది. బెంగళూరు సిటీ యూనివర్సిటీ పేరును త్వరలోనే మన్మోహన్ సింగ్ యూనివర్సిటీగా మార్చబోతున్నట్లు ప్రకటించింది. మాజీ ప్రధాని మరణం తర్వాత దేశంలో ఓ యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టడం ఇదే తొలిసారి. బెంగళూరు సిటీ యూనివర్సిటీని 2017లో స్థాపించగా.. 2020లో ఓసారి పేరు మార్చారు. అయితే తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం నేతృత్వంలో మరోసారి నామకరణం చేయబోతున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల మరియు ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలను కూడా ఈ విశ్వవిద్యాలయం కింద రాజ్యాంగ కళాశాలలుగా అనుసంధానిస్తామని సీఎం సిద్ధరామయ్య ప్రకటించారు. దీంతో కర్ణాటక ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.
మరోవైపు కొన్ని రోజుల క్రితమే కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్.. సింగ్ రచనలకు అంకితం చేయబడిన బెంగళూరు విశ్వవిద్యాలయంలో పరిశోధన మరియు అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. ముఖ్యంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చనిపోయిన ఒక రోజు తర్వాత బెళగావిలో మాట్లాడుతూ.. సింగ్ రచనలను కాపాడుకోవడం చాలా ముఖ్యమని వివరించారు.

## జాతీయ మహిళా కమిషన్‌కు క్షమాపణలు చెప్పిన రణ్‌వీర్ అల్లబదియా




**న్యూఢిల్లీ-నవభూమి:** ఇండియాస్ గాట్ లేటెంట్ షోలో యూట్యూబర్ రణ్‌వీర్ అల్లబదియా వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆ వ్యాఖ్యల పట్ల జాతీయ మహిళా కమిషన్‌కు క్షమాపణ లేఖను సమర్పించాడు. అల్లబదియాతో పాటు అపూర్వ ముఖిజా కూడా క్షమాపణ పత్రాన్ని అందజేసింది. ఇద్దరూ క్షమాపణ లేఖలు ఇచ్చిన విషయాన్ని ఎన్సీడబ్ల్యూ ప్యానల్ చైర్‌పర్సన్ విజయా రహత్కార్ తెలిపారు. యూట్యూబ్ షోలో వాళ్లు చేసిన వ్యాఖ్యలను ఏ రకంగానే ఆమోదించడం లేదన్నారు. జాతీయ మహిళా కమిషన్ ప్యానెల్ ముందు గురువారం యూట్యూబర్ అల్లబదియా, ముఖిజా, ప్రొడ్యూజర్లు సౌరభ్ బోత్రా, తుషార్ పూజారిలు హాజరయ్యారు. ఇద్దరు యూట్యూబర్లను కొన్ని గంటల పాటు ప్రశ్నించినట్లు తెలుస్తోంది. అసభ్యకరమైన భాషను ఆమోదించబోమని కమిషన్ స్పష్టం చేసింది. సామాజిక ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని, వాళ్లకు నోటీసులు ఇచ్చామని, కమిషన్ ముందు హాజరైన వాళ్లు క్షమాపణలు చెప్పినట్లు వెల్లడించారు. భవిష్యత్తులో చాలా జాగ్రత్తగా మాట్లాడనున్నట్లు అల్లబదియా చెప్పాడు. మహిళల పట్ల గౌరవంతో మాట్లాడనున్నట్లు పేర్కొన్నాడు. తల్లితండ్రుల శృంగారం గురించి కామెంట్ చేసిన అల్లబదియాపై దేశవ్యాప్తంగా పలు స్టేషన్లలో ఎఫ్ఐఆర్‌లు నమోదు అయిన విషయం తెలిసిందే. అయితే అరెస్టు నుంచి అతనికి సుప్రీంకోర్టు తాత్కాలిక ఊరట ఇచ్చింది. అతని మెదడు మలినమైపోయినట్లు కోర్టు తన తీర్పులో పేర్కొన్నది.

## జైల్లో రామచిలుకను పెంచుకుంటున్న ఖైదీ.. ప్రశ్నించిన జైలు వార్డర్స్‌పై దాడి..!



**సేలం-నవభూమి:** సేలం సెంట్రల్ జైల్లో ఓ ఖైదీ రామ చిలుకను పెంచుకుంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న జైలు సూపరింటెండెంట్ ఆ రామచిలుకను స్వాధీనం చేసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. సూపరింటెండ్ ఆదేశాల మేరకు రామ చిలుకను స్వాధీనం చేసుకునేందుకు వెళ్లి జైలు వార్డర్స్ పై ఆ ఖైదీ దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై అస్తం పట్టి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎలం సెంట్రల్ జైల్లో తిరునల్వేలి జిల్లా సుత్తమల్లి గ్రామానికి చెందిన శివలబెరియన్ (37) అనే యావజ్జీవ ఖైదీ ఉన్నాడు. అతను ఓ చిలుకను పెంచుతున్నట్లు జైలు సూపరెండెంట్ వినోద్‌కుమార్‌కు తెలిసింది. ఆయన ఆదేశాల మేరకు బుధవారం జైలర్ రాజేంద్రన్, వార్డర్స్ మాయవన్ వెళ్లి చిలుకను అప్పగించాలని శివలబెరియన్‌ను కోరారు. దాంతో ఆగ్రహించిన ఖైదీ వారిపై దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో వార్డర్ మాయవన్ స్పృహ కోల్పోయారు. వెంటనే జైలులో ఉన్న వైద్యసిబ్బంది ఆయనకు ప్రథమ చికిత్స చేసి, సేలం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం చిలుకను స్వాధీనం చేసుకున్న జైలు అధికారులు వార్డర్‌పై జరిగిన దాడిపై అస్తంపట్టి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా జైలులో ఓ ఖైదీ చిలుకను పెంచుతున్నా ఇన్నాళ్లు పట్టించుకోని జైలర్ రాజేంద్రన్, సబ్ జైలర్ శివ, వార్డర్స్ రాజశేఖర్, ముత్తుకుమార్, తిరునావుక్కరసు, మహేంద్రన్‌లకు సూపరింటెండెంట్ వినోద్‌కుమార్ మెమో జారీచేశారు.

## తులిప్ గార్డెన్ ప్రారంభం, టికెట్ ధరల గురించి తెలుసుకోండి



**శ్రీనగర్-నవభూమి:** లక్షలాది మందిని ఆకర్షించే అందమైన తులిప్ గార్డెన్ శ్రీనగర్‌లో ఉంది. మార్చి 23న ప్రారంభం కానున్న ఈ తులిప్ గార్డెన్ టికెట్ ధర ఎంత? వాటి వివరాలను ఏంటి? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..
శ్రీనగర్‌లోని తులిప్ గార్డెన్ ఎంతో ప్రసిద్ది చెందింది. పర్యాటకులను ఇది ఎంతోగానో ఆకట్టుకుంటుంది. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా లక్షలాది మందిని ఆకర్షిస్తుంది. సాధారణంగా తులిప్ గార్డెన్‌ను మార్చి చివరిలో తెరిచి ఏప్రిల్ చివరి నాటికి మూసివేస్తారు. అయితే, ఈసారి మాత్రం ఈ అందమైన గార్డెన్‌ను కాస్త ముందుగానే తెరుస్తున్నారు. ఇంకెందుకు ఆలస్యం.. తులిప్ గార్డెన్ ప్రారంభం ఎప్పుడు? దాని టిక్కెట్ ధరలు ఎంత అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..


**శ్రీనగర్ తులిప్ గార్డెన్ ప్రారంభ తేదీ**
నివేదికల ప్రకారం, ఇందిరా గాంధీ మెమోరియల్ తులిప్ గార్డెన్ మార్చి 23, 2025న ప్రారంభించనున్నారు. దీని సన్నాహాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ అందమైన పూల తోట ఆసియాలోనే అతిపెద్ద తులిప్ గార్డెన్‌గా పేరు పొందింది. ఈ ఉద్యానవనం ప్రతిరోజూ ఉదయం 09:00 గంటల నుండి సాయంత్రం 07:00 గంటల వరకు తెరిచి ఉంటుంది.

**తులిప్ గార్డెన్ శ్రీనగర్ టికెట్ ధరలు**
తులిప్ గార్డెన్ లోకి ప్రవేశించడానికి ముందుగా మీరు టికెట్ తీసుకోవాలి. గత సంవత్సరం ధరల ప్రకారంగానే, టికెట్ ధరలు ఇలా ఉన్నాయి.

**పెద్దలు ఒక్కొక్కరికి రూ. 75**
5 నుండి 12 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు రూ. 30
విదేశీ పర్యాటకులు రూ. 200 చెల్లించాలి.
ఈ ధరలన్నీ %+ూ%తో కలిపి ఉంటాయి.

**కాశ్మీర్ నివేదిక ప్రకారం..**
2007 వరకూ సిరాజ్ గార్డెన్స్ పేరుతో ఉన్న ఈ పూలతోటను తర్వాత ఆధునీకరించి ఇందిరా గాంధీ మెమోరియల్ తులిప్ గార్డెన్‌గా పేరు మార్చారు. ఈ ఉద్యానవనం దాదాపు 74 ఎకరాల్లో విస్తరించి ఉంది. దాల్ సరస్సు కూ జబర్వాన్ పర్వతాలకు మధ్య నిర్మించిన ఈ అందమైన తోట కాశ్మీర్ టూరిజంలో చాలా ఫేమస్. ఈ గార్డెన్‌లో రంగురంగుల తులిప్ మొక్కలు దాదాపు 17 లక్షలు ఉన్నాయని తెలుస్తోంది.
ఈ సంవత్సరం గార్డెన్ ప్రారంభోత్సవానికి సన్నాహాలు జోరుగా జరుగుతున్నాయని తులిప్ గార్డెన్ అసిస్టెంట్ ఫ్లోరికల్చర్ ఆఫీసర్ ఆసిఫ్ అహ్మద్ తెలిపారు. ప్రతి సంవత్సరం తాగే ఈ సంవత్సరం కూడా తాము గార్డెన్‌ను మరింత అందంగా తయారుచేస్తున్నట్లు వెల్లడించారు.

## హర్యానాలో కూలిన ఐఏఎఫ్ యుద్ధ విమానం.. దర్యాప్తునకు ఆదేశాలు



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇటీవలి కాలంలో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఫైటర్ జెట్లు కూలిపోతున్న ఘటనలు పెరిగిపోతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. తాజాగా హర్యానాలోని పంచకుల జిల్లాలో భారత వైమానిక దళానికి చెందిన ఫైటర్ జెట్ కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో పైలట్ ప్రాణాలతో బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. శిక్షణలో భాగంగా అంబాలా ఎయిర్ బేస్ నుంచి యుద్ధ విమానం గాల్లోకి ఎగిరిన కొద్ది సేపటి తర్వాత ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు వెల్లడించారు. ప్రమాదం జరిగిన వెంటనే పైలట్ పారాచూట్ సహాయంతో బయటికి దూకేసినట్లు అధికారులు వెల్లడించారు. ఇక ఆ యుద్ధ విమానం కూలిన విషయం తెలిసిన స్థానికులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు అక్కడికి చేరుకున్నారు. ఈ విషయాన్ని వైమానిక దళ ఉన్నతాధికారులకు అందించారు. మోర్నీ కొండ ప్రాంతాల్లోని బాల్వాలా గ్రామానికి సమీపంలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ జాగ్వార్ ఫైటర్ జెట్ కూలిన ఘటనపై ఐఏఎఫ్ ఉన్నతాధికారులు దర్యాప్తునకు ఆదేశించారు. ప్రమాదం జరగడానికి గల కారణాలను విశ్లేషించనున్నారు. ఈ ఘటనపై ఐఏఎఫ్ అధికారులు ఎక్స్ వేదికగా స్పందించారు. ఇది ఒక ఊహించని ఘటన అని.. టెక్నికల్ సమస్య కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ఫైటర్ జెట్‌లో నుంచి పైలట్ సురక్షితంగా బయటికి వచ్చినట్లు వివరించారు.

## పెళ్లి ఊరేగింపులో గాల్లోకి డబ్బులు.. అందుకునేందుకు వెళ్లి బాలుడి మృతి



**న్యూఢిల్లీ-నవభూమి:** అతడో నిరుపేద కుటుంబానికి చెందిన బాలుడు. అయితే తాజాగా గ్రామంలో ఓ పెళ్లి జరుగుతోంది. ఆ వేడుకల్లో భాగంగానే బరాత్ నిర్వహించగా.. బాలుడు చూసేందుకు వెళ్లాడు. ఈక్రమంలోనే పెళ్లికి వచ్చిన బంధువులు గాల్లోకి డబ్బులు విసిరారు. అది చూసిన బాలుడు కొన్ని తాను తీసుకుంటే తన తల్లిదండ్రులు సాయం చేసినవాడిని అవుతాననుకుని వాటిని పట్టుకోబోయాడు. ప్రమాదవశాత్తు కరెంటు తీగలపై పడి విద్యుదాఘాతానికి గురయ్యాడు. అంతా చూస్తుండగానే మంటల్లో కాలిపోయి ప్రాణాలు కోల్పోయాడు. ఈ హృదయ విదారక ఘటన ఎక్కడ జరిగిందో మనం ఇప్పుడు తెలుసుకుందాం. హర్యానా సోనిపట్ జిల్లాలోని రోహతక్ పట్టణం నుంచి సమీపంలోని తాజ్‌పూర్ గ్రామం వరకు గురువారం రోజు ఓ పెళ్లి ఊరేగింపు జరిగింది. ముఖ్యంగా ఈ ఊరేగింపు తాజ్‌పూర్‌లోని ఓ ఫామ్‌హౌజ్ వరకు రాగానే పెళ్లికి వచ్చిన బంధువులు గాల్లోకి కరెన్సీ నోట్లు విసిరారు. అది గుర్తించిన స్థానిక పేద ప్రజలు వాటిని ఏరుకునేందుకు పోటీ పడ్డారు. ఒకరినొకరు తోసుకుంటూ మరి ముందుకెళ్తూ డబ్బులు పట్టుకున్నారు. అయితే అందరిలాగే 8వ తరగతి చదువుతున్న ఓ 14 ఏళ్ల బాలుడు కూడా డబ్బుల కోసం ఎగబడ్డాడు. కింద పడినవి తనకు దొరకడం లేదని.. పైకి చూడగా.. ఫామ్‌హౌస్ పైన డబ్బులు పడడం గమనించాడు. ఈక్రమంలోనే వాటిని తెచ్చుకోవాలని పైకి వెళ్లాడు. డబ్బులు ఎవరైనా తీసుకుంటారేమోనన్న ఆత్రంతో పరుగులు పెట్టగా.. ప్రమాదవశాత్తు హైటెన్షన్ విద్యుత్ తీగలను తాకాడు. దీంతో విద్యుధాఘాతానికి గురై అక్కడికక్కడే మంటల్లో కాలిపోయాడు.
విషయం గుర్తించిన స్థానికులు బాలుడి తల్లిదండ్రులతో పాటు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడకు చేరుకుని కుమారుడి మృతదేహాన్ని చూసిన తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఆ తర్వాత కాసేపటికే పోలీసులు రంగప్రవేశం చేసి బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి పంపించారు. ఆపై బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్నారు. ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్నారు.

## ఫాస్టాగ్, టోల్ ప్లాజాకు సంబంధించి మరో కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ-నవభూమి:** ఫాస్టాగ్, టోల్ ప్లాజాకు సంబంధించి మరో కీలక వార్త వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో టోల్‌ప్లాజాల వద్ద క్యూలైన్లను తగ్గించడానికి %NHAI% మరో కొత్త నిర్ణయం తీసుకోబోతుంది. ఈ క్రమంలో టోల్ ప్లాజాల వద్ద క్యూలను తొలగిం చడానికి వినియోగదారుల ఫాస్టాగ్‌ను బ్యాంక్ ఖాతాకు అనుసంధానిస్తామని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఫాస్టాగ్, స్మార్ట్ నంబర్ ప్లేట్ వివరాలను బ్యాంకు ఖాతాకు లింక్ చేయడానికి సన్నాహాలు ప్రారంభించారు.
ఈ విషయంపై బ్యాంకులతో అధికారులు చర్చలు జరుగుతున్నారు. దీంతో (హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్), బ్యాంక్ ఖాతాను లింక్ చేయడం ద్వారా ఆయా వాహనాలు టోల్ ప్లాజా వద్ద క్యూలైన్లో ఆగాల్సిన అవసరం లేకుండా ప్రయాణించవచ్చు. ఈ నిర్ణయం ద్వారా టోల్ ప్లాజాలలో వాహనదారులకు ఆటో డెబిట్ వ్యవస్థను అవలంబిస్తామన్నారు అధికారులు.
దీంతో వాహన నంబర్ ప్లేట్, ఫాస్టాగ్ ఖాతా బ్యాంకులతో అనుసంధానించబడతాయి. ఆ తర్వాత టోల్ ప్లాజా వద్ద ఆగాల్సిన అవసరం ఉండదు. టోల్ ప్లాజా వద్ద వాహన నంబర్ ప్లేట్ చదివిన వెంటనే, టోల్ పన్ను స్వయంచాలకంగా వారి ఫాస్టాగ్ ఖాతా నుంచి తగ్గించబడుతుంది. ఈ ఆటో డెబిట్ విధానం ద్వారా టోల్ ప్లాజాల వద్ద ఇకపై క్యూలైన్ ఇబ్బందులు ఉండవని అధికారులు స్పష్టం చేశారు. ప్రధానంగా టోల్ ప్లాజాల వద్ద ట్రాఫిక్ జామ్ సమస్యను తగ్గించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.
అయితే ఇదివరకు కొన్నిసార్లు ఫాస్టాగ్ రీఛార్జ్ చేయకపోవడం లేదా తక్కువ బ్యాలెన్స్ కారణంగా టోల్ ప్లాజాల వద్ద క్యూలైన్లు ఉండేవి. ఇలాంటి పరిస్థితుల్లో ఈ సమస్యను పరిష్కరించడానికి, %NHAI% ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. రీఛార్జ్ విండోను 70 నిమిషాలు తెరిచి ఉంచాలని తెలిపింది. కానీ ఇప్పుడు టోల్ ప్లాజా వద్ద క్యూలైన్లు తగ్గించడానికి NHAI కొత్త నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. మొదటి దశలో దేశంలోని నాలుగు లేన్లు, అంతకంటే ఎక్కువ జాతీయ రహదారులపై ఈ వ్యవస్థను అమలు చేస్తున్నారు. ఆ తర్వాత దీనిని దేశవ్యాప్తంగా అమలు చేయనున్నారు. ప్రస్తుతం బ్యాంకులతో చర్చలు అధునాతన దశలో ఉన్నాయని, కానీ ఈ వ్యవస్థను ఒక నెల తర్వాత అమలు కావచ్చని అంటున్నారు.

## ట్రాఫిక్ పోలీసులకు ఏసీ హెల్మెట్లు..



**చెన్నై- నవభూమి:** ఎండ వేడిని తట్టుకునేలా ట్రాఫిక్ పోలీసులకు ఏసీ హెల్మెట్లు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి రెండో వారం నుంచే ఎండ తీవ్రత అధికంగా ఉంటోంది. కానీ, ఎండలు మండుతున్నా ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో పోలీసులు విధుల్లో ఉండాల్సిందే. ఎండల నుంచి వాహనచోదకులు ఉపశమనం కలిగించేలా ప్రధాన నగరాల్లోని సిగ్నల్స్ వద్ద పందిళ్లు ఏర్పాటుచేస్తున్నారు. ఈ నేపథ్యంలో, చెన్నైను విభజించి కొత్తగా రూపొందిన ఆవడి పోలీసు కమిషనర్ కార్యాలయ పరిధిలోని ట్రాఫిక్ పోలీసులకుకమిషనర్ శంకర్ ఏసీ హెల్మెట్లు అందజేశారు. సహజ ఫైబర్‌తో రూపొందించారు. బ్యాటరీ ద్వారా ఏసీ యంత్రం పనిచేసి ట్రాఫిక్ పోలీసులకు ఎండ నుంచి ఉపశమనం కలిగిస్తుందని అధికారులు తెలిపారు.

# 14 ఏళ్ల బాలికకు బలవంతపు పెళ్లి..
## రానని ఏడుస్తున్నా ఎత్తుకెళ్లిన భర్త..



**న్యూఢిల్లీ-నవభూమి:** బాల్య వివాహాలను అడ్డుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెస్తున్నా.. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు మాత్రం ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. చిన్న పిల్లలకే పెళ్లిళ్లు చేసేసి తమ బాధ్యత తీరిపోయిందంటూ చేతులు దులుపేసుకుం టున్నారు. అచ్చంగా అలాగే చేసిందో కుటుంబం. 14 ఏళ్ల బాలికకే బలవంతంగా వివాహం చేయగా.. తీవ్రంగా భయపడిపోయిన ఆమె అత్తారింటికి వెళ్లనని మారాం చేసింది. అది చూసిన అత్తింటి వారికి కోపం రాగా.. బాలికను ఎత్తుకు రమ్మని ఆమె భర్తకు పురమాయించారు. దీంతో బాలికి ఏడుస్తున్నా పట్టించుకోకుండా.. ఆమె భర్త భుజాలపై ఎత్తుకుని పరుగు పరుగున తన ఇంటికి వెళలాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుండగా.. అంతా షాక్ అవుతున్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం. కర్ణాటకలోని హెూసూర్ జిల్లా తొట్టమంజు పర్వత ప్రాంతంలోని తిమ్మతూర్ గ్రామానికి చెందిన 14 ఏళ్ల బాలిక ఏడో తరగతి వరకు చదువుకుంది. అయితే తల్లిదండ్రులు వద్దనగా చదువు మానేసి ప్రస్తుతం ఇంటి వద్దే ఉంటుంది. ఈక్రమంలోనే బాలిక తల్లిదండ్రులు ఆమెకు పెళ్లి నిశ్చయించారు. అది ఏమాత్రం నచ్చని బాలిక వద్దని వారించింది. అయినా ఆమె మాటలు లెక్కచేయని కుటుంబం.. తమ బంధువు అయిన 29 ఏళ్ల అబ్బాయికి ఇచ్చి పెళ్లి చేసింది. మార్చి 3వ తేదీన వీరి పెళ్లి బెంగళూరులో జరిగింది. అయితే పెళ్లి తర్వాత బాలికను అత్తారింటికి పంపించారు. కానీ అక్కడకు వెళ్లిన బాలిక భయంతో వణికిపోయింది. ఈక్రమంలోనే అక్కడి నుంచి తప్పించుకుని తన అమ్మమ్మ ఇంటికి చేరుకుంది. విషయం గుర్తించిన అమ్మమ్మ, తాతయ్యలు బాలికకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా బాలిక అత్తింటి వారితో పాటు తల్లిదండ్రులకు సమాచారం అందించారు. దాంతో అందరూ బాలిక ఉన్న చోటుకు వెళ్లగా.. అత్తారింటికి వెళ్లాల్సిందేనని పట్టుబట్టారు. చిన్నారి మాత్రం వెళ్లనని విపరీతంగా ఏడుస్తూనే ఉంది. దీంతో అత్తింటి వాళ్లు.. అదెంత ఏడ్చినా సరే ఇంటికి తీసుకువెళ్దామన్నారు. ఈక్రమంలోనే బంధువులు బాలిక భర్తకు ఆమెను ఎత్తుకెళ్లమని చెప్పారు. దీంతో చిన్నారి ఏడుస్తున్నా పట్టించుకోకుండా ఆమెను భుజాలపై వేసుకుని మరీ పరుగులు పెట్టాడు ఆ భర్త. గ్రామ శివారు నుంచి తన ఊరుపై ఇలా వెళ్తుండగా పలువురు వీడియో తీశారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ముఖ్యంగా వీడియో చూసిన పోలీసులు ఎంట్రీ ఇవ్వగా.. బాలికకు బలంవంతగా పెళ్లి చేసిన వారిపై కేసులు నమోదు చేశారు. బాలిక తల్లిదండ్రులతో పాటు ఆమె భర్త, అత్త, మామలపై కేసులు పెట్టారు. ప్రస్తుతం బాలిక తన అమ్మమ్మ, తాతయ్యల వద్ద ఉంది.

## మూడు మార్గాల్లో 160 కి.మీ వేగంతో రైళ్లు



**చెన్నై- నవభూమి:** దక్షిణ రైల్వే పరిధిలోని చెన్నై-గూడూరు, అరక్కోణం-జోలార్‌పేట, సేలం-కోయంబత్తూర్ తదితర మార్గాల్లో గంటకు 160 కి.మీ వేగంతో రైళ్లు నడిపేలా పనులు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలోని ప్రధాన మార్గాల్లో రైళ్ల వేగం పెంచేందుకు దక్షిణ రైల్వే చర్యలు చేపట్టింది. రైలు మార్గాలు, సిగ్నలింగ్ వ్యవస్థ అభివృద్ధి, బ్రిడ్జి నిర్మాణం, వేగ పరిమితి తొలగింపు సహా పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులు పూర్తయిన మార్గాల్లో రైళ్ల వేగం పెంచి నడిపేందుకు అనుమతిస్తారు. ఆ ప్రకారం, దక్షిణ రైల్వే పరిధిలోని చెన్నై-గూడూరు, చెన్నై-అరక్కోణం-జోలార్‌పేట తదితర మార్గాల్లో ప్రస్తుతం 130 కి.మీ వేగంతో రైళ్లు నడుపుతున్నారు. అలాగే, పలు మార్గాల్లో కూడా రైళ్ల వేగం క్రమక్రమంగా పెంచుతున్నారు. ప్రస్తుతం చెన్నై సెంట్రల్-బెంగళూరు-మైసూరు, సెంట్రల్-కోవై, చెన్నై ఎగ్మూర్-తిరునల్వేలి సహా పలు మార్గాల్లో వందే భారత్ రైళ్లు నడుపుతున్నారు. ఈ రైళ్లు అత్యధికంగా 180 కి.మీ వేగంతో వెళ్లే సామర్థ్యం కలిగి ఉండగా, ప్రస్తుతం 110 నుంచి 130 కి.మీ వేగంతో మాత్రమే నడుపుతున్నారు. అలాగే, ఈ మార్గాల్లో వెళ్లే ఇతర ఎక్స్‌ప్రెస్ రైళ్లు 120 కి.మీ వేగంతో నడుస్తున్నాయి. ప్రస్తుతం వందే భారత్ సహా అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్ల వేగం పెంచాలని నిర్ణయించారు. ఈ విషయమై దక్షిణ రైల్వే అధికారులు మాట్లాడుతూ... రైల్వే నిబంధనల ప్రకారం, గ్రూప్-ఏ మార్గాల్లో రైళ్లు అధికంగా 160 కి.మీ వేగంతో వెళ్లేందుకు అనుమతులున్నాయన్నారు.

## భవనం పైనుంచి దూకి ఐఎఫ్ఎస్ ఆఫీసర్ ఆత్మహత్య.. కారణం ఏంటంటే?

**న్యూఢిల్లీ-నవభూమి:** విదేశాంగా శాఖకు చెందిన ఓ అధికారి హఠాత్తుగా ఆత్మహత్య చేసు కున్నారు. ఎవరూ కలలో కూడా ఊహించని విధంగా.. తాను నివసిస్తున్న భవనం పైనుంచే కిందకు దూకి ప్రాణాలు తీసుకున్నారు. ప్రస్తుతం తల్లితో పాటు కలిసి ఉంటున్న ఆయన మృతదేహాన్ని చూసి తల్లి గుండెలవిసేలా రోదిస్తున్నారు. ఇలాంటిది జరుగుతుందని తాను కలలో కూడా ఊహించలేదంటూనే కంటతడి పెట్టారు. అంతపెద్ద స్థాయిలో ఉన్న ఈ అధికారి ఆత్మహత్యకు ఎందుకు చేసుకున్నారు, ఆ పూర్తి వివరాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం. విదేశాంగ శాఖకు చెందిన అధికారి జితేంద్ర రావత్.. ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలోని చాణక్యపురిలో నివాసం ఉంటున్నారు. ముఖ్యంగా రెసిడెన్షియల్ సొసైటీలో అధికారులు నివాసం ఉంటున్న భవనంలో తన తల్లితో కలిసి జీవిస్తున్నారు. ఈయనకు భార్య, ఇద్దరు పిల్లలు కూడా ఉండగా.. వారు ప్రస్తుతం ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో నివసిస్తున్నారు. ఇదంతా ఇలా ఉండగా.. ఐఎఫ్ఎస్ అధికారి జితేంద్ర రావత్ రోజు తానుంటున్న ఇంటి భవనం టెర్రస్ పైనుంచి దూకి బలవన్మరణానికి పాల్పడ్డారు. విషయం గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసుకుని.. ఆయన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి పంపించారు. అలాగే ఆయన ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈక్రమంలోనే ఆయన తల్లితో మాట్లడగా.. జితేంద్ర రావత్ గత కొంత కాలంగా డిప్రెషన్‌తో బాధ పడుతున్నారని చెప్పారు. ఇందుకోసం ఆయన చికిత్స కూడా తీసుకుంటున్నారని వివరించారు. కానీ ఇలా ఆత్మహత్య చేసుకుంటాడని తాను కలలో కూడా ఊహించలేదని కన్నీరుమున్నీరుగా విలపించారు. మరోవైపు దీనిపై ఢిల్లీ పోలీసులు స్పందిస్తూ.. జితేంద్ర రావత్ వద్ద ఎలాంటి సూసైడ్ నోట్ లభించలేదని.. డిప్రెషన్ వల్లే ప్రాణాలు తీసుకున్నట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు చెప్పుకొచ్చారు. అధికారి మృతి విషయం తెలుసుకున్న విదేశాంగ శాఖ.. ఆయన మరణాన్ని ధ్రువీకరించింది. ఈ క్లిష్ట సమయంలో జితేంద్ర రావత్ కుటుంబానికి అన్ని రకాలుగా సాయం చేస్తున్నామని ప్రకటించింది. కేసు విచారణలో ఎప్పటికప్పుడు ఢిల్లీ పోలీసులతో సంప్రదింపులు చేస్తున్నామని.. బాధిత కుటుంబం గోప్యత దృష్ట్యా మిగతా వివరాలు ఏవీ చెప్పడం లేదని పేర్కొంది.


నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 హైదరాబాద్
శనివారం
8 । మార్చి । 2025





## డీలిమిటేషన్ వివాదంపై పోరులో స్టాలిన్ మరో అడుగు..

**చెన్నై-నవభూమి:** తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ డీలిమిటేషన్ వివాదంపై మరో అడుగు వేశారు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటాన్ని తీవ్రం చేసేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. డీలిమిటేషన్ వివాదంపై జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఏర్పాటుకు కసరత్తు చేపట్టారు. దీని కోసం ఏడు రాష్ట్రాల సీఎంలను చెన్నైకు ఆహ్వానించారు. దక్షిణాదిలోని కర్ణాటక, కేరళ, ఆంధ్రా, తెలంగాణాతో పాటు పశ్చిమ బెంగాల్, ఒడిశా, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సీఎం స్టాలిన్ లేఖ రాశారు. డీలిమిటేషన్ కసరత్తుకు ప్రణాళిక కోసం జేఏసీ ఏర్పాటుకు పిలుపునిచ్చారు. కాగా, జేఏసీపై ఏకీకృత వ్యూహాన్ని సమన్వయం చేసేందుకు ఏడు రాష్ట్రాలకు చెందిన పార్టీల నుంచి సీనియర్ ప్రతినిధులను ఆయా రాష్ట్రాలు నామినేట్ చేయాలని సీఎం స్టాలిన్ కోరారు. అలాగే డీలిమిటేషన్‌పై సమిష్టిగా చర్చించడానికి మార్చి 22న చెన్నైలో ప్రారంభ సమావేశం ఏర్పాటుకు ప్రతిపాదించారు. 'నాయకత్వం, సహకారాన్ని ప్రస్తుత పరిస్థితి కోరుతోంది. రాజకీయ విభేదాలకు అతీతంగా సమిష్టి మంచి కోసం మనం నిలబడాలి' అని ఆ లేఖలో పేర్కొన్నారు.మరోవైపు జనాభా నియంత్రణ చర్యలను విజయవంతంగా అమలు చేసి, మంచి పాలన కొనసాగించిన రాష్ట్రాలను డీలిమిటేషన్ పేరుతో అన్యాయంగా శిక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని సీఎం స్టాలిన్ ఆరోపించారు. జనాభా ప్రతిపాదికన లోక్‌సభ స్థానాల పునర్విభజన జరిగితే తమిళనాడు ఎనిమిది సీట్లు కోల్పోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.



## షహేజాదీలు ఎందరో!

వెలిగిపోతూ వికసిస్తున్న నవ భారతదేశంలో ఉపాధి లేమితో ఏ రకంగానైనా విదేశీగడ్డకు వెళ్ళి తామూ అభ్యున్నతి సాధించాలని ఆరాటపడుతున్న యువజనులకు కొదవలేదు, ఈ విషయంలో యువతులు, యువకులు అనే తేడా లేదు. ఈ క్రమంలో కొందరు అమెరికాకు వెళ్ళి చేతులు, కాళ్ళకు బేడిలతో తిరిగి వస్తుండగా మరికొందరు ఎడారి దేశాలలో దీనంగా దినాలు గడుపుతున్నారు. ఈ అభాగ్య భారతీయుల గురించి మన పాలకులు పెద్దగా పట్టించుకున్న సందర్భాలు లేవు. తాజాగా ఎడారినాట ఒక భారతీయ మహిళకు అమలుపరిచిన మరణ శిక్ష ఉదంతమే అందుకు నిదర్శనం.పరాయి గడ్డపై ఒక భారతీయ వనిత మరో తోటి భారతీయ వనిత క్రూర మరణానికి కారణం కాగా క్షేత్రస్థాయిలో సామరస్యపూర్వకంగా ఈ విపత్కర పరిస్థితిని పరిష్కరించవల్సిన సమాజం ఫేస్ బుక్‌కు మాత్రమే పరిమితమై మిన్నకుండిపోయింది! గ్రామ పంచాయితీ స్థాయి నుంచి రాష్ట్రపతి భవన్ దాకా ఆ నిర్భాగ్య ప్రవాస భారతీయురాలి తల్లిదండ్రులు తమ కుమార్తెను రక్షించుకునేందుకు చేసిన ప్రయత్నాలు వ్యర్థమయ్యాయి.. వారి రోదనలు అరణ్యరోదనలయ్యాయి. సమాజం చూపిన ఉపేక్ష మరణాన్ని మించిన బాధకరమైన అనుభవం. పైగా తోటి భారతీయుల కారణాన ఆ దీన ప్రవాసురాలు ప్రాణాలు కోల్పోవడం మరింత బాధాకరం.గల్ఫ్ దేశాలలో ఖద్దమా లేదా సేవకురాలు అనే ఉద్యోగం చేయడానికి ప్రతి రోజూ కొన్ని వందల మంది భారతదేశం నుండి వస్తుంటారు. ఈ వచ్చేవారిలో అత్యధికులు పేదరికం నుంచి బయటపడి తమ కుటుంబాలకు బంగారు భవిష్యత్తునివ్వాలని స్వప్నించేవారే. ఈ రకంగా వచ్చే వారిలో అత్యధికులు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు చెందినవారే ఉండడం కద్దు. ఉత్తరాది నుండి వచ్చే వారు బహు అరుదు.నాలుగేళ్ళ క్రితం ఉత్తరప్రదేశ్ నుండి 30 ఏళ్ళ షహేజాదీ అనే యువతి యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్‌కు ఒక లక్ష్యంతో వచ్చింది, బాల్యంలో ప్రమాదవశాత్తు పడిన వేడి నీళ్ళ కారణాన చర్మం కాలిపోయి ముఖంపై శాశ్వత మచ్చలు మిగిలిపోవడంతో, వాటిని తొలగించుకునేందుకు అవసరమైన ప్లాస్టిక్ సర్జరీ చేయించుకోవాలని ఆమె నిర్ణయించుకుంది. అయితే ఆ వైద్యం చేయించుకునేందుకు కావాల్సిన డబ్బును సంపాదించుకునేందుకే అమె ఆ గల్ఫ్ దేశానికి వచ్చింది. అయితే విధి వంచితురాలు అయింది. తోటి భారతీయులు అందునా తోటి రాష్ట్రీయులు, పైగా తనను సిఫార్సు చేసిన వ్యక్తి కరోనా మహమ్మరిలో పేదలకు అన్నదానం చేసిన వాడు కావడంతో అమె ఎక్కడా ఏ కోశాన కూడ సంకోచించకుండా ఎడారి బాట పట్టింది. ఆగ్రాకు చెందిన విద్యాధికుల కుటుంబీకురాలు పైగా అబుధాబి విశ్వవిద్యాలయంలో ఆచార్యురాలు తన కాబోయే యాజమానురాలు కావడంతో షహేజాదీ తన భవిష్యత్తు అంతా సవ్యమని భావించింది.షహేజాది వచ్చిన తర్వాత మాత్రమే ఆమె యాజమానురాలు గర్భం దాల్చి 2022 ఆగస్టులో మగ బిడ్డకు జన్మనిచ్చింది. అప్పటి వరకు తల్లి కావడాన్ని ఆ విద్యాధికురాలు వాయిదా వేసుకున్న విషయం ఇక్కడ గమనార్హం. తన ఉద్యోగం సక్రమంగా చేయకుండా వేతనం విషయమై కక్షపూరితంగా వ్యవహరించి షహేజాది తన బిడ్డకు ఊపిరాడకుండా చేసి తన చిన్నారి మరణానికి కారణమయిందని పోలీసులకు ఆ యాజమానురాలు ఫిర్యాదు చేసింది. విచారణ జరిపిన న్యాయస్థానం అందుబాటులో ఉన్న సాక్ష్యాధారాల ప్రాతిపదికన అమెను దోషిగా నిర్ధారిస్తూ 2023 జూలై 31న తీర్పు ఇచ్చింది. ఏడాదిన్నర కాలంగా షహేజాది తండ్రి పోలీసులు, పార్లమెంటు సభ్యులు, మంత్రులు, స్థానిక కోర్టులు, హై కోర్టులు, ప్రధానమంత్రి, చివరకు రాష్ట్రపతి వరకు ప్రతి ఒక్కరి వద్దకు వెళ్లి తమకు న్యాయ సహాయం చేయవల్సిందిగా అభ్యర్ధించారు. చివరకు ఢిల్లీ హైకోర్టులో ఆమె తండ్రి వేసిన పిటిషన్‌కు సమాధానంగా అమెను కాల్చి చంపి మరణ శిక్షను అమలు చేసినట్లుగా యు.ఏ.ఇ అధికారులు తమకు ఫిబ్రవరి 28న సమాచారం అందించారని ఎమిరేట్స్‌లోని భారతీయ ఎంబసీ పేర్కొంది.ఇదే అబుధాబి ఏమిరేట్ పరిధిలో రెండు దశాబ్దల క్రితం ఫిలిప్పీన్స్ జాతీయురాలయిన సారా బాల్బగన్‌కు స్థానిక ఇమరాతీ జాతీయుడయిన తన యాజమానిని 34సార్లు దారుణంగా కత్తితో పొడిచి హత్య చేసినందుకు మరణ శిక్ష విధించారు. ఫిలిప్పీన్స్ ప్రభుత్వం చాకచక్యంగా అమె మరణ శిక్షను హతుడి కుటుంబం చేత రద్దు చేయించి రాజీ చేయించి స్వల్ప జైలు శిక్ష అనంతరం అమెను విడిపించుకుని తన దేశానికి తీసుకుని వెళ్ళింది. ఈ రకమైన ఉద్యోగాలకు పెద్ద సంఖ్యలో తమ మహిళలను పంపించే ఫిలిప్పీన్స్‌తో పాటు శ్రీలంక, ఇండోనేషియా దేశాలు ఇటువంటి కేసులలో గల్ఫ్ దేశాలలోని షరియా చట్టాలకు అనుగుణంగా తమ జాతీయులకు న్యాయ సహాయం అందిస్తూ అండగా నిలుస్తుంటాయి. అయితే ఇక్కడి అటువంటి అభాగ్య భారతీయులకు అటువంటి అండ అందని చందమామే!ఉన్నత స్ధాయి పర్యటనలు, పెట్టుబడులు, యోగా తరగతులు అంటూ మురిసిపోయే మనం.. మనకు అత్యంత సన్నిహిత దేశంలో మన జాతీయురాలికి మరణ శిక్ష అమలు చేసిన తర్వాత కూడ ఆ విషయం తెలుసుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్నాము. అదే రాజకీయ అవసరాల కొరకు, విదేశాలలో శవాల నుండి రక్త పరీక్ష నమూనాలను గంటలలో సేకరించడంలో చూపే ఆసక్తిలో ఏ కొంచెమైనా షహేజాదీ లాంటి ఆభాగ్యురాళ్ళ విషయంలో చూపితే బాగుండేది. షహే జాదీ ఎదుర్కొన్నటువంటి అభియోగాలను గల్ఫ్ నాట కొందరు తెలుగు మహిళలూ ఎదుర్కొన్నారు. అయితే వారికి సైతం ఎలాంటి న్యాయ సహాయం అందలేదు. అసలు మరణ శిక్షను ఎదుర్కొనే వారికి కనీస న్యాయ సహాయం లేదా మార్గదర్శకం చేసే వ్యవస్థ భారతీయ ఎంబసీలలో లేదు.

# వాకపల్లి ఆదివాసీ మహిళలకు న్యాయం దొరికేది ఎపుడు?





ఆదివాసీలు అడవితల్లి ముద్దుబిడ్డలు ఈ సమాజానికి మూల వారసులు, భారతదేశానికి అసలు వారసులు. నేడు ఈ ఆదివాసీలపైనా రాజ్యం ఒకవైపు, గిరిజనేతర సమాజం మరొవైపు తీవ్రంగా దాడులు చేస్తున్నాయి. మరోవైపు పాలకులు సామ్రాజ్యవాద అభివృద్ధి నమూనాలో అంతం చేస్తున్నారు. తరతరాలుగా దోపిడికి, అణిచివేతకు గురై అభివృదికి దూరంగా అరణ్యంలో అడవి బిడ్డలుగా, జంతువులతో సహజీవనం చేస్తూ, సహజ వనరులు ఖనిజ సంపదకు రక్షణగా ఉంటూ స్వేచ్ఛాయుత మైన జీవనం జీవిస్తున్న అదివాసీలపైనా గిరిజనేతర నాగరిక సమాజం, పాలకవర్గాలు కలిసి ఆదివాసీల అస్తిత్వాన్ని, జీవన విదానాన్ని విద్వంసం చేస్తున్నాయి. సహజంగానే స్వేచ్ఛ జీవులుగా స్వతంత్ర ప్రాంతాలు ఉండాలనే తపన ఆదివాసీలపైనా ప్రధాన జనజీవన స్రవంతి, నూతన సామ్రాజ్యవాద అభివృద్ధి నమూన ఆదివాసీలకి నిలువనీడ లేకుండా చేస్తున్నది. వారి కళ్లముందటి సంపద కాళ్లక్రింద నేలంతా కదిలిపోతుంటే, అన్యాక్రాంతం అవుతుంటే అదివాసీ గూడేలు అన్నీ రక్తమోడుతున్నాయి. ఆదివాసీ ప్రాంతం ఏజన్సీ అనగానే దండకారణ్యం అనగానే అక్కడ జరిగే సాయుధ చర్యలకి ఇచ్చినంత ప్రాదాన్యత, ప్రచారం అక్కడ అదివాసీ మహిళలపైనా జరిగే మారణహెూమం గురించి కానీ, ఆదివాసీ మహిళలపై జరిగే అత్యచారాలపై కానీ ఇవ్వరు. రాజకీయ యంత్రాంగం, పాలీసు యంత్రాంగం కొనసాగిస్తున్న విచ్చలవిడి లైంగిక హింసా హేయమైనా అవమానవీయమైనా చర్యలనూ బట్టబయలు చేసి వారి చెంత నిలిచే వారిని ఆత్మగౌరవంతో జీవించేలా చేసే ప్రయత్నాలు బయటి సమాజంలో జరుగుతున్నంతగా ఆదివాసీ ప్రాంతంలో ముఖ్యంగా దండకారణ్యంలో జరగడంలేదు. మావోయిస్టు ఉద్యమానికి అండగా ఉంటున్నారనే అక్కసుతోనో, అటవీ సంపద, సహజవనరులు, ఖనిజ సంపద అక్రమ తరలింపును అడ్డుకుంటున్నారనే కోపంతోనో మావోయిస్టు ఉద్యమాన అణిచివేసే పేరుతోనే ఆ ప్రాంతాన్నంత సైనిక మండలాలుగా చేసి బేసు క్యాంపులతో యుద్ధక్షేత్రాలుగా మార్చివేసి ఆదివాసీ మహిళల హక్కులను కాలరాస్తున్నారు. ఆదివాసీ మహిళలపై అత్యచారాలు చేస్తున్నారు. దండకారణ్యంలో ఆదివాసీ మహిళలపై జరిగే అత్యచారాలు అఘాయిత్యాలపై ఎంతో కొంత స్పందన ప్రచారం పరిష్కారం లభించే అవకాశం ఉన్నా కూడ నాగరిక మేధావులు ఎవరు స్పందించే పరిస్తితి లేదు. ఏజన్సీలో అదివాసీ మహిళలపై జరిగే లైంగిక హింస, వికృత చర్యలన్ని సైనిక బలగాలు, ప్రభుత్వాలు పెంచిపోషించిన సాల్వాజుడుం మరియు గ్రేహేండ్స్, ప్రవేట్ మూతాలు చేతుల్లోనే ఎక్కువగా జరిగినవి జరుగుతున్నాయి. ఇంకా జుగుప్సాకరమైన విషయం ఏమిటంటే ఈ లైంగిక హింసను ప్రభుత్వం సైనికబలగాలు కలిసి ఒక సాదనంగా ప్రయోగిస్తున్నాయి. మావోయిస్టు ఉద్యమానికి ఊతం ఇస్తున్నారనే ఒక సాకుతో పాలకులు మిలటరీ బలగాల ద్వారా ఆదివాసీలపై విచ్చలవిడిగా అత్యచారాలనూ మారణ హెూమాన్ని సృష్టిస్తున్నారు. ఈ పరిణామాల క్రమంలోనే వాకపల్లి సంఘటన జరిగింది. 2007 ఆగస్టు 20న విశాఖపట్నం జిల్లా జి. మాడుగుల మండలం మర్మతి పంచాయితీ వాకపల్లి గ్రామంలో కూంబింగు పేరుతో గ్రెహేండ్స్ పోలీసులు ఆ గ్రామంలో చొరబడి స్వైరవిహారం చేశారు. ఆ వాకపల్లి గ్రామంలో ఉన్న కొందు తెగకు చెందిన 11 మంది ఆదివాసి మహిళలపై అత్యంత అమానుషంగా ఘోరంగా అత్యచారం చేశారు. కాని ఇప్పటికి నిందుతులు ఎవరో, దోషులు ఎవరో తేల్చని ప్రజాస్వామిక దేశం మనది. న్యాయవ్యవస్థ మనది. వాకపల్లి అత్యచారానికి నేటికి 18ఏళ్లు గడుస్తున్నా కూడ ఆ కేసులో ఇంతవరకు పురోగతిలేదు. అదో గతి లేదు. నేటికి వాకపల్లి ఆదివాసి మహిళలు పోలీసుల నుండి తీవ్రమైన వేదింపులు బెదిరింపులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికి ఆదివాసీలు అక్కడ ప్రభుత్వం ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలను పోలీసులు ఇవ్వజూపిన డబ్బులను నిర్మోహటంగా తిరస్కరించి నిందుతులైనా గ్రేహేండ్స్ పోలీసులను శిక్షించాలని దశాబ్దకాలంగా ఆదివాసీలు పోరాడుతునే ఉన్నారు. ఆత్మావిశ్వాసం కోల్పోకుండా న్యాయపోరాటాన్ని కొనసాగుస్తున్నా కూడ ఈ బూర్జువా బూటకపు న్యాయస్థానాలో కూడ వాకపల్లి అదివాసీ మహిళలకు నేటికి న్యాయం దొరకని పరిస్థితి నెలకొని ఉంది. ఆ బాదతో ఇద్దరు ఆదివాసీ మహిళలు మరణించారు. అయినా ఆ సంఘటన నేటికి మానని గాయంగా రగులుతూనే ఉంది. కాదు రగిలిస్తూనే ఉన్నారు. ఆ గ్రామంలో నివసిస్తున్న అన్ని అదివాసి కుటుంబాలు నేటికి పోలీసులు వేధింపులకు గురికాబడుతూ జీవిస్తున్నారు. వాకపల్లి సంఘటనకు సంబంధించి నేర నిర్ధారణ సరిగా లేదని సిబిఐ తో విచారణ చేయించి నిజాలు రాబట్టాలని, దోషులను శిక్షించాలని మెదటి నండి అదివాసీ సంఘాలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. హైకోర్టు 21 మంది నిందుతులల్లో 13 మందిపై విచారణ కొనసాగిస్తూ అందులోనూ 8మందికి మినహాయింపు ఇచ్చింది. ఆ 13 మంది నిందితులు (పోలీసులు) తమపై మోపిన కేసు ఎత్తివేయాలని హైకోర్టును ఆశ్రయించారు. ఇపుడు నిందుతులపై సుప్రీంకోర్టులో కొనసాగుతుంది. పోలీసు బలగాలు చేసిన దుర్మార్గానికి ఊరు దాటి బయటికి రాలేని పరిస్తితి వాకపల్లి మహిళలది. గ్రామ రైతులు, యువతులు దైనందిన అవసరాల నిమిత్తం వారాంతపు సంతలకనో, ఆఫీసు పనుల కోసమో, ఆసుపత్రులకనో ఊరు దాటి బయటకు వచ్చిన గ్రామస్తులను సైతం పోలీసుల వేదింపులకు గురవుతున్నారు. ఆ సంఘటన జరిగిన నాటి నుండి నేటి వరకు అనేక ఆదివాసి సంఘాలు, ప్రజా సంఘాలు మహిళా సంఘాలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయగా ఆరోజు వాకపల్లికి గ్రేహౌండ్స్ పోలీసులు వెళినట్టు ఒప్పకోవడమే కాకుండా వారి వివరాలతో కూడిన జాబితా విడుదల చేసింది. విచారణనూ అణగ ద్రొక్కడానికి వైద్య నివేదికల చుట్టూ తిప్పడానికే చూశారు. ఆ నివేదికనూ అడ్డుపెట్టుకోని రాష్ట్ర హెూంశాఖ అసలు అత్యాచారం జరగలేదని బుకాయించింది. అనాటి గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి నాగిరెడ్డి విచారణ జరిపి వాంగ్మూలాలు రికార్డ్ చేశారు. కాని నివేదకనూ అనాటి పాలకవర్గాలు తొక్కి పెట్టాయి. విచారణను ప్రక్కదారి పట్టించాయి. 2007 డిసెంబర్ 14వ తేదీన సిఐడి ఎస్పీ శివానందరెడ్డి తన తుది నివేదికలో సంఘటనకు సంబందించి పరిస్తితులపై సాక్ష్యం పై ఆధార పడవచ్చు అని బుకాయించాడు. సాక్ష్యం చెప్పేటప్పుడు చిన్న చిన్న పొరపాట్లు దొర్లవచ్చు కాని ఈ కేసులో వైద్య నివేదిక పరిస్థితులు అన్నింటిని పరిగణలోకి తీసుకుంటే అసలు అత్యచారమే జరగలేదని.. అలా నమ్మకృకంగా లేదని పేర్కొన్నారు. అంతేకాకుండా ఆ నివేదికలో ఆదివాసి మహిళలు ప్రతిఘటించకపోవడం అసహజంగానే ఉందనే అనుమానం వ్యక్తం చేస్తూ నివేదికలో అంశాలు మొత్తం పోలీసులకు అనుకూలంగా తయారు చేశారు. వెళ్ళింది సామాన్య ప్రజలు కాదు. దొంగలు అంతకంటేకాదు, ప్రతిఘటించడానికి వాళ్ళ మాములు వ్యక్తులు. రాష్ట్ర ప్రభుత్వం కనుసైగలో పని చేస్తున్న సాయుధులైన గ్రేహౌండ్స్ పోలీసుల రూపంలో ఉన్న రాబందులు. పోలీస్ శాఖలో భాగమైనా సిఐడి అదికారులు అదివాసీల పక్షాన కాకుండా పోలీసుల పక్షాన నివేదిక ఇచ్చింది. ఆదివాసీ మహిళలకు అన్యాయం చేసింది. సిబిసిఐడి ఎస్పీ ఇచ్చిన నివేదికతో అసంతృప్తి చెందిన వాకపల్లి ఆదివాసీలు 2008 ఏప్రిల్ 16న పాడేరు ప్రదమ శ్రేణి జుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో నిరసన పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్ పై విచారణ జరిపిన మెజిస్ట్రేట్ ఎ1 నుండి ఎ2 వరకు నిందుతులపై 376 (ఐఐ) (జి) ఆర్/డబ్ల్యు 149 ఐపిసి ఎస్సి ఎస్టి అత్యాచారల నిరోదక చట్టం 3(ఎల్) (ఎక్స్) క్రింద కేసు నమోదు చేయాలని ఆదేశించారు. అయితే పాడేరు మేజిస్ట్రేట్ పిఆర్సి నెం 19 ఆఫ్ 2008 లో చేపట్టిన ప్రొసీడింగ్ ను కొట్టివేయాలని 2008 సెప్టెంబర్ 2న నిందితులు అనగా పోలీసులు హైకోర్టులో సీఆర్ఎల్ 5598/2008న దాఖలు చేశారు. 2008 సెప్టెంబర్ న హైకోర్టు పాడేరు మేజిస్ట్రేట్ కోర్టులో జరుగుతున్న ప్రొసీడింగ్స్ పై స్టే విధించింది. స్టే ఎత్తివేసి కేసు నమోదు చేయాలని, దోషులను శిక్షించాలని ఆదివాసీ మహిళలు సుప్రీంకోర్టుకు అప్పీలు చేయడం జరిగింది. దానిని అనుసరించి భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు తీర్పు వెలువరించనుంది. దాని కోసం ఆదివాసీ మహిళలు ఎదురు చూస్తున్నారు. ఛత్తీస్ ఘడ్ ఈశాన్య రాష్ట్రాలలో ఆదివాసీల పైన విపరీతమైన అత్యచారాలు జరుగుతున్నాయి. నిర్భయ చట్టాలు, ఆదివాసీ చట్టాలు ఎక్కడ ఉన్నాయి. ఎక్కడ అమలు అవుతున్నాయి. ఆదివాసీలకు ఒక న్యాయం, గిరిజనేతరులకు ఒక న్యాయం. ఆదివాసీలకు ఈ దేశ చట్టాలు వర్తించవా... ఆదివాసీలు ఈ దేశ పౌరులు కాదా? నాగరిక సమాజలో మైదాన ప్రాంతంలో ఏ చిన్న లైంగిక సంఘటన జరిగిన నానా హంగమా చేసే మీడియా ఆదివాసీ మహిళలులపై లైంగిక దాడులు జరుగుతున్నా, ఆదివాసీల మానవ హక్కులు కాలరాయబడుతున్నా కూడ ఎవరూ స్పందించరు. ఇది గిరిజనేతర నాగరిక సమాజపు లక్షణం కూడ. 75 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో ఆదివాసీలు అరిగోసపడుతున్నారు. వాకపల్లి ఆదివాసీ మహిళలకు జరిగిన అన్యాయంపై అన్ని రాజకీయ పార్టీలు స్పందించకపోవడం చాల దారుణం. నేటికి 18 ఏళ్ళు గడుస్తున్నా న్యాయం దొరకని వాకపల్లి ఆదివాసీలకు ఈ దేశంపట్ల ఎలా గౌరవం ఉంటుంది. వాకకపల్లి ఆదివాసీలు చేస్తున్న న్యాయపొరాటంలో ప్రజలు ప్రజాస్వామిక వాదులు, మేధావులు అండగా నిలవాలని వారికి న్యాయం జరగాలని కోరుకుందాం.

**(మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా)**

**పూకె రామకృష్ణ దొర**
**ఆదివాసీ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు**
**తెలంగాణ రాష్ట్ర కమిటి**
**సెల్: 9866073866**

# ఎందరో మహానుభావుల పోరాట ఫలితమే నేటి మహిళ దినోత్సవం







సమ సమాజంలో హక్కులు అధికారాలు ఎవరికి ఊరిక రాలేదు ప్రతి హక్కుల వెనుక పోరాట చరిత్ర ఉంది . ఎందరో మహానుభావులు పోరాటాల ఫలితమే నేడు ప్రజలు అనుభవిస్తున్న హక్కులు అధికారాలు ప్రజలు అనుభవిస్తున్నారు . అందులో ప్రధానంగా ఆకాశంలో సగం అంటూ మనందరం చెప్పుకునే మహిళల హక్కులు ప్రపంచవ్యాప్తంగా హక్కుల కోసం పోరాటం చేయవలసి వచ్చింది కొందరికి ముందు కొందరికి తర్వాత హక్కులు సాధించుకున్నారు . భారతదేశంలో మాత్రం ఇంకా పూర్తిగా హక్కులు రాలేదని చెప్పవచ్చు . సనాతన ధర్మం అ చారాల ప్రకారం మహిళలకు ఎప్పుదు హక్కులు రాలేదు . 1908 సంవత్సరంలో ప్రారంభమైన మహిళల హక్కుల ఉద్యమం ఇంకా పూర్తి స్వేచ్ఛ రాలేదు ప్రపంచ దేశాలన్నీ కూడా ఒక్కొక్కటిగా హక్కులను మహిళలకు అందిస్తే భారతదేశంలో నాయకులు మాత్రం ఇంకా వెనుకంజ లో ఉన్నారు . మహాత్మ జ్యోతిబాపూలే ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే మహిళలకు హక్కులు స్వేచ్ఛ విద్య కల్పించి న ఆది గురువుగా చెప్పుకోవచ్చు . ఆయన అడుగుజాడల్లో నడిచిన విశ్వరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతదేశంలో వారికి పూర్తిగా హక్కులు కల్పించే ప్రయత్నం చేశారు . మొదటిగా 1942 లో ఆయన వైస్రాయ్ కౌన్సిల్లో సభ్యులుగా ఉన్న సమయంలో ఆ తర్వాత భారత దేశ తొలి న్యాయశాఖ మంత్రిగా ఉన్న సమయంలో హిందూ కోడ్ బిల్లు తీసుకువచ్చిన ఘనత దక్కుతుంది భారతదేశంలో వారి కంటే ముందు రాజా రామ్మోహన్ రాయ్ , ఆంధ్ర ప్రదేశ్ లో కందుకూరు వీరేశలింగం పంతులు , హైదరాబాద్ నిజాం స్టేట్లో ఆది హిందూ ఉద్యమ నిర్మాత భాగ్యరెడ్డి వర్మ లు సతీసహగమనం వ్యతిరేకించారు. మహిళల హక్కులు అధికారుల కోసం పాటుపడ్డారు. భాగ్యరెడ్డి వర్మ నిజాం స్టేట్ హైదరాబాదులో బాలికల కోసమే ప్రత్యేకంగా పాఠశాలలు ఏర్పాటు చేయడంతో పాటు , భవన నిర్మాణ కార్మికులు, సాధారణ కూలీలు లకు మహిళా పొదుపు సంఘాల ఏర్పాటుచేసిన తొలి సంస్కర్త ఆయన. ప్రపంచవ్యాప్తంగా ఉద్యమాలలో భాగంగా మార్చి 8వ తేదీన ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారు . కానీ మహిళల హక్కులు భారతదేశంలో ఇంకా పూర్తిగా రాలేదు.

**మహిళల హక్కుల సాధనలో జరిగిన పోరాటాల చరిత్ర మహిళల హక్కుల కోసం**

చికాగోలో 1908 మే 3, న్యూయార్క్లో 1909 ఫిబ్రవరి 28న జరిగాయి. 1910 ఫిబ్రవరి 27 రెండవ అంతర్జాతీయ సామ్యవాద సమావేశానికి ముందుగా 1910 ఆగస్టులో అంతర్జాతీయ మహిళా సమావేశం కోపెనహాగెన్ లో జరిగింది అమెరికా సామ్యవాదులచే ఉత్తేజితులై, జర్మన్ సామ్యవాది లూయిస్ జియట్జ్ వార్షిక అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరపాలని ప్రతిపాదించగా సహ జర్మన్ సామ్యవాది క్లారా జెట్కిన్ సమర్ధించారు. ఈ సమావేశంలో అనేక దేశాల నుండి వచ్చిన 100 మహిళలు మహిళలకు ఓటుహక్కుతో పాటు సమానహక్కులు సాధించడానికి సరియైన వ్యూహమని అంగీకరించారు. తదుపరి సంవత్సరం 1911 మార్చి 19న పదిలక్షలమంది పైగా ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాలలో 1911 మార్చి 19 న మహిళా దినోత్సవం ఆచరించారు. 1913 లో రష్యను మహిళలు వారి మొదటి మహిళా దినోత్సవాన్ని ఫిబ్రవరి చివరి ఆదివారం జరుపుకున్నారు.1914 వరకు మహిళా సమస్యల గురించి ఎన్నో ఆందోళనలు జరిగినా అవేవీ మార్చి 8 న జరగలేదు అయితే 1914 నుండి ఆ రోజుని మహిళా దినోత్సవంగా ప్రకటించుకున్నారు. 1914 లో జర్మనీ జరుపుకున్న మహిళా దినోత్సవాన్ని మహిళా ఓటు హక్కు కోసం అంకితమిచ్చారు. అయితే,1918 గానీ వారికి ఓటు హక్కు రాలేదు. ప్రపంచవ్యాప్తంగా మహిళల హక్కుల కోసం నడుస్తున్న పోరాటాలను దృష్టిలో పెట్టుకొని ఐక్యరాజ్యసమితి పురుషులతో సమానంగా లింగ వివక్షత లేకుండా హక్కులు కల్పించాలని నిర్ణయించారు. అందులో భాగంగానే ప్రతి సంవత్సరం ఎనిమిది మార్చి న మహిళల హక్కుల దినోత్సవం గా నిర్ణయించారు . దానికి అనుగుణంగానే ప్రపంచవ్యాప్తంగా మహిళా దినోత్సవం జరుపుకుంటున్నాం .

**భారతదేశంలో మహిళా దినోత్సవం**

ప్రపంచ దేశాల్లో నాగరికత ఆచారాలు వ్యవహారాలు వేరు వారు ముందుగానే మహిళా పోరాటాలను గుర్తించి వారికి సమాన హక్కులు కల్పించారు. కానీ భారతదేశంలో సనాతన ధర్మం నేటికీ అన్ని రకాలుగా అడు గడు గున ఆంక్షలు విధిస్తూనే ఉన్నారు . మహిళలకు పూర్తిగా స్వేచ్ఛ లేదని చెప్పవచ్చు . బ్రిటిష్ వారు ఈస్టిండియా కంపెనీ భారతదేశంలో పరిపాలన చేస్తున్న సమయంలో అమలులో ఉన్న అనేక చట్టాలను రద్దు చేసింది. అందులో మహిళలకు సంబంధించి సతీసహగమనం ,బాల్యవివాహాలను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది .

**సరోజినీ నాయుడు పుట్టినరోజు భారతదేశంలో మహిళా దినోత్సవం**

ప్రపంచవ్యాప్తంగా దేశాలలో ఎవరికి వారుగా మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారు అందులో భాగంగానే భారతదేశంలో స్వాతంత్ర సమరయోధురాలు రచయిత సరోజినీ నాయుడు పుట్టినరోజు 13 ఫిబ్రవరి న నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్వహించింది . అమెరికాలో 1994 నుండి మహిళా దినోత్సవం నిర్వహిస్తున్నారు.

**మహిళల హక్కులు సాధించడంలో ఇద్దరు మహిళల కీలక భూమిక**

మహిళల హక్కులు సాధించడం కోసం జరిగిన పోరాటంలో జర్మన్ కు చెందిన కార్ల జెట్కిన్ భారతదేశంలో జ్యోతిబా సావిత్రిబాయి పూలే లది కీలక భూమిక చెప్పుకోవచ్చు . కార్ల జెట్కిన్ ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమాల్లో పాల్గొంటే. సావిత్రిబాయి పూలే భారతదేశంలో తొలి మహిళా సంస్కరణ గురువుగా చెప్పుకోవచ్చు . మహిళల కోసం చదువు, ఆశ్రమాలు ఏర్పాటు చేసిన ఘనతమ ఆమెకు దక్కుతుంది . భారతదేశంలో స్వతంత్రం తర్వాత మహిళల హక్కుల కోసం పోరాడిన వారిలో అహ్మదాబాద్ కు చెందిన అనసూయ సారాభాయి లాంటి వారు ఎందరో ఉన్నారు

మహిళల హక్కుల కోసం అంబేద్కర్ కీలక భూమిక

భారతదేశంలో మహిళలకు హక్కులు అధికారులు కల్పించిన మొట్టమొదటి వ్యక్తిగా చెప్పుకోవచ్చు . 1942 సంవత్సరంలో బ్రిటిష్ ఇండియా వైస్రాయ్ కౌన్సిల్లో కార్మిక శాఖ లో నామినేటెడ్ సభ్యులుగా పనిచేశారు. అప్పుడు ఆయన మహిళలు – కార్మికులకు అనేక చట్టాలను అమలులోకి తీసుకొచ్చారు . ప్రధానంగా విద్యా, ఉద్యోగ, ఓటు హక్కు , రాజకీయ అన్ని రంగాల్లో వారికి సమాన హక్కులు కల్పించారు . వీటితో పాటుగా మహిళా ఉద్యోగులకు వారు పనిచేస్తున్న ప్రైవేటు ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రత్యేక సౌకర్యాలు, మరియు గర్భిణీ స్త్రీలకు మూడు మాసాల సెలవులు , కల్పిస్తూ చట్టాలను రూపొందించారు. స్వతంత్రం వచ్చిన తరువాత భారతదేశానికి తొలి న్యాయశాఖ మంత్రిగా ఉండి హిందూ కోడ్ బిల్లు తీసుకొచ్చిన ఘనత అనేది దక్కుతుంది. హిందూ కోడ్ బిల్లులో మహిళలకు ఆస్తిలో వాటా తో పాటు , విడాకుల చట్టం కూడా రూపొందించారు కానీ పార్లమెంట్లో ఆయన రూపొందించిన చట్టంలో ప్రధాన ఘట్టాన్ని వదిలేసి కేవలం విడాకులు మహిళా తీసుకునే అవకాశం కల్పిస్తూ పార్లమెంట్ బిల్ పాస్ చేసింది . తాను ప్రతిపాదించిన మహిళల హక్కుల బిల్లు పూర్తిస్థాయిలోఆమోదించకపోవడంతో మనస్తాపానికి గురైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 17 అక్టోబర్ 1954 న తన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన మహానుభావుడు అంబేద్కర్. మరోవైపు నిజాం స్టేట్ లో సామాజిక హక్కుల తో పాటు మహిళల హక్కుల కోసం కృషి హైదరాబాద్ నిజాం స్టేట్ లో సామాజిక హక్కుల తో పాటు మహిళల హక్కుల కోసం కృషి చేసిన వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ . 1917 లోనే హైదరాబాద్ ఈసామియా బజార్లో బాలికల కోసం ప్రత్యేకంగా తొలి పాఠశాల ఏర్పాటు చేసిన మహానుభావుడు ఆ తర్వాత కాలంలో 24 పాఠశాల ఏర్పాటు చేశారు. మహిళ కోసం బాల్య వివాహాలు రద్దు చేయాలని , జోగిని దేవదాసు వ్యవస్థను రద్దు చేయాలని , పోరాటం చేశారు . భవన నిర్మాణ మహిళా కార్మికులు, ఇండ్లలో పనిచేసే డొమెస్టిక్ లేబర్ ల మహిళా పొదుపు సంఘాలు ఏర్పాటుచేసిన మొదటి వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ ప్రాంతాలవారీగా ఎందరో మహానుభావులు మహిళల హక్కుల కోసం ఎక్కడికి అక్కడ పాటుపడ్డ ఇంకా పూర్తిస్థాయిలో సాధించలేకపోయారు.

**మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తొలి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు**

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 1985 లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ప్రతి మహిళకు తన తండ్రి ఆస్తిలో హక్కు లు కల్పిస్తూ చట్టం తెచ్చారు . దీంతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామపంచాయతీ సభ్యురాలుగా , పంచాయతీ సర్పంచ్ , ఎంపీటీసీ జడ్పిటిసి మండల ప్రజా పరిషత్ , జిల్లా ప్రజా పరిషత్, లలో 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన తొలి ముఖ్యమంత్రిగా చరిత్ర కు ఎక్కారు . ఇదే సూత్రాన్ని కేంద్రంలో పార్లమెంటు సభ్యులకు , శాసనసభ్యులకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని గత 30 సంవత్సరాలుగా పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. ఎన్నో సందర్భాల్లో సభలు సమావేశాలు ధర్నాలు చేశారు . గత సంవత్సరం దీనికి సంబంధించి పార్లమెంట్లో రాజ్యసభలో బిల్లు ఆమోదం జరిగింది . కానీ 2026 నుండి ఆ సంబంధిత చట్టం అమల్లోకి రానుంది . అందుకే పెద్దలు హక్కులు అధికారాలు ఊరికనే రావని చెప్తుంటారు . నేడు ప్రపంచవ్యాప్తంగా మహిళా దినోత్సవం జరుగుతుందంటే ఎంతోమంది పోరాట ఫలితమే ఈ యొక్క హక్కులు అధికారాలు మహిళలకు వచ్చాయి .

**-అస శ్రీరాములు**
**సీనియర్ జర్నలిస్ట్**
**9440037196**



# నవతార

తల్లిదండ్రులు ఓపికగా వ్యవహరిస్తేనే పిల్లలు చెప్పినమాట విని క్రమశిక్షణ నేర్చుకుంటారు. ఆడుతూ పాడుతూ పిల్లలను దారిలోకి తెచ్చుకోవడానికి నిపుణులు సూచిస్తున్న చిట్కాలు...

పిల్లలను చీటికీ మాటికీ కోప్పడకుండా వాళ్లు చేసే పనులను గమనిస్తూ ఉండాలి. మొదట పిల్లలు చేసిన పనిని పొగిడి చిన్న బహుమతి ఇస్తే చాలు. తరవాత తల్లిదండ్రులు ఏమి చెప్పినా పిల్లలు వినడానికి సిద్దంగా ఉంటారు.

తల్లిదండ్రులు ప్రతిరోజూ కొంత సమయాన్ని పిల్లలతో గడపాలి. వాళ్లతో మాట్లాడుతూ ఆటలు ఆడించాలి. దీంతో పిల్లలు తమ భావాలను తల్లిదండ్రులతో పంచుకోవడం మొదలుపెడతారు. ఈ సమయంలోనే



## పిల్లలకు క్రమశిక్షణ నేర్పిద్దాం!


పిల్లలకు మంచి చెడూ వివరించి చెప్పాలి.పిల్లలు ఏ విషయమైనా చెబుతున్నప్పుడు శ్రద్ధగా వినాలి. తరవాత వాళ్లు అడిగే ప్రశ్నలకు క్లుప్తంగా సమాధానాలు చెప్పాలి. పిల్లలవైపు చూస్తూ మృదు స్వరంతో లాలనగా సంభాషించాలి. అప్పుడే తల్లిదండ్రులు చెప్పిన మాటలు విని గుర్తుపెట్టుకోవాలనే భావన పిల్లల్లో కలుగుతుంది.పిల్లలతో ప్రేమగా, ప్రశాంతంగా, సహనంగా వ్యవహరించాలి. ఇదే క్రమంలో నైతిక విలువలు, మర్యాద, ఇచ్చి పుచ్చుకునే ధోరణి, స్నేహం, దయ, సహాయం లాంటి వాటి గురించి వివరించి చెప్పాలి. దీంతో పిల్లలు పరస్పర గౌరవాన్ని అర్థం చేసుకోగల్గుతారు.సమయానికి పడుకోవడం, నిద్ర లేవడం, హోంవర్క్, పుస్తకాలు సర్దుకోవడం, వ్యక్తిగత శుభ్రతల గురించి పిల్లలకు తెలియజెప్పాలి.

# సర్వ శక్తులకూ మూలం... ఆమె



**'యత్ర నార్యస్తు పూజ్యంతే... రమంతే తత్ర దేవతాః... మహిళలను గౌరవించే చోట దేవతలు నివసిస్తారు' అన్నారు పూర్వులు. మన పురాణాలలో స్త్రీని శక్తిస్వరూపిణిగా...**

'యత్ర నార్యస్తు పూజ్యంతే... రమంతే తత్ర దేవతాః... మహిళలను గౌరవించే చోట దేవతలు నివసిస్తారు' అన్నారు పూర్వులు. మన పురాణాలలో స్త్రీని శక్తిస్వరూపిణిగా వర్ణించారు. ఇంతకీ ఆ శక్తి ఏమిటి? అది ఏ విధమైన శక్తి? దానికి కొలమానం ఏమిటి? అది ఎలా పని చేస్తుంది? ఇలాంటి ప్రశ్నలు ఎన్నిటికో శ్రీమాతాజీ నిర్మలాదేవి వివిధ సందర్భాలలో సమాధానాలు ఇచ్చారు.



"మన ఇతిహాసాలలో శ్రీరాముని శక్తి సీత. శివుడి శక్తి పార్వతి. కృష్ణుడి శక్తి రాధ. ఈ శక్తులు రాక్షస సంహారం కోసమో, యుద్ధం చేయడం కోసమో రణరంగానికి వెళ్ళలేదు. శ్రీరాముడు, కృష్ణుడే యుద్ధం చేశారు. కానీ ఆ శక్తుల ప్రభావం వారితో యుద్ధం చేయించింది. అందుకే... పురుషులది గతి శక్తి అయితే మహిళలది స్థితి శక్తి. బయటనుంచి చూసినప్పుడు ఫ్యాన్ తిరుగుతున్నట్టు కనిపిస్తోంది. కానీ దాన్ని తిప్పుతున్నది దానిలోపల ప్రవహిస్తున్న విద్యుచ్ఛక్తి. అదే విధంగా పురుషులు పనులు చేస్తున్నట్టు కనిపించినా... వారితో ఆ పనులు చేయించేది మాత్రం మహిళల శక్తే. అందుకే స్త్రీని శక్తి స్వరూపిణి అంటారు" అని నిర్మలాదేవి వివరించారు.

ఆ బాధ్యత మహిళలదే...

జీవశాస్త్రం ప్రకారం కణంలో ఉండే శక్తి కేంద్రాన్ని 'మైటోకాండ్రియా' అంటారు. అది మానవులలో ఒక తరం నుంచి మరో తరానికి సంక్రమించేటప్పుడు... తల్లి ద్వారానే లభిస్తుంది. అంటే ప్రతి మానవుడికి శక్తి తల్లి నుంచే సంక్రమిస్తుంది. కాబట్టి సైన్స్ ప్రకారం కూడా శక్తికి మూలం మహిళే. ఈ తల్లులందరికీ మూలమైన తల్లిని హిందూ ధర్మంలో 'ఆదిశక్తి' అని పిలుస్తారు. ఇక్కడ 'శక్తి' అంటే ఏదో ఒక ప్రత్యేకమైన శక్తి అని కాదు.. 'అన్ని శక్తులూ' అని అర్థం. ఇవన్నీ మన సూక్ష్మ శరీరంలోని షట్చక్రాలపై ఉంటాయి. మొత్తం శక్తి కేంద్రం జగదంబగా మన హృదయ చక్రంలో ఉంటుంది. ఇది చాలా ప్రబలమైనది. ఈ శక్తి ఆరాధన ద్వారా... సర్వ దేవతా శక్తులకూ పూజ జరుగుతుంది. ఆ శక్తులు చెడిపోతే మన శరీరంలోని చక్రాలు దెబ్బతింటాయి. మనకు శారీరక, మానసిక, భావోద్వేగ సమస్యలు వస్తాయి. కాబట్టి ఎల్లప్పుడూ ఈ శక్తులను ప్రసన్నంగా ఉంచుకోవాలి. అందుకే దేవీ ప్రసన్నం చేసుకోవాలని అంటూ ఉంటారు. "స్త్రీ శక్తి స్వరూపిణి కాబట్టి ఆమెను గౌరవించడం గృహిణిని గృహలక్ష్మిగా భావించడం చాలా ముఖ్యమైన విషయం. ఎక్కడ మహిళలను ఇబ్బంది పెడితే అక్కడ దేవతలు నివసించరు. మహిళలకు, పురుషులకు మధ్య సమతుల్యత లేనప్పుడు ఇంట్లో ప్రశాంతత కొరవడుతుంది. పిల్లలపై ఆ దుష్ప్రభావం పడుతుంది. చివరకు సమాజం నాశనం అవుతుంది. దీన్ని నివారించే బాధ్యత ప్రధానంగా మహిళలపైనే ఉంది" అని నిర్మలాదేవి స్పష్టం చేశారు. "ప్రస్తుత కాలంలో మహిళల్లో ఆధ్యాత్మిక ఔన్నత్యం తగ్గడం, విలువలు పోగొట్టుకోవడం జరుగుతోంది. పోటీతత్వం, ధనాశ లాంటివి పెరిగాయి. నిరర్థకమైన విషయాల్లో ఆసక్తి పెరగడం వల్ల ఆధ్యాత్మిక ఉన్నతిపై శ్రద్ధ తగ్గుతోంది. న్యాయబుద్ధి, మంచి నడవడి, జాలి అనేవి స్త్రీలకు సహజమైన గుణాలు. కరుణ ఆమెకు అలంకారం. మహిళలు తమకున్న శక్తిని గుర్తించినట్టయితే ఈ ప్రపంచాన్ని అత్యంత సుందరంగా మార్చగలరు. కొందరు మహిళలు ఈ మార్గంలో చక్కటి ఉన్నతిని సాధించారు. ఒక శక్తిమంతుడైన పురుషుణ్ణి చూసినప్పుడు... అతని వెనుక ఒక స్త్రీ ఉందని మనం వెంటనే గుర్తించవచ్చు. స్త్రీలకు అటువంటి శక్తులు ఉన్నాయి" అనేది నిర్మలాదేవి ఇచ్చిన సందేశం.

రక్షణ కవచం

"మహిళలను భూమాతతో పోలుస్తారు. భూమాత ఎంతో ఒత్తిడిని భరిస్తూ మొత్తం ప్రపంచానికి ఆధారంగా నిలుస్తుంది. మహిళలకు ఈ పృధ్వీ తత్త్వాన్ని భగవంతుడే ఇచ్చాడు. అయితే మహిళలను దిగజార్చడానికి ప్రతికూల శక్తులు ఎన్నో ఎదురుచూస్తూ ఉంటాయి. అవి మహిళలను ప్రలోభాలకు, ఆకర్షణలకు గురి చేస్తాయి వాటికి లొంగకూడదు. మానవుల ఆధ్యాత్మిక ప్రయాణంలో మహిళల పాత్ర అత్యంత కీలకమైనది. వారిని శక్తి స్వరూపిణులుగా భావించి గౌరవించాలి. దీనివల్ల మనలోని వివిధ చక్రాలు చైతన్యవంతం అవుతాయి" అని నిర్మలాదేవి సోదాహరణంగా వివరించారు.

"మహిళ తన సంపూర్ణ శక్తులను వెలికితీసి ఉపయోగించినప్పుడు... ఆమె చాలా శక్తిమంతురాలిగా, భీకరంగా ఉంటుంది. అలా కాకుండా ఎప్పుడూ వాదిస్తూ, కొట్లాడుతూ, విమర్శిస్తూ, చౌకబారుగా ప్రవర్తించినప్పుడు ఆ శక్తులన్నీ వృధా అవుతాయి. ఆమె కావాలనుకుంటే పురుషులకన్నా ఎక్కువగా పని చేయగలదు. అయితే మొదట ఆమె నమ్రతగా, అణకువగా, హుందాతనంతో, చక్కటి అవగాహనతో, వాత్సల్యపూరితంగా ఉండాలి.

తనలోని శక్తులను గౌరవించుకోవాలి, శాంతిని నెలకొల్పడం నేర్చుకోవాలి. ఒక కవచంలా రక్షణ కల్పించడం స్త్రీల బాధ్యత. కత్తి, కవచం ఒకటి చేసే పని మరొకటి చేయలేకపోవచ్చు. కానీ రెండిటిలో కవచమే గొప్ప. ఎందుకంటే అది కత్తి దెబ్బను తట్టుకోవాలి. కత్తి విరుగుతుందేమో కానీ కవచం విరగదు" అని ఆమె పేర్కొన్నారు. మహిళలు తమలోని శక్తులను గుర్తించాలి. వాటిలో స్థిరపడాలి. నమ్రత అనేది ఈ శక్తులకు గొప్ప ఇరుసులాంటిది. ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో ఎన్నో హింసాత్మకమైన, అనైతికమైన కార్యక్రమాలను చూస్తున్నాం. వీటి ప్రభావం సమాజం మీద... ప్రధానంగా చిన్న పిల్లల మీద పడుతోంది. మహిళలు సహజయోగ మార్గాన్ని సరైన రీతిలో అర్థం చేసుకొని ఆచరించడం ద్వారా సమాజంలో పరివర్తన తీసుకురాగలరు. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా సహజయోగ సాధన చేస్తున్న ఎందరో మహిళలు... శ్రీమాతాజీ నిర్మలాదేవి అనుసరించిన, ప్రబోధించిన ధర్మాలను ఆచరిస్తున్నారు. ఉత్తమ కుటుంబ సభ్యులుగా, సమాజ పౌరులుగా తమతమ దైనందిన జీవితంలో ప్రశాంతమైన, సమతుల్యమైన జీవితం గడుపుతున్నారు.

# మహిళా దినోత్సవం ప్రాముఖ్యత



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. ఈ దినోత్సవం వివిధ రంగాలలో మహిళలు చేసిన కృషిని గౌరవిస్తుంది మరియు లింగ సమానత్వంపై అవగాహన పెంచుతుంది.

మహిళల విజయాలను గౌరవించడానికి, లింగ సమానత్వంపై అవగాహన పెంచడానికి మరియు మహిళా సాధికారతను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ అంతర్జాతీయ సందర్భం మహిళల హక్కులను ప్రోత్సహించడానికి మరియు సమాజం, ఆర్థికం, సంస్కృతి మరియు రాజకీయాలకు వారి సహకారాన్ని ప్రదర్శించడానికి ఒక వేదికను అందిస్తుంది.

మహిళలు ఎదుర్కొంటున్న అసమానతలపై దృష్టిని ఆకర్షించడానికి మరియు వారు సమాన హక్కులు మరియు అవకాశాలను అనుభవించే భవిష్యత్తును ప్రోత్సహించడానికి ఈ దినోత్సవం ఒక ముఖ్యమైన సందర్భం.

ప్రతి సంవత్సరం మార్చి 8న మహిళా దినోత్సవం జరుపుకుంటారు. ఈ సంవత్సరం అది శనివారం వస్తుంది. మహిళలు మరియు బాలికల హక్కుల కోసం అత్యంత ప్రగతిశీల మరియు విశ్వవ్యాప్తంగా ఆమోదించబడిన ప్రపంచ చట్రాలైన బీజింగ్ డిక్లరేషన్ మరియు కార్యాచరణ వేదిక ఈ సంవత్సరం దాని 30వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది, ఇది ప్రత్యేకంగా గమనార్హం.

చట్టపరమైన రక్షణ, సేవా ప్రాప్యత, యువత ప్రమేయం మరియు సామాజిక నిబంధనలు, స్టీరియోటైప్‌లు మరియు కాలం చెల్లిన నమ్మకాలలో మార్పు పరంగా, ఈ ప్రకటన మహిళల హక్కుల ఎజెండాను విప్లవాత్మకంగా మార్చింది.

మహిళా దినోత్సవం 2025: థీమ్

2025లో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం "అన్ని మహిళలు మరియు బాలికలకు: హక్కులు. సమానత్వం. సాధికారత" అనే ఇతివృత్తంతో ఉంటుంది. అందరు ప్రజలను సమానంగా చూసే స్త్రీవాద భవిష్యత్తును సాధించడానికి, ఈ సంవత్సరం థీమ్ మహిళలకు సమాన హక్కులు, అధికారం మరియు అవకాశాలను అన్‌లాక్ చేయడానికి చర్య తీసుకోవాలని కోరుతుంది.

ఐక్యరాజ్యసమితి ప్రకారం, తరువాతి తరం యువతకు, ముఖ్యంగా యువతులకు మరియు టీనేజ్ బాలికలకు – దీర్ఘకాలిక మార్పు ఏజెంట్లుగా ఉండేలా అవగాహన కల్పించడం ఈ ఆశయానికి చాలా అవసరం.




**2025 మహిళా దినోత్సవం: చరిత్ర మరియు ప్రాముఖ్యత**

మహిళా దినోత్సవం 1900ల ప్రారంభంలో మూలాలు కలిగి ఉంది, వేగవంతమైన పారిశ్రామికీకరణ మధ్య పేలవమైన పని పరిస్థితులకు వ్యతిరేకంగా కార్మిక ఉద్యమాలు తమ అసమ్మతిని వ్యక్తం చేశాయి. ఈలోగా, యునైటెడ్ స్టేట్స్ 1909లో జాతీయ మహిళా దినోత్సవాన్ని సృష్టించింది. క్లారా జెట్కిన్ 1910లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ భావనను ముందుకు తెచ్చారు మరియు 1911లో అనేక దేశాలలో మొదటి జ్ఞాపకార్థ కార్యక్రమాలు జరిగాయి.

1917లో రష్యన్ మహిళలు సమ్మె చేసినప్పటి నుండి, మార్చి 8ని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా పాటిస్తున్నారు. చివరిగా కానీ ముఖ్యంగా, అంతర్జాతీయ మహిళా దినోత్సవం 1975లో ఐక్యరాజ్యసమితి చట్టబద్ధంగా గుర్తించబడినప్పుడు మరింత అంతర్జాతీయ గుర్తింపు పొందింది. మహిళల జీవితాలను ప్రభావితం చేసే చట్టాలు మరియు సామాజిక ప్రయోజనాలపై సంభాషణను ప్రోత్సహించడం ద్వారా, అంతర్జాతీయ మహిళా దినోత్సవం అన్ని రంగాల మహిళలలో ప్రపంచవ్యాప్తంగా ఐక్యతను హామీ ఇస్తుంది.

## 2025 అంతర్జాతీయ మహిళా దినోత్సవం థీమ్



ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవాన్ని ఒక ప్రత్యేక థీమ్ ఆధారంగా జరుపుకుంటారు. 2025 సంవత్సరం థీమ్ మహిళలు, బాలికల హక్కులు, సమానత్వం, సాధికారతపై ఆధారపడి ఉంటుంది. ఇది మహిళల జీవితాలను మెరుగుపరచడానికి, వేగవంతమైన పురోగతికి పిలుపునిస్తుంది. ఇది మహిళలకు సాధికారత కల్పించడానికి, సమాన అవకాశాలను అందించడానికి,వివక్షను తొలగించడానికి చర్యలు తీసుకోవడానికి ప్రజలను, ప్రభుత్వాలను, సంస్థలను ప్రేరేపిస్తుంది. ఈ థీమ్ మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ విజయాలను గుర్తించడమే కాకుండా, వేగవంతమైన పురోగతికి పిలుపునిస్తుంది. సమాజంలో మహిళల స్థాయిని పెంచే విధంగా సర్కార్లు, సంస్థలు, ప్రజలు కృషి చేయాలని ప్రేరేపిస్తుంది.

# సులభంగా.. ఏసీ శుభ్రం!



ఎండలు మండిపోతున్నాయి. ఏటికేడు వేసవి ఉష్ణోగ్రతలూ పెరిగిపోతున్నాయి. దాంతో, ఫ్యాన్లూ కూలర్లు పక్కన పడేసి.. ఎయిర్ కండిషనర్లు కొనాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. ఒకప్పుడు ఉన్నత వర్గాలకే పరిమితమైన ఏసీలు.. ఇప్పుడు మధ్యతరగతి ఇళ్లలోనూ కొలువుదీరుతున్నాయి. అయితే, ఏసీలను ఎక్కువశాతం మంది ఏడాదిలో మూడునాలుగు నెలలు మాత్రమే వినియోగిస్తుంటారు. వేసవి ముగియగానే.. వాటిని ఆన్ చేయడమే మర్చిపోతారు. మళ్లీ మార్చి నుంచే.. ఏసీల వాడకం మొదలుపెడతారు. ఏసీని మళ్లీ వాడాలంటే.. మొదటగా దాన్ని క్లీన్ చేయాలి. నిజానికి ఆయా సంస్థల టెక్నీషియన్లతోనే ఏసీలను సర్వీసింగ్ చేయించుకుంటే మంచిది.

అదనపు ఖర్చు ఎందుకని, మీరే క్లీన్ చేసుకోవాలని అనుకుంటే.. కొన్ని విషయాలను మాత్రం తప్పకుండా ఫాలో కావాలి. విండో ఏసీ, స్లిట్ ఏసీ.. రెండిటిలోనూ 'ఫిల్టర్' అత్యంత ముఖ్యమైనది. వీటితోనే ఏసీ బాగా పనిచేస్తుంది. మంచి కూలింగ్ రావాలంటే.. ఫిల్టర్ బాగుండాల్సిందే! అయితే, ఏసీ ఫిల్టర్లను శుభ్రం చేసేటప్పుడు కొందరు చిన్నచిన్న తప్పులు చేస్తుంటారు. దాంతో ఫిల్టర్లు దెబ్బతిని, పాడైపోతాయి. వాటిని బాగు చేయించాలంటే.. చాలా ఖర్చు కూడా! కాబట్టి, ఏసీ దెబ్బతినకుండా ఉండాలంటే తగిన సూచనలు పాటించాలి.

ఏసీ ఫిల్టర్లను ప్రతి రెండు వారాలకు ఒకసారి శుభ్రం చేస్తుండాలి. ఇందుకోసం వాక్యూమ్ క్లీనర్‌ను వాడటం మంచిది. దీనికి సున్నితంగా ఉండే బ్రష్‌ను అటాచ్ చేసుకొని, ఫిల్టర్‌ను క్లీన్ చేసుకుంటే ఇట్టే శుభ్రమవుతాయి.

గోరువెచ్చని నీటిలో తేలికపాటి డిటర్జెంట్ లేదా డిష్ సోప్ కలిపి ఫిల్టర్‌ను శుభ్రం చేయాలి. ఆ తర్వాత శుభ్రమైన నీటితో కడిగి.. గాలికి ఆరనివ్వాలి. ఒక స్ప్రే బాటిల్‌లో వేడినీళ్లు, లిక్విడ్ సోప్ కలిపి.. ఏసీ కాయిల్స్‌ను శుభ్రం చేయడానికి వాడుకోవాలి. దీంతో కాయిల్స్ పూర్తిగా శుభ్రమవుతాయి.

ఏసీ నెట్‌పై పేరుకుపోయే దుమ్మూధూళిని తొలగించడంలో బ్లోయర్ లేదా వాక్యూమ్ క్లీనర్ సమర్థంగా పనిచేస్తుంది.

ఈ తప్పులు చేయకండి

ఏసీలను శుభ్రం చేయడానికి వాషింగ్ డిటర్జెంట్‌ను ఉపయోగించకూడదు. ఇది ఏసీ ఫిల్టర్‌ను దెబ్బతీస్తుంది.

ఏసీ ఫిల్టర్ చాలా సన్నగా, సున్నితంగా ఉంటుంది. గట్టిగా ఉండే బ్రష్‌తో వీటిని శుభ్రం చేయాలని ప్రయత్నిస్తే.. అవి పాడయ్యే ప్రమాదం ఉంటుంది. బట్టలు ఉతికే బ్రష్ కూడా.. ఏసీ ఫిల్టర్‌కు హాని కలిగిస్తుంది. ఎక్కువ దారాలు ఉండే వస్త్రాన్ని ఉపయోగించినా.. ఏసీ ఫిల్టర్ దెబ్బతింటుంది.


ఫిల్టర్‌ను శుభ్రం చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. అది గోడకైనా, నేలకైనా తగిలితే.. ఏసీ ఫిల్టర్ పాడవుతుంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
10 | హైదరాబాద్
శనివారం
8 । మార్చి । 2025

# ఫ్లాట్‌గా ముగిసిన దేశీయ సూచీలు.. ఈ రోజు టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..








**న్యూఢిల్లీ-నవభూమి:**బుధ, గురువారాలు లాభాలు కళ్ల జూసిన దేశీయ సూచీలు ఈ వారాన్ని ఫ్లాట్‌గా ముగించాయి. వారం చివర్లో మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడంతో సూచీలు లాభనష్టాతో దోబూచులాడాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూలత కారణంగా ఆసియా మార్కెట్లు నేడు ఫ్లాట్‌గా ముగిశాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ కూడా అదే బాటలో కదలాడాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు గురువారం ఏకంగా రూ. 2,377 కోట్ల విలువైన షేర్లను అమ్మేశారు. దేశీయ సంస్థాగత మదుపర్లు రూ.1,618 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. గురువారం ముగింపు (74, 340)తో పోల్చుకుంటే శుక్రవారం ఉదయం ఫ్లాట్‌గా రోజును ప్రారంభించిన సెన్సెక్స్ ఆ తర్వాత లాభాల్లోకి దూసుకెళ్లింది. ఒక దశలో దాదాపు 200 పాయింట్లకు పైగా పెరిగి 74, 586 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. అయితే మధ్యాహ్నం తర్వాత మదుపర్లు అమ్మకాలకు దిగారు. దీంతో చివరకు సెన్సెక్స్ 7.5 పాయింట్ల స్వల్ప నష్టంతో 74, 332 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 7.8 పాయింట్ల స్వల్ప లాభంతో 22, 552 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో టిటాఘర్, రిలయన్స్, ఎస్ఆర్ఎఫ్, అపోలో టైర్స్ షేర్లు లాభాలను ఆర్జించాయి. కల్యాణ్ జువెల్లర్స్, మహానగర్ గ్యాస్, జొమాటో, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 157 పాయింట్లు కోల్పోయి. బ్యాంక్ నిఫ్టీ 130 పాయింట్ల నష్టంతో రోజును ముగించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.87 గా ఉంది.

## హెచ్1బీ వీసా రిజిస్ట్రేషన్స్ ప్రారంభం.. ఫీజు, గడువు వివరాలివే..




**న్యూఢిల్లీ-నవభూమి:**నైపుణ్యం కలిగిన నిపుణులకు అమెరికాలో పనిచేసే అవకాశాన్ని కల్పించేందుకు 2026లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న H-1B వీసా రిజిస్ట్రేషన్ ప్రక్రియ శుక్రవారం(మార్చి 7న) ప్రారంభమైంది. ఈ క్రమంలో అమెరికా పౌరసత్వం, ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ మార్చి 22, 2025 వరకు కొనసాగుతుందని ప్రకటించారు. H1బీ వీసాలకు అధిక డిమాండ్ ఉన్న నేపథ్యంలో దరఖాస్తుదారులు, వారి స్పాన్సర్ యజమానుల ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు ముందుగానే సిద్ధంగా ఉండాలని సూచించారు.

**H-1B వీసా అంటే ఏంటి?**

H-1B వీసా అనేది వలసేతర వీసా. ఇది US కంపెనీలకు సాంకేతిక నైపుణ్యం అవసరమయ్యే వృత్తులలో విదేశీ కార్మికులను నియమించుకోవడానికి అనుమతిస్తుంది. ఈ వీసా ముఖ్యంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఇంజనీరింగ్, హెల్త్‌కేర్, ఫైనాన్స్, పరిశోధన వంటి రంగాలలో ప్రాచుర్యం పొందిన వారికి లభిస్తుంది. దీని కోసం ప్రతి సంవత్సరం వేలాది మంది దరఖాస్తు చేసుకుంటారు. ప్రస్తుతం ఈ వీసా కోసం 85 వేల మంది పోటీ పడుతున్నారు. వీరిలో సాధారణ పరిమితి కింద 65 వేల మంది ఉండగా, అమెరికా మాస్టర్స్ డిగ్రీ, అంతకంటే ఎక్కువ ఉన్న దరఖాస్తుదారులు 20 వేల మంది ఉన్నారు.

కీలక తేదీలు ప్రకటన, ఫీజు ఎలా ఉందంటే..

ఈ వీసా దరఖాస్తుదారుల నేపథ్యంలో పిటిషనర్లు మార్చి 7 నుంచి మార్చి 22, 2025 మధ్య తమ ఉద్యోగాల కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌లను సమర్పించాలన్నారు. దీని కోసం ప్రతి రిజిస్ట్రేషన్ కు 215 డాలర్ల (రూ. 18,695.35) రుసుం ఉంటుందన్నారు.

**లాటరీ ప్రక్రియ**

రిజిస్ట్రేషన్ల సంఖ్య వార్షిక పరిమితి కంటే ఎక్కువగా ఉంటే, తదుపరి దశ కోసం ఏ దరఖాస్తుదారులు ముందుకు వెళ్తారో నిర్ణయించడానికి USCIS యాదృచ్ఛికంగా లాటరీ ఎంపికను నిర్వహిస్తుంది. ఈ లాటరీ ఫలితాలు మార్చి 31, 2025 నాటికి ప్రకటించబడతాయి.

పిటిషన్ దాఖలు చేయడం

లాటరీలో ఎంపికైన వారు ఏప్రిల్ 1, 2025 నుంచి %USCIS%లో H-1B అప్లికేషన్లను దాఖలు చేయవచ్చు. ఉద్యోగం H-1B స్పెషాలిటీ వృత్తి ప్రమాణాలకు అనుగుణంగా ఉందని, దరఖాస్తుదారునికి అవసరమైన అర్హతలు ఉన్నాయని నిరూపించడానికి యజమానులు అవసరమైన ధృవపత్రాలను సమర్పించాలి.

**ప్రారంభ తేదీ**

ఆమోదం పొందిన H-1B వీసా హోల్డర్లు అక్టోబర్ 1, 2025 నుంచి అమెరికాలో పనిచేసే అవకాశం ఉంటుంది.

**మోసాలను గుర్తించే చర్యలు**

USCIS ఒకే యజమాని చేసే బహుళ రిజిస్ట్రేషన్లను కూడా నిశితంగా పరిశీలిస్తోంది. చివరి నిమిషంలో ఇబ్బందులను తగ్గించుకోవడానికి దరఖాస్తులను మార్చి 22 గడువుకు ముందే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

## రూ. 200 బడ్జెట్‌లోపు బెస్ట్ రీఛార్జ్ ప్లాన్లు.. ఎలాంటి



## సౌకర్యాలు ఉన్నాయంటే..

**న్యూఢిల్లీ-నవభూమి:**ప్రైవేట్ టెలికాం కంపెనీలు రీఛార్జ్ ధరలను పెంచిన నేపథ్యంలో అనేక మంది ప్రత్యామ్నాయ బడ్జెట్ ప్లాన్‌లవైపు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే %BSNL% (భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్) ఇటీవల ప్రవేశపెట్టిన రూ. 200 బడ్జెట్‌లోపు ప్రవేశపెట్టిన రీఛార్జ్ ప్లాన్ల గురించి ఇక్కడ తెలుసుకుందాం.

**రూ. 197 రీఛార్జ్ ప్లాన్, 70 రోజుల చెల్లుబాటు**

%దీూచీూ% ప్రకటించిన రూ. 197 ప్లాన్ 70 రోజులపాటు చెల్లుబాటు అవుతుంది. దీనిలో మొదటి 18 రోజులు అపరిమిత కాలింగ్, 2%+దీ% రోజువారీ డేటా లభిస్తుంది. దీంతోపాటు రోజుకు 100 ఉచిత %ూమీూ%లు కూడా లభిస్తాయి. ఈ క్రమంలో ఎక్కువ రోజులు ఫోన్ కాల్స్ ఉపయోగించే వారికి ఈ ప్లాన్ బెస్ట్ అని చెప్పవచ్చు. కానీ మొత్తం వ్యవధికి అపరిమిత కాలింగ్ లేదా డేటా మాత్రం ఉండదు.

**రూ. 199 రీఛార్జ్ ప్లాన్**

ఇక మరో రెండు రూపాయలు యాడ్ చేయడం ద్వారా రూ. 199 ప్లాన్ లభిస్తుంది. దీనిలో 30 రోజుల పాటు వినియోగదారులు అపరిమిత కాలింగ్, రోజు 2 జీబీ డేటా ప్రయోజనాలను పొందుతారు. దీంతోపాటు రోజుకు 100 ఉచిత %ూమీూ%లు లభిస్తాయి. నెల మొత్తం నిరంతర అపరిమిత కాలింగ్, డేటాను కోరుకునే వినియోగదారులకు ఈ ప్లాన్ మంచి ఎంపికగా ఉంటుంది.

మీరు ఏ %దీూచీూ% ప్లాన్‌ను ఎంచుకోవాలి?


మీరు ఎక్కువ కాల వ్యవధి రీఛార్జ్ ప్లాన్ ఇష్టపడితే పరిమిత ఉచిత కాలింగ్, డేటా ప్రయోజనాల రూ. 197 ప్లాన్ మీకు సరైనదని చెప్పవచ్చు. అయితే మీరు పూర్తి 30 రోజుల పాటు అపరిమిత కాలింగ్, డేటా సౌకర్యాలను కోరుకుంటే మాత్రం రూ. 199 ప్లాన్ బెస్ట్. ఈ ప్లాన్‌లు వినియోగదారులకు సరసమైన ధరలో మంచి సేవలను అందిస్తున్నాయి. తద్వారా వారు తమ అవసరాలకు అనుగుణంగా సరైన

### 2025 వరల్డ్ ఓరల్ హెల్త్ డే క్యాంపెయిన్‌ను ప్రారంభించేందుకు ముందస్తుగా

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ నెలకొల్పిన సెన్సోడైన్

**న్యూఢిల్లీ-నవభూమి:**హాలియన్ గతంలో గ్లాక్సోస్మిత్‌క్లైన్ కన్స్యూమర్ హెల్త్‌కేర్)కు చెందిన ప్రముఖ నోటి సంరక్షణ బ్రాండ్ సెన్సోడైన్, 'ఆన్‌లైన్‌లో 24 గంటల్లో అత్యంత ఎక్కువ దంత పరీక్ష పరీక్షలను' విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను నెలకొల్పింది. మహా కుంభ్ 2025లో రికార్డు నెలకొల్పగా, ఈ ప్రయత్నంలో 27,000 మందికి పైగా వ్యక్తులు దంత పరీక్షలు చేయించుకున్నారు. ఇది చురుకైన నోటి సంరక్షణ ప్రాముఖ్యత గురించి భారతీయులకు అవగాహన కల్పించడంలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది. తన నిబద్ధతను మరింత ముందుకు తోడ్కొని వెళ్లేందుకు %ూవఅంశీఎఎవ% (సెన్సోడైన్) కొత్తగా విడుదల చేసిన ?20 ధరకు లభించే చిన్న టూత్‌పేస్ట్ ప్యాక్‌ను కూడా వితరణ చేసింది. ఇది సెన్సిటివిటీ రక్షణను మరింత సరసమైనదిగా, మరింత అందుబాటులోకి తీసుకువచ్చేలా తయారు చేశారు. ఈ రికార్డు %ూవఅంశీఎఎవ% (సెన్సోడైన్) ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవ ప్రచారానికి నాంది పలికింది. ఇది మెరుగైన ఓరల్ హెల్త్ వైపు వ్యక్తులు మొదటి అడుగు వేయమని ప్రోత్సహించే లక్ష్యాన్ని కలిగి ఉంది. ఒక దశాబ్ద కాలంగా, %ూవఅంశీఎఎవ% (సెన్సోడైన్) వినియోగదారులకు దంతాల సెన్సిటివిటీని ముందుగానే గుర్తించి పరిష్కరించుకునే సాధికారత కల్పిస్తూ, భారతదేశం వ్యాప్తంగా "చిల్ టెస్ట్"లను నిర్వహించింది. ఈ ప్రయత్నం లక్షలాది మంది తమ దంతాల పరిస్థితిని తెలుసుకునేందుకు, సకాలంలో సమస్యను పరిష్కరించుకుని, మళ్లీ తమకు ఇష్టమైన ఆహారాన్ని ఆస్వాదించేందుకు సహాయపడింది- మొత్తం మీద వారి జీవన నాణ్యతను మెరుగుపరచింది. కిష్లే సేథ్, కేటగిరీ లీడ్- ఓరల్ హెల్త్, (హాలియన్) ఇండియా సబ్ కాంటినెంట్ మాట్లాడుతూ, " సెన్సోడైన్‌లో, ప్రజలు తమ నోటి ఆరోగ్యం వైపు మొదటి అడుగు వేయమని ప్రోత్సహించడమే మా లక్ష్యం. మహా కుంభ్-2025లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను నెలకొల్పడం కేవలం సంఖ్యలు మాత్రమే కాదు- ఇది వేలాది మంది వ్యక్తులను చేరుకోవడం, అవగాహన పెంచడం, నిత్యం మెరుగైన నోటి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా మనం సృష్టించాలనుకుంటున్న ప్రభావానికి సంబంధించిన అని మేము భావిస్తున్నాము. వరల్డ్ ఓరల్ హెల్త్ పేరిట నెల మొత్తం దీనికి సంబంధించిన అవగాహన కల్పించడం, ఉచిత డిజిటల్ దంత పరీక్షలు చేయడం ద్వారా మేము ఈ ప్రయత్నాన్ని ముందుకు తీసుకెళు_న్నాము. ఈ నిరంతర ప్రయత్నాల ద్వారా, (సెన్సోడైన్) భారతదేశంలో ఓరల్ హెల్త్ పరిస్థితులను ఉన్నతీకరిస్తూనే ఉంది. నోటి సంరక్షణకు సంబంధించిన ఎడ్యుకేషన్, అవగాహన మరియు చికిత్సను అందరికీ మరింత అందుబాటులోకి తెస్తుంది" అని వివరించారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ గౌరవ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అశోక్ ధోబ్లే మాట్లాడుతూ, "భారతదేశంలో నోటి ఆరోగ్య అవగాహనను పెంచడానికి చేస్తున్న ఈ ప్రయత్నంలో %ూవఅంశీఎఎవ% (సెన్సోడైన్)తో భాగస్వామ్యం కుదుర్చుకోవడం మాకు గర్వకారణం. ఇండియన్ డెంటల్ అసోసియేషన్‌లో ముందస్తుగా దంత సంరక్షణను ప్రోత్సహించడంలో మేము ఎల్లప్పుడూ ముందంజలో ఉన్నాము. ఈ ప్రయత్నం ఓరల్ హెల్త్‌ను మార్చడంలో ఎడ్యుకేషన్, అందుబాటు శక్తిని ప్రదర్శించే ఒక ఉదాహరణ. ఈ ప్రయత్నం మెరుగైన నోటి ఆరోగ్యం వైపు వ్యక్తులు మొదటి అడుగు వేయడానికి శక్తినివ్వడమే కాకుండా, ముందస్తుగా గుర్తించడం, చికిత్స పొందవలసిన ప్రాముఖ్యతను కూడా హైలైట్ చేస్తుంది" అని తెలిపారు. మహా కుంభ్‌లో స్క్రీనింగ్‌లను దాదాపు 200ం ప్రమోటర్ల అంకితభావంతో కూడిన బృందం, ఎ డెంటల్ ఫ్రెండ్ మరియు స్మైలో సహకారంతో మొబైల్ టెక్నాలజీని ఉపయోగించుకుంది. ఈ ప్రక్రియను పర్యవేక్షించడానికి మరియు ప్రశ్నలను పరిష్కరించడానికి 30 మందికి పైగా ఐడీఏ -లో సభ్యత్వం ఉన్న డెంటిస్టులు హాజరయ్యారు. దీనితో ఇది సజావుగా, విశ్వసనీయ అనుభవాన్ని అందించింది. మార్చి 20న ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సమీపిస్తుండటంతో,(సెన్సోడైన్ తన ప్రయత్నంలో భాగంగా అవగాహన, సాంకేతికత మరియు అందుబాటను ఏకీకృతం చేస్తూ ఒక పెద్ద ఉద్యమానికి వేదికను ఏర్పాటు చేస్తోంది. రికార్డు స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయంపై ఆధారపడి, సెన్సోడైన్ ఇప్పుడు ఉచిత డిజిటల్ దంత పరీక్షలను ప్రజలకు విస్తరిస్తోంది. ఎక్కువ మంది ప్రజలు తమ నోటి ఆరోగ్యాన్ని సౌకర్యవంతంగా అంచనా వేయగలరని నిర్ధారిస్తుంది. మీ నోటి ఆరోగ్యాన్ని పరీక్షించుకునేందుకు ఇక్కడ QR కోడ్‌ను స్కాన్ చేయండిలి. రాబోయే రోజుల్లో, Sensodyne (సెన్సోడైన్) డిజిటల్ క్యాంపెయిన్, ఇన్ఫ్లుయెన్సర్ సహకారాలు, స్వాటిపై ఇంటిగ్రేషన్‌లు మరియు టీవీ, రేడియో మరియు ప్రింట్‌లో కవరేజీని కలిగి ఉన్న సమగ్ర మల్టీమీడియా వ్యూహాన్ని సక్రియం చేస్తుంది. తద్వారా ఎక్కువ మంది భారతీయులు తమ నోటి ఆరోగ్యం కోసం 'మొదటి అడుగు వేయండి' అని ప్రోత్సాహాన్ని అందిస్తుంది. నోటి ఆరోగ్య సంరక్షణకు మెరుగైన అందుబాటును తీసుకువచ్చేందుకు బ్రాండ్ డెంటల్ వ్యాన్‌లను ప్రారంభించడంతో పాటు దేశవ్యాప్తంగా కార్పొరేట్ హెల్త్ క్యాంపులను నిర్వహిస్తోంది.

## సాయి రోనక్ నటించిన, కాలాన్ని మార్చే తెలుగు సైన్స్ ఫిక్షన్ రొమాన్స్ 'రివైండ్', మార్చి 7న లయన్స్‌గేట్ ప్లేలో ప్రసారం కానుంది



**న్యూఢిల్లీ-నవభూమి:**కాలం ఎవరి కోసం వేచి ఉండదు. లేదా అలా వేచి ఉండేలా చేస్తుందా? మార్చి 7న లయన్స్‌గేట్ ప్లేలో ప్రత్యేకంగా తెలుగు, హిందీ రెండింటిలోనూ ప్రసారం కానున్న, ఉత్కంఠ రేకెత్తించే తెలుగు సైన్స్ ఫిక్షన్ రొమాన్స్ 'రివైండ్'తో ప్రేమ, కోల్పోవడం, రెండవ అవకాశాలతో మరపురాని చక్కని భావోద్వేగాల ప్రయాణాన్ని ఆస్వాదించేందుకు సిద్ధంగా ఉండండి. క్రాస్‌వైర్ క్రియేషన్స్ నిర్మించిన కళ్యాణ్ చక్రవర్తి దర్శకత్వం వహించిన, సాయి రోనక్ మరియు అమృత చౌదరి నటించిన ఈ మనస్సును కదిలించే టైమ్ ట్రావెల్ అడ్వెంచర్ మనలో చాలా మంది ఆశ్చర్యపోయే ప్రశ్నను అన్వేషిస్తుంది: భవిష్యత్తును పరిష్కరించేందుకు మీరు నిజంగా గతాన్ని మార్చగలరా?. ఈ ఆధునిక ప్రేమకథ కార్తీక్ (సాయి రోనక్) అనే యువ సాఫ్ట్‌వేర్ డెవలపర్, శాంతి (అమృత చౌదరి)తో మొదటి చూపులోనే ప్రేమలో పడతాడు. చివరకు ఆమెను ఆకట్టుకుని, ఆమెతో ప్రేమలో పడేందుకు సిద్ధమైనప్పుడు, పరిస్థితులు ఒక్కసారిగా మలుపు తిరుగుతాయి. ఆమెను విధి బలి తీసుకుంటుంది. తమ కథను తిరిగి రాయాలని నిశ్చయించుకున్న కార్తీక్, ఒక కొత్త టెక్నాలజీని కనుగొంటాడు. అది వాస్తవాన్ని మార్చేందుకు అనుమతించే టైమ్ మెషిన్. తమ విధిని అతను మార్చగలడా అనే ఉత్కంఠతో, ఊహించని మలుపులు, గతంలో ఎక్కడా లేని ప్రేమకథతో, రివైండ్ మిమ్మల్ని మొదటి నుంచి చివరి వరకు మీరు ఎక్కడా మిస్ కాకుండా చూసేలా కట్టిపడేస్తుంది. సినిమా, అందులోని తన పాత్ర గురించి సాయి రోనక్ మాట్లాడుతూ, "రివైండ్ నేను ఇంతకు ముందు చేసిన దానికన్నా భిన్నంగా ఉంటుంది. ఇది కేవలం థ్రిల్లర్ మాత్రమే కాదు, ప్రతి మలుపులోనూ మిమ్మల్ని లోతుగా ఆలోచించేలా చేసే పజిల్. గతం, వర్తమానం, సరైనది మరియు తప్పుల మధ్య నిరంతరం నలిగిపోయే పాత్రను పోషించడం ఒక తీవ్రమైన అనుభవం. నేను ఇంతకు ముందు రొమాంటిక్ డ్రామాలు, ఫీల్-గుడ్ ఎంటర్‌టైనర్‌లు చేసాను. కానీ, ఈ పాత్ర నన్ను పూర్తిగా భిన్నమైన ప్రదేశంలోకి, మరింత లోతుగా, సంక్లిష్టంగా మరియు భావోద్వేగంతో నింపింది" అని వివరించారు. డిజిటల్ విడుదల గురించి మాట్లాడుతూ, "ఈ చిత్రం మిమ్మల్ని ప్రశ్నించేలా చేస్తుంది: మీరు వెనక్కి వెళ్లి ఏదైనా మార్చగలిగితే, ప్రమాదాలు ఊహించలేనంతగా ఉన్నప్పటికీ... మీరు ముందుకు వెళతారా? అయితే, తన హృదయంలో, రివైండ్ ప్రేమ, విముక్తి మరియు మనకు నిజంగా రెండవ అవకాశం లభిస్తుందా అనే దాని గురించి ఆలోచించవలసి ఉంటుంది. లయన్స్‌గేట్ ప్లేలో ప్రేక్షకులు ఈ ఉత్తేజకరమైన ప్రయాణాన్ని ఎలా ఆస్వాదించారో చూడాలని ఉత్కంఠగా వేచి చూస్తున్నాను" అని తెలిపారు. అద్భుతమైన షోలు, ఉత్కంఠభరితమైన విజువల్స్, టైమ్ ట్రావెల్ పై కొత్త టేక్‌తో పాటు, ఈ చిత్రంలో జావేద్ అలీ పాడిన "లవ్ యు...నానా", కార్తీక్ రాసిన "లవ్ ఎట్ ఫస్ట్ సైట్" వంటి అద్భుతమైన ట్రాక్‌లు కూడా ఉన్నాయి. లయన్స్‌గేట్ ప్లే ఇటీవల సాయి ధన్షిక నటించిన దక్షిణ సినిమాను విడుదల చేసింది, దక్షిణాది నుంచి రిఫ్రెషింగ్ టేస్ట్‌కు అనుగుణంగా నేనే నా (రెజీనా కాసాండ్రా మరియు అక్షర గౌడ నటించారు), శబరి (వరలక్ష్మి శరత్‌కుమార్, మైమ్ గోపి మరియు గణేష్ వెంకట్రామన్), విరాజి (వరుణ్ సందేశ్ మరియు ప్రమోదిని), సత్యభామ (కాజల్ అగర్వాల్, నవీన్ చంద్ర మరియు ప్రకాష్ రాజ్), మరియు అధర్వ (కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి మరియు అరవింద్ కృష్ణ) తదితర ఉత్తేజకరమైన తెలుగు సినిమాలు అందుబాటులో ఉంటాయి.

### ఫ్లిప్‌కార్ట్ బిగ్ సేవింగ్ డేస్ సేల్ వచ్చేసింది..


# ఐఫోన్లపై బంపరాఫర్.. రూ. 59 వేలకే..!

**న్యూఢిల్లీ-నవభూమి:** కామర్స్ దిగ్గజ సంస్థలైన ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, మీషో, మింత్రా వంటివి కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ప్రత్యేక సేల్స్ నిర్వహిస్తుంటాయి. ఇక దీని కింద మంచి మంచి ఆఫర్లను ప్రకటిస్తుంటాయి. ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్ బిగ్ సేవింగ్ డేస్ సేల్ తీసుకొచ్చింది. దీంట్లో భాగంగా మొబైల్స్‌పై అందిస్తున్న ఆఫర్లు చూద్దాం. ఐఫోన్లపై మంచి డిస్కౌంట్లు అందుబాటులో ఉన్నాయి. దేశంలోని దిగ్గజ ఇ-కామర్స్ సంస్థల్లో ఒకటైన ఫ్లిప్‌కార్ట్.. బిగ్ సేవింగ్ డేస్ సేల్ లాంఛ్ చేసింది. ఈ రోజు నుంచే అంటే మార్చి 7 నుంచి ప్రారంభం కాగా.. సేల్ మార్చి 13 వరకు అందుబాటులో ఉండనుంది. ఈ సేల్‌లో భాగంగా.. స్మార్ట్ ఫోన్లపై పెద్ద మొత్తంలో ఆఫర్లు అందిస్తుంది. ముఖ్యంగా ఎక్కువ మంది అమితంగా ఇష్టపడే ఐఫోన్ 16 ప్రో, ఐఫోన్ 16 సహా ఐఫోన్ 13, ఐఫోన్ 16%జు%, శాంసంగ్ గెలాక్సీ ఎస్24 వంటి స్మార్ట్ ఫోన్లు కూడా ఉన్నాయి. రెగ్యులర్ ధరల కంటే ఆఫర్‌లో గిట్టుబాటు ధరల్లోనే ఇవి లభ్యం కానున్నాయి. సాధారణంగానే ఫ్లాట్ డిస్కౌంట్లతో పాటుగా.. ఇతర కార్డులతో పేమెంట్ చేసినట్లయితే అదనపు డిస్కౌంట్లు వంటివి అందిస్తోంది. ఇప్పుడు బిగ్ సేవింగ్ డేస్ సేల్‌లో భాగంగా ఐఫోన్ 16.. రూ. 59,999 కే లభించనుంది. అంటే అంతర్జాతీయ టెక్ దిగ్గజం యాపిల్.. తన ఐఫోన్ 16ను రూ. 79,900 తో మార్కెట్లోకి విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దీనిపైన రూ. 10,901 ఫ్లాట్ డిస్కౌంట్ అందిస్తుంది. దీంతో ఈ మొబైల్ ధర ఇప్పుడు రూ. 68,999 కి వస్తుంది. ఇంకా ఫ్లిప్‌కార్ట్



సేల్‌లో భాగంగా ఇతర డిస్కౌంట్లు ఉన్నాయి. ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో భాగంగా.. HDFC బ్యాంకు ద్వారా రూ. 4000, ఎక్స్చేంజ్ బోనస్ కింద రూ. 5 వేల మేర రాయితీ పొందొచ్చు. ఇలా మొత్తం కలిపి ఐఫోన్ 16ను రూ. 59,999 కే కొనుగోలు చేసేందుకు వీలుంటుంది. ఇంకా ఐఫోన్ 16 ప్లస్‌ను రూ. 69,999 కి, ఐఫోన్ 16 %ూతీశీ% ను రూ. 1,03,900 కు విక్రయిస్తుంది. ఐఫోన్ 16E రూ. 55,900బీ ఐఫోన్ 15 రూ. 58,999, ఐఫోన్ 13 రూ. 40,999 కే కొనుగోలు చేసేందుకు వీలుంటుంది. ఐఫోన్లతో పాటుగా ఇతర శాంసంగ్ గెలాక్సీ సిరీస్‌లపైనా ఫ్లిప్‌కార్ట్ ఈ సేల్‌లో భాగంగా పెద్ద ఎత్తున డిస్కౌంట్లు ఇస్తుంది. గెలాక్సీ %S%24 రూ. 52,999, గెలాక్సీ S24 ప్లస్ రూ. 54,999కి కొనుగోలు చేయొచ్చు. శాంసంగ్ గెలాక్సీ %s%25 రూ. 73,999 కే వస్తుంది. ఇటీవల మార్కెట్లోకి తీసుకొచ్చిన శాంసంగ్ ఫోల్డబుల్ ఫోన్‌పైనా రాయితీ ప్రకటించింది. గెలాక్సీ Z ఫోల్డ్6 లాంఛ్ చేసినప్పటి ధర రూ. 1,64,999 కాగా.. సేల్‌లో ఇది రూ. 1,49,999 కే వస్తుంది. నథింగ్ ఫోన్లలో కూడా డిస్కౌంట్లు ప్రకటించింది. నథింగ్ 2ఏ రూ. 19,999బీ నథింగ్ 2ఏ ప్లస్ రూ. 25,499 కి కొనొచ్చు. మోటోరొలా ఎడ్జ్ 50 రూ. 20,999బీ మోటోరొలా జీ85 రూ. 15,999బీ పోకో ఎక్స్6 ప్రో రూ. 19,999 కే లభిస్తుంది.

## ఈ రైల్వే స్టేషన్లలో కూడా స్విగ్గీ ఫుడ్ డెలివరీ సేవలు..




**న్యూఢిల్లీ-నవభూమి:**దేశంలో ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ ఒప్పందం చేసుకుంది. ఈ క్రమంలో దేశంలోని 20 రాష్ట్రాల్లోని 100 రైల్వే స్టేషన్లలో ఫుడ్ డెలివరీ సేవలను అందించనున్నట్లు తెలిపింది. ఈ కొత్త సేవల ద్వారా ప్రయాణీకులు వారి రైలు సీట్లలోనే కూర్చుని ఫుడ్ ఎంపికలను పొందవచ్చని తెలిపింది. రైలు ప్రయాణికులు దేశవ్యాప్తంగా 60,000 బ్రాండ్‌ల నుంచి 35ం వంటకాలతోపాటు 7 మిలియన్లకు పైగా మెనూ ఐటెమ్‌లను ఎంచుకోవచ్చని స్విగ్గీ వెల్లడించింది. ఈ క్రమంలో ప్రయాణికులకు భోజనాలను అందించడం ద్వారా తన సేవల సౌలభ్యాన్ని మరింత పెంచుకోవడానికి అవకాశం ఉందని చెప్పింది. స్విగ్గీ సీటుకు హోమ్ డెలివరీ లేదా పూర్తి వాపసు సౌకర్యాలను కూడా అందిస్తుంది. ఇందులో వినియోగదారులు తమకు నచ్చిన స్టేషన్‌లో ముందుగా ఆహారాన్ని ఆర్డర్ చేసుకోవచ్చు. ఆ క్రమంలో వినియోగదారులు స్విగ్గీ యాప్‌లో "రైలు" అని శోధించి, తమ రైలు %ూచీ=%ను నమోదు చేయాలి. తద్వారా ఆహారం డెలివరీ చేయగల వారి ప్రయాణ ప్రణాళికలోని అన్ని స్టేషన్‌లను యాక్సెస్ చేసుకోవచ్చు. ఈ సేవతో రైలు ప్రయాణీకులకు ఇబ్బంది లేని భోజన సదుపాయం అందించనున్నట్లు చెప్పారు. రైలులో ఆహారం ఆర్డర్‌ల కోసం అందుకు సంబంధించిన వివరాలను కూడా స్విగ్గీ విడుదల చేసింది. ఈ క్రమంలో ప్రతి భోజనంతో పాటు ఒక చెంచా, ఫోర్క్, టిష్యూ పేపర్‌ను పర్యావరణమైన అనుకూలమైన పద్ధతిలో చక్కగా ప్యాక్ చేసి ఇవ్వబడుతుందని చెప్పారు. మార్చి 2024 నుంచి ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ తో కలిసి రైలులో ఆహారాన్ని డెలివరీ చేయడానికి స్విగ్గీ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ప్రస్తుతం రైలు ప్రయాణాలు భారతదేశ సంస్కృతిలో అంతర్భాగంగా మారాయని స్విగ్గీ ఫుడ్ మార్కెట్‌ప్లేస్ వైస్ ప్రెసిడెంట్ దీపక్ మాలూ అన్నారు. ఈ అనుభవంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. రైళ్లలో స్విగ్గీ ఫుడ్‌ను 100 స్టేషన్లకు విస్తరించడం వల్ల ప్రయాణీకులకు ఫుడ్ విషయంలో మరింత సౌలభ్యం లభిస్తుందన్నారు. దీంతో దేశవ్యాప్తంగా విభిన్న రకాల భోజనాలను పొందే అవకాశం లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ క్రమంలో స్విగ్గీ ఇప్పటికే కేవలం 60 సెకన్ల హాల్ట్‌తోనే రైళ్లలో 35,000 ఆర్డర్‌లను డెలివరీ చేసినట్లు చెప్పారు. ఒకే ట్రిప్‌లో దాదాపు 54,000 మంది ప్రయాణికులు అనేక రకాల భోజనాలను ఆర్డర్ చేశారని వెల్లడించింది. విజయవాడ జంక్షన్ నుంచి గత ఏడాదిలో అత్యధిక సంఖ్యలో ఆర్డర్‌లు నమోదు కాగా, ఆ తర్వాత నెల్లూరు, సికింద్రాబాద్ జంక్షన్, కాట్పాడి జంక్షన్ నుంచి వచ్చాయన్నారు. ముఖ్యంగా కళ్యాణ్ జంక్షన్‌లో అతిపెద్ద ఆర్డర్ వెలుగులోకి వచ్చింది. 41 బర్గర్‌లతో పాటు 40 ఫ్రైస్‌తో కూడిన భోజనం ఆర్డర్ చేశారని స్విగ్గీ తెలిపింది. క్రమంగా ప్రయాణికుల అభిరుచి మారుతున్న నేపథ్యంలో డెలివరీల సంఖ్య కూడా పెరుగుతుందని స్విగ్గీ చెప్పుకొచ్చింది.

## మళ్లీ పెరిగిన పసిడి ధరలు.. వినియోగదారులకు షాక్

**న్యూఢిల్లీ-నవభూమి:** పసిడి ప్రియులకు షాక్. బంగారం ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. 10 గ్రాముల 24 క్యారెట్ బంగారం ధర నిన్నటితో పోలిస్తే స్వల్పంగా పెరిగి రూ.86,380కి చేరుకుంది. కిలో వెండి ధర కూడా పెరిగి రూ.98,340కు చేరుకుంది. ఈ పరిస్థితి పసిడిపై పెట్టుబడి పెట్టాలనుకుంటున్న వారు, శుభకార్యాలకు బంగారం కొనాలనుకుంటున్న వారికి ఇబ్బంది కరంగా మారింది. అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితుల కారణంగా బంగారానికి డిమాండ్ పెరుగుతోందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

దేశంలోని ప్రధాన నగరాల్లో పసిడి ధరలు (24కే, 22కే)

న్యూఢిల్లీ: రూ.86,080బీ రూ.78,907
ముంబై: రూ.86,230బీ రూ.79,044
కోల్‌కతా: రూ.86,110బీ రూ.78,934
చెన్నై: రూ.86,480బీ రూ.79,273
బెంగళూరు: రూ.86,300బీ రూ.79,108
హైదరాబాద్: రూ.86,360బీ రూ.79,163
అహ్మదాబాద్: రూ.86,340బీ రూ.79,145

## అప్పుడు ఆ సినిమాలో హీరోయిన్‌లా ఫీలయ్యా : ఢిల్లీ సీఎం



**న్యూఢిల్లీ-నవభూమి:** చట్టసభల్లో ఏమాత్రం అనుభవం లేకపోయినా, ఎమ్మెల్యేగా ఎన్నికైన మొదటి దఫాలోనే అత్యున్నతమైన సీఎం పదవి దక్కడం ఎలా ఉందనే ప్రశ్నను శుక్రవారం ఢిల్లీ సీఎం రేఖా గుప్తా ఎదుర్కొన్నారు. ఓ జాతీయ మీడియా సంస్థ ప్రతినిధి ఆమెకు ఈ ప్రశ్న వేశారు. అందుకు ఆమె తనదైన స్టైల్‌లో సమాధానం ఇచ్చారు. అత్యున్నత స్థాయి పదవి దక్కినప్పుడు తాను బాలీవుడ్ సినిమా 'నాయక్' లోని హీరోయిన్‌లా ఫీలయ్యానని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా రేఖా గుప్తా ఉర్దూ కవయిత్రి రహత్ ఇందోరి రాసిన 'కవిత' ను ప్రస్తావించారు. ఆ కవిత నుంచి 'నేను కొమ్మల నుంచి రాలిపోయే ఆకుల్లో ఒక ఆకును కాను. ఎవరైనా ఆ తుఫానుకు చెప్పండి తనను తన అదుపులో ఉండమని' అనే వ్యాఖ్యాన్ని గుర్తుచేశారు. అదేవిధంగా ఢిల్లీకి సీఎం కావాలనేది తన కల కాదని, తన పని తాను చేసుకుంటూ పోయానని చెప్పారు. ఈ పదవి తనకు లాటరీలా వచ్చింది కాదని, మహిళలపై గౌరవంతో తనకు ఈ పదవి కట్టబెట్టారని రేఖా గుప్తా అన్నారు. అందుకు ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షాలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో రేఖా గుప్తా తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. శాలిమార్ బాగ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆమె విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకుగాను 48 స్థానాల్లో గెలిచిన బీజేపీ అధికారంలోకి వచ్చింది. దాంతో బీజేపీ హైకమాండ్ చట్టసభల్లో ఏమాత్రం అనుభవం లేని రేఖా గుప్తాను ముఖ్యమంత్రిగా నియమించింది.

## ఘోర రోడ్డు ప్రమాదం.. బస్సు-లారీ ఢీ.. ఏడుగురి దుర్మరణం, 25మందికి గాయాలు



**చెన్నై- నవభూమి:** తమిళనాడులోని తిరుత్తని దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బస్సు-లారీ ఢీకొవడంతో ఏడుగురు ప్రయాణికులు దుర్మరణం పాలయ్యారు. ఈ ప్రమాదంలో 25 మందికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డవాళ్లను ఆస్పత్రికి తరలించారు. తిరువళ్లూరు జిల్లాలోని తిరుత్తణి సమీపంలోని కోలింగర్ రాష్ట్ర రహదారిపై బస్సు, టిప్పర్ లారీ ఎదురెదురుగా ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఏడు మంది మరణించినట్లు సమాచారం. మరో 25 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే తిరుత్తణి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ విడుదలై సంచలనం రేపుతోంది. సీసీటీవీ ఫుటేజీలో, ఎదురుగా వస్తున్న లారీ పెట్రోల్ బంక్ దగ్గరకు వస్తున్న బస్సును ఢీకొట్టింది. బస్సు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులతో కలిసి సహాయకచర్యలు చేపట్టారు. దేశంలో రోడ్డు ప్రమాదాలు నానాటికీ పెరుగుతున్నాయి. దీని కారణంగా చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన ఆంక్షలు విధిస్తున్నాయి. అయినప్పటికీ, ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. తిరువళ్లూరు జిల్లాలోని తిరుత్తణిలో అలాంటి ఒక ఘోర ప్రమాదం జరిగింది. వారిలో ఏడుగురు అక్కడికక్కడే మరణించారు. 25 మందికి పైగా గాయపడినట్లు కూడా సమాచారం.

## బాలికా విద్యపై సభలో చర్చ.. సహనం కోల్పోయిన సీఎం నితీశ్ కుమార్



**పాట్నా-నవభూమి:** బాలికా విద్యపై సభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా బీహార్ సీఎం నితీశ్ కుమార్ సహనం కోల్పోయారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ ఆర్జేడీపై మండి పడ్డారు. మీ పార్టీ ఏమీ చేయలేదని అన్నారు. అలాగే లాలూ ప్రసాద్ యాదవ్ తన భార్య రబ్రీ దేవిని సీఎం చేయడాన్ని ఎద్దేవా చేశారు. శుక్రవారం బీహార్ శాసన మండలిలో బాలికా విద్యపై చర్చ జరిగింది. తన ప్రాంతంలో బాలికల కోసం తగినని స్కూల్స్ లేవని ఆర్జేడీ ఎమ్మెల్సీ ఊర్మిళా ఠాకూర్ తెలిపారు. దీంతో విద్య కోసం కిలోమీటర్ల దూరంలోని స్కూల్స్‌కు వెళ్లేందుకు బాలికలు ఇబ్బందిపడుతున్నట్లు ఆమె చెప్పారు. కాగా, విద్యా శాఖ మంత్రి సునీల్ కుమార్ ఇచ్చిన సమాధానంపై ఎమ్మెల్సీ ఊర్మిళా ఠాకూర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తన బెగుసరాయ్ జిల్లాలో పరిస్థితిని ఆమె వివరించారు. దీంతో సీఎం నితీశ్ కుమార్ అసహనం వ్యక్తం చేశారు. 'బాలికల విద్య కోసం మేం ఏం చేశామో మీకు తెలుసా? మేం అధికారంలోకి వచ్చే వరకు బీహార్‌లో గ్రామీణ బాలికలు చాలా అరుదుగా స్కూల్స్‌కు వెళ్లేవారు' అని అన్నారు. మరోవైపు సీఎం నితీశ్ కుమార్ వ్యాఖ్యలను ఆర్జేడీ ఎమ్మెల్సీ ఊర్మిళా ఠాకూర్ ఖండించారు. 'సార్ దయచేసి అలా అనకండి. నేను కూడా ఒక గ్రామం నుంచి వచ్చా. నేను పాత తరానికి చెందినదానిని. అయినప్పటికీ నా పాఠశాల విద్యను పూర్తి చేశా' అని అన్నారు. ఇంతలో మరో ఆర్జేడీ ఎమ్మెల్సీ మున్నీ దేవి రాజక్ తన సీటు నుంచి పైకి లేచారు. 'ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు మాకు ఉంది. దానికి సమాధానం చెప్పడం మీ పని' అని అన్నారు. దీంతో మున్నీ దేవిని సముదాయించేందుకు ఊర్మిళా ఠాకూర్ ప్రయత్నించారు. కాగా, సీఎం నితీశ్ కుమార్ పూర్తిగా సహనం కోల్పోయారు. తన సీటు నుంచి లేచిన ఆయన ప్రతిపక్షంపై విరుచుకుపడ్డారు. 'మహిళల కోసం మేం ఏమి చేశామో మీకు తెలియదు. మీరు మహిళలు కావచ్చు. కానీ మీ సహకారం ఏమిటి?' అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మండలిలో ప్రతిపక్ష నాయకురాలైన రబ్రీ దేవిపై మాటల దాడి చేశారు. ఆమె భర్త (లాలూ ప్రసాద్ యాదవ్) మునిగిపోతున్నప్పుడు తన భార్యను సీఎం చేశారు. మీ పార్టీ (ఆర్జేడీ) ఏమీ చేయలేదు. మీకు ఏమీ తెలియదు. మహిళల కోసం ఏమి చేసినా, అది నేనే చేశా. ఇప్పుడు మహిళలకు ఎలాంటి సమస్యలు లేవు' అని అన్నారు. దీంతో మండలిలో గందరగోళం చెలరేగడంతో సీఎం నితీశ్ కుమార్ బయటకు వెళ్లిపోయారు.

## అధిక రద్దీ.. కదులుతున్న ట్రైన్ నుంచి పట్టాలపై పడిపోయిన మహిళ



**ముంబై-నవభూమి:** మహారాష్ట్రలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. రద్దీగా ఉండే లోకల్ ట్రైన్ ంచి పడి ఓ మహిళ తీవ్ర గాయాలపాలైంది. ఈ ఘటన బద్లాపూర్ రైల్వే స్టేషన్‌లో శుక్రవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కల్పన జెడియా అనే మహిళ బద్లాపూర్ రైల్వే స్టేషన్‌లో ఇవాళ ఉదయం కర్జాత్-ముంబై లోకల్ ట్రైన్ ఎక్కేందుకు ప్రయత్నించింది. అయితే ఉదయం పీక్స్ టైమ్ కావడంతో రద్దీ అధికంగా ఉంది. కాలు పెట్టేకి కూడా స్థలం లేదు. ఎలాగోలా ట్రైన్ ఎక్కిన కల్పన.. జనం ఒత్తిడికి పట్టుకోల్పోయింది. రైలు స్టేషన్ నుంచి బయల్దేరుతుండగా.. ఒక్కసారిగా పట్టాలపై పడిపోయింది. ఈ ఘటనలో ఆమె తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన స్థానికులు, అధికారులు ఆమెను చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. కాగా, బద్లాపూర్ నుంచి ప్రయాణించే ప్రయాణికులు నిత్యం ఇదే సమస్యలు ఎదుర్కొంటున్నట్లు స్థానికులు చెబుతున్నారు. కర్జాత్ నుంచి బయల్దేరిన రైలు బద్లాపూర్‌కు చేరుకునే సరికే కిక్కిరిపోతుందని.. ఈ రైలు తర్వాత అరగంట వరకూ మరో రైలు లేకపోవడంతో అతి కష్టంమీద తలుపులకు అతుక్కునే వెళ్లాల్సి వస్తోందన్నారు. ఆఫీసులకు, కళాశాలలకు వెళ్లే సమయం కావడంతో ఆ రైల్లో రద్దీ అధికంగా ఉంటోందని పేర్కొంటున్నారు. ఈ క్రమంలో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోయారు. దీనివల్ల ప్రయాణం ప్రమాదకరంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భద్రతను మెరుగుపరిచేందుకు, రద్దీ నియంత్రణకు రైల్వే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సినీప్రియులకు గుడ్‌న్యూస్.. ఇకపై అన్ని థియేటర్లలోనూ రూ.200కే సినిమా టికెట్లు!




**బెంగళూరు-నవభూమి:** కర్ణాటక ప్రభుత్వం సినీ ప్రియులకు శుభవార్త చెప్పింది. నోట్లో చెక్కర పోయకుండానే.. అంతకు మించిన తీపి వార్త చెవిన వేసి తెగ మురిపిస్తోంది. ముఖ్యంగా రాష్ట్రంలోని అన్ని థేయటర్లలో సినిమా టికెట్ల ధరలను 200 రూపాయలకే పరిమితం చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని నేరుగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్యే అసెంబ్లీ వేదికగా తెలిపారు. దీంతో సినీ ప్రియులు అంతా తెగ సంబుర పడిపోతున్నారు. ఇకపై 200 రూపాయలతోనే మల్టీప్లెక్సుల్లోనూ సినిమా చూసేయొచ్చని మురిసిపోతున్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య శుక్రవారం రోజు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. దీని అంచనా వ్యయం రూ.4,08,647 కోట్లు. అయితే ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారిస్తూనే మౌలిక సదుపాయాల అభివృద్ధి, వినోదం, మైనార్టీ సంక్షేమం, మహిళా సాధికారత వంటి బలమైన ప్రాధాన్యతల గురించి ఈ బడ్జెట్‌లో కీలకంగా ప్రస్తావించారు. ముఖ్యంగా సినిమా టిక్కెట్ల ధరలను రాష్ట్ర వ్యాప్తంగా ఓకే ధరకు నిర్ణయించడం వంటి షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని సింగిల్ స్క్రీన్ థియేటర్లు, అన్ని మల్టీప్లెక్సుల్లోనూ సినిమా టికెట్ ధరను కేవలం 200 రూపాయలకే పరిమితం చేస్తున్నట్లు సీఎం సిద్ధరామయ్య ప్రకటించారు. మల్టీప్లెక్స్ సినిమా టికెట్ల ధరల పెరుగుతుండడంతో.. తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం అవుతుందని, ఆ సమస్యను పరిష్కరించేందుకే తాము ఈ నిర్ణయ తీసుకున్నట్లు వివరించారు. ముఖ్యంగా మల్టీప్లెక్సులో సినిమా టికెట్ రూ.500 నుంచి రూ.1000 వరకు ఉందని చెప్పారు. ఈ టికెట్ల ధరను 200 రూపాయలకు పరిమితం చేయడం వల్ల సామాన్యులకు కూడా సినిమా అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదంతా ఇలా ఉండగా కన్నడ చిత్ర పరిశ్రమను మరింత ప్రోత్సహించడానికి ప్రాంతీయ భాషలో రాష్ట్ర మద్దతుగల ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ను కూడా ప్రారంభించాలని కర్ణాటక సర్కారు చూస్తోందట. అలాగే మైసూరులో 150 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాల ఫిల్మ్ సిటీ కోసం భూమిని కేటాయించినట్లు సమాచారం. అయితే దీన్ని ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం నమూనాలో 500 కోట్ల రూపాయల అంచనా పెట్టుబడితో అభివృద్ధి

# బంగారం స్మగ్లింగ్ కేసు

## నటి రన్యా రావు తొలి స్టేట్‌మెంట్‌లో సంచలన విషయాలు




**న్యూఢిల్లీ-నవభూమి:** మొత్తం 14 కిలోలకు పైగా బంగారాన్ని అక్రమంగా తరలిస్తూ బెంగళూరు విమానాశ్రయంలో నటి రన్యా రావు సోమవారం పట్టుబడిన విషయం తెలిసిందే. తానను డీజీపీ కూతురినని చెప్పడంతో పోలీసులు షాక్ అయ్యారు. అయితే రన్యా రావుకు కర్ణాటక డీజీపీ రామచంద్రా రావు సొంత సవతి తండ్రి అని తర్వాత తెలిసింది. అటు, ఈ కేసు విచారణను కూడా పోలీసులు వేగవంతం చేశారు. ప్రస్తుతం ఆమె జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ఆమె కీలక సమాచారం వెల్లడించారు.

బంగారం స్మగ్గింగ్ చేస్తూ ఇటీవల బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో కన్నడ నటి రన్యా రావు అడ్డంగా దొరికిన విషయం తెలిసిందే. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారుల కస్టడీలో ఉన్న ఆమె తాను 17 బంగారు కడ్డీలను అక్రమంగా తీసుకొచ్చినట్టు అంగీకరించింది. అంతేకాదు, దుబాయ్, మధ్య ఆసియా, పశ్చిమ దేశాలు సహా తన అంతర్జాతీయ పర్యటన వివరాలను కూడా ఆమె వెల్లడించింది. 'నేను ఐరోపా, అమెరికా, మధ్య ఆసియా దేశాలతో పాటు దుబాయ్, సౌదీ అరేబియా పర్యటనలకు వెళ్లా... నాకు తగినంత విశ్రాంతి లేకపోవడంతో ప్రస్తుతం అలసిపోయిన పరిస్థితిలో ఉన్నాను' అని రన్యా రావు ఇచ్చిన స్టేట్‌మెంట్ మీడియాకు లీకయ్యింది. ఏడాది కాలంలో ఆమె మొత్తం 27 సార్లు దుబాయ్‌కు వెళ్లొచ్చినట్టు గుర్తించారు.

డీఆర్ఐ అధికారులకు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో తన కుటుంబ వివరాలను కూడా నటి వెల్లడించారు. తన తండ్రి కేఎస్ హెగ్డేష్ రియల్ ఎస్టేట్ వ్యాపారి అని, తన భర్త పేరు జతిన్ హుక్కేరి అని.. ఆయన ఆర్కిటెక్చర్ అని తెలిపింది. కర్ణాటక రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డీజీపీ, సీనియర్ ఐపీఎస్ రామచంద్రరావు ఆమెకు సవతి తండ్రి. రన్యా రావు తల్లి అతడికి రెండో భార్య. మొదటి భర్త హెగ్డేష్ ద్వారా పుట్టిన ఇద్దరు కుమార్తెలలో రన్యా ఒకరు. 2014లో కిచ్చా సుదీప్ హీరోగా నటించిన కన్నడ సినిమా మానిక్య ద్వారా వెండితెరకు రన్యా రావు పరిచయమైంది. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ఆమె.. విచారణకు సహకరిస్తానని తెలిపింది. అయితే, దర్యాప్తు పారదర్శకంగా సాగాలని కోరుతోంది. తాను స్వచ్ఛందంగానే స్టేట్‌మెంట్ ఇచ్చానని, ఇందులో ఎవరి వత్తిడి లేదని స్పష్టం చేసింది. బెంగళూరు కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో సోమవారం రాత్రి రన్యా రావు 14.56 కిలోల బంగారంతో పట్టుబడిన విషయం తెలిసింది. ఇటీవల కాలంలో భారీగా పట్టుబడిన అక్రమ బంగారం కేసుల్లో ఇదీ ఒకటి. 15 రోజుల్లోనే నాలుగుసార్లు దుబాయ్ పర్యటనకు వెళ్లడంతో అనుమానించిన అధికారులు.. ఆమె కదలికలపై నిఘా పెట్టారు.

## తమిళ లొల్లి మధ్య ముంబైలో మరాఠీ మంటలు..




**న్యూఢిల్లీ-నవభూమి:** ఒకవైపు తమిళనాడు లేవనెత్తుతున్న ప్రభుత్వం హిందీ వివాదం చల్లారక ముందే.. మరో భాషా వివాదం కమ్ముకుంది.. తమిళ సీఎం స్టాలిన్ కేంద్ర ప్రభుత్వ పెత్తనాన్ని ప్రశ్నిస్తుంటే.. మహారాష్ట్రలో ముంబై మరాఠీ రగడ మొదలైంది.. దీనంతటికీ కారణం.. ఆర్ఎస్ఎస్ నేత చేసిన వ్యాఖ్యలు.. మరాఠీ.. మహారాష్ట్ర ప్రజల భాష. మరి ముంబైలో..? ఎందుకంటే ముంబై దేశ ఆర్థిక రాజధాని. ఎక్కడెక్కడి నుంచో వచ్చి ఇక్కడ స్థిరపడుతుంటారు. వలస కూలీలు ఉన్నత స్థాయి ఉద్యోగుల వరకు వీరిలో ఉంటారు. గతంలో ముంబైలో ఉద్యోగాల కోటా వివాదం రేపింది. బిహారీలు, ఉత్తరాది వారు వచ్చి స్థానికుల ఉపాధిని దెబ్బతీస్తున్నారంటూ నాయకులే రెచ్చగొట్టే ప్రకటనలు చేశారు. ముంబై మరాఠీలదే అనే నినాదం కొంతకాలం నడిచింది. తాజాగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) సీనియర్ నాయకుడు సురేశ్ భయ్యాజీ జోషి చేసిన వ్యాఖ్యలు రగడకు కారణమయ్యాయి. ముంబైకు ఒకే భాష అంటూ ఏదీ లేదని.. అసలు ముంబైలోని వేర్వేరు ప్రాంతాల్లోనే భిన్న భాషలు ఉన్నాయని.. ఇప్పుడు నేనున్న ఘట్‌కోపర్ లో గుజరాతీ మాట్లాడతారని ఉదహరించారు. కాబట్టి ముంబైలో నివసించే వారు మరాఠీని తప్పనిసరిగా నేర్చుకోవలసిన అవసరం లేదంటూ భయ్యాజీ జోషి చేసిన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఆయన వ్యాఖ్యలతో రాష్ట్ర వ్యాప్తంగా శివసేన (యూబీటీ) శ్రేణులు నిరసనలు చేపట్టాయి. ఆ పార్టీ అధినేత ఉద్ధవ్ ఠాక్రే మాట్లాడుతూ జోషి వ్యాఖ్యల వెనుక ఆర్ఎస్ఎస్ రహస్య అజెండా ఉందని ఆరోపించారు. ముంబైని చీల్చడానికి బీజేపీ కుట్ర పన్నిందని అన్నారు. గుజరాత్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్ లో ఇలానే మాట్లాడి క్షేమంగా వెనక్కు రాగలరా అంటూ జోషిని సవాలు చేశారు. భయ్యాజీ జోషి వ్యాఖ్యలు వివాదంగా మారే ప్రమాదం నెలకొనడంతో మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ వెంటనే స్పందిచారు. మరాఠా ముంబైతో పాటు మహారాష్ట్ర భాష అని అభివర్ణించారు. ఇక్కడ ఉండేవారంతా మరాఠీ నేర్చుకుని మాట్లాడాల్సిందేనని స్పష్టం చేశారు. ఫడణవీస్ ఆర్ఎస్ఎస్ మనిషి. అలాంటి నాయకుడి నుంచే తన వ్యాఖ్యలపై ఖండన తరహాలో స్పందన రావడంతో భయ్యాజీ జోషి వివరణ ఇచ్చారు. తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని.. మరాఠీ ముంబై, మహారాష్ట్రకు చెందినదని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చేవారు, ఇతర భాషలు మాట్లాడేవారు కూడా మరాఠీని అర్థం చేసుకోవడం అవసరమని తెలిపారు.

# భారతీయ కార్మికులను కాపాడిన ఇజ్రాయెల్... కారణం భయానకం!




**న్యూఢిల్లీ-నవభూమి:** ఇజ్రాయెల్ లోని నిర్మాణ రంగంలో పని చేసేందుకు వచ్చిన వారిలో 10 మంది భారతీయ కార్మికులను ఇజ్రాయెల్ విడిపించింది. పని ఇస్తామని వీరికి ఆశ చూపి.. వెస్ట్ బ్యాంక్ లోని మారుమూల గ్రామానికి తీసుకెళ్లి.. నెల రోజులుగా బందీలుగా ఉంచుకున్నారని చెబుతున్నారు. ఈ సందర్భంగా అధికారులు పలు కీలక విషయాలు వెల్లడించారు. అవును.. పని ఇస్తామని ఆశ చూపి, వెస్ట్ బ్యాంక్ లోని మారుమూల గ్రామానికి తీసుకెళ్లి, నెల రోజులుగా బందీలుగా ఉంచుకున్న 10 మంది భారతీయులను బుధవారం రాత్రి ఇజ్రాయెల్ విడిపించింది. ఈ ఆపరేషన్ లో పాపులేషన్ అండ్ ఇమ్మిగ్రేషన్ అథారిటీ, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్), న్యాయశాఖ పాల్గొన్నాయి. ఈ సందర్భంగా స్పందించిన అధికారులు... రక్షించినవారిని సురక్షిత ప్రాంతంలో ఉంచామని.. వారు అసలు ఎక్కడికి వచ్చారనేది గుర్తించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ భారతీయులకు పని ఆశ కల్పించి కొందరు పాలస్తీనా వాసులు నెల రోజుల కిందట అల్-జాయెమ్ అనే గ్రామానికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. అనంతరం.. వారి పాస్ పోర్టులను లాగేసుకున్నారని.. వాటితో ఇజ్రాయెల్ లోకి ప్రవేశించేందుకు పాలస్తీనా వాసులు ప్రయత్నించారని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ అధికారులు వెల్లడించారు. అయితే... బోర్డర్ చెక్ పోస్ట్ దగ్గర అనుమానంతో తనిఖీ చేయగా.. ఈ పాస్ పోర్టులు గల భారతీయ కార్మికుల వివరాలు తెల్లిశాయని.. అనంతరం వారిని రక్షించామని వెల్లడించారు. వేలాది మంది భారతీయులకు బహిష్కరణ ముప్పు! కాగా.. హమాస్ ఉగ్రవాదులు 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్ పై ఆకస్మిక దాడి చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి పాలస్తీనా కార్మికులకు ఇజ్రాయెల్ ప్రవేశాన్ని నిషేధించారు! దీంతో... ఇజ్రాయెల్ వెళ్లే భారతీయ కార్మికుల సంఖ్య పెరిగింది. ఈ నేపథ్యంలోనే గత ఏడాది సుమారు 16,000 మంది భారతీయ కార్మికులు ఇజ్రాయెల్ కు వెళ్లారు. దీంతో... పాలస్తీన కార్మికులు ఈ విధానాన్ని ఎంచుకుంటున్నారని అంటున్నారు. ఈ నేపథ్యంలో.. ఇలాంటి మోసాల నుంచి భారతీయులను రక్షించేందుకు ప్రభుత్వ సంస్థలు జాగ్రత్తలు చర్యలు చేపడుతున్నాయని అంటున్నారు.

## నా చావుకు నా భార్యే కారణం.. కంపెనీ వెబ్‌సైట్‌లో ఉద్యోగి ఆత్మహత్య లేఖ..!



**బెంగళూరు-నవభూమి:** భార్యల వేధింపులతో ఆత్మహత్యలకు పాల్పడే భర్తల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. కొన్ని నెలల క్రితం బెంగళూరులో అతుల్ శుభాష్ అనే ఐటీ ఉద్యోగి భార్య వేధింపులు భరించలేకనే చనిపోతున్నానని 40 పేజీల సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత నెల 24న ముంబై ఐటీ ఉద్యోగి మానవ్ శర్మ తన చావుకు తన భార్య వేధింపులే కారణమని పేర్కొంటూ బలవన్మరణానికి పాల్పడ్డాడు. తాజాగా అలాంటిదే మరో ఘటన చోటుచేసుకుంది. ముంబైలో ఓ కంపెనీలో పనిచేసే ఉద్యోగి తన చావుకు తన భార్యే కారణమని లేఖ రాసి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు ముందు అతను తన సూసైడ్ నోట్‌ను కంపెనీ వెబ్‌సైట్‌లో పెట్టాడు. వివరాల్లోకి వెళ్తే.. ముంబైకి చెందిన నిశాంత్ త్రిపాఠి స్థానికంగా ఓ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో మూడు రోజుల క్రితం ఆయన సహారా హోటల్లో రూమ్ బుక్ చేసుకుని దిగాడు. ఆత్మహత్యకు ముందు తన గది బయట 'డు నాట్ డిస్టర్బ్' అనే బోర్డు తగిలించాడు. దాంతో సిబ్బంది ఆయన గది తలుపు తట్టలేదు. అయితే మూడు రోజులైనా త్రిపాఠి గది నుంచి బయటికి రాకపోవడంతో అనుమానం వచ్చి మారు తాళంతో గది తెరిచి చూశారు. అప్పటికే అతను ఫ్యాన్‌కు ఉరేసుకుని ఉన్నాడు. తన భార్య అపూర్వ పారిఖ్, అత్త ప్రార్థన మిశ్రాల వేధింపులే తన ఆత్మహత్యకు కారణమని నిశాంత్ తన సూసైడ్ నోట్‌లో రాశాడు. ఈ ఘటనపై మృతుడి తల్లి నీలం చతుర్వేది పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సూసైడ్ నోట్‌లో నిశాంత్ తన భార్యపై తనకున్న ప్రేమను వ్యక్తం చేశాడు. భార్య, అత్త కలిసి తనను ఏవిధంగా వేధించారో వివరించాడు. భార్య కారణంగా చనిపోతున్న సందర్భంగా కూడా తనకు ఆమెపై ప్రేమే ఉందని పేర్కొన్నాడు. 'నువ్వు ఈ లేఖ చవిటప్పటికీ నేను ఈ లోకంలో ఉండను. నా ఆఖరి రోజుల్లో చోటుచేసుకున్న ప్రతి ఘటన నేను నిన్ను ద్వేషించాల్సినదే. కానీ నేను అలా చేయలేదు. అలాంటి సందర్భంలో కూడా నేను నిన్ను ప్రేమించాను. నిన్ను ఇప్పటిదాకా ప్రేమించాను. ఇప్పుడు ప్రేమిస్తున్నాను. నాలో నీపై ఉన్న ప్రేమ ఇకపై కూడా చెరిగిపోదని నీకు ప్రమాణం చేస్తున్నా' అని నిశాంత్ తన ఆత్మహత్య లేఖలో పేర్కొన్నాడు. 'నీతో, ప్రార్థన అత్తలో నేను పడిన యాతన అంతా మా అమ్మకు తెలుసు. నా చావుకు మీరు ఇద్దరే కారణం. చనిపోతే నేను మిమ్మల్ని వేడుకుంటున్నా. దయచేసి మా అమ్మ దగ్గరికి వెళ్లకండి. ఆమె గుండె పగిలిపోయి ఉంటుంది. కాబట్టి కనీసం ఆమెను ప్రశాంతంగా బాధపడనివ్వండి' అని భార్య, అత్తను అభ్యర్థించాడు. నిశాంత్ తల్లి కూడా కొడుకు మరణం గురించి తన ఎక్స్ ఖాతాలో హృద్యమైన పోస్టు పెట్టారు. 'నా జీవితం ఒడిసింది. నా కొడుకు నన్ను వదిలి వెళ్లిపోయాడు. నేను ఇప్పుడు ఒక జీవచ్ఛవాన్ని అయ్యాను. తను నా అంతిమ సంస్కారాలు చేయాల్సి ఉండె. కానీ నేను నా కొడుకు అంత్యక్రియలు చేశాను. నా కుమార్తె తన అన్నకు తల కొరివి పెట్టింది. నాకు, నా బిడ్డకు ఈ కఠోర పరిస్థితి నుంచి బయటపడే ధైర్యం కావాలి' అని తన పోస్టులో పేర్కొన్నారు.

## భార్యతో గొడవ పడిన వ్యక్తి.. జోక్యం చేసుకున్న తల్లిని హత్య




**లక్నో-నవభూమి:** ఒక వ్యక్తి తన భార్యతో గొడవ పడ్డాడు. జోక్యం చేసుకుని సర్దిచెప్పేందుకు తల్లి ప్రయత్నిం చింది. దీంతో ఆగ్రహించిన అతడు ఈటెతో పొడిచి తల్లిని చంపాడు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. నిగోహి పోలీస్ స్టేషన్ పరిధిలోని గణపత్‌పూర్ గ్రామానికి చెందిన 25 ఏళ్ల వినోద్ మద్యం సేవించి తరచుగా భార్యతో గొడవపడేవాడు. మార్చి 6న సాయంత్రం అతడు మద్యం తాగి ఇంటికి వచ్చాడు. భార్యతో గొడవపడి ఆమెను కొట్టాడు. కాగా, వినోద్ తల్లైన 60 ఏళ్ల నైనా దేవి, భార్యాభర్తల మధ్య గొడవలో జోక్యం చేసుకున్నది. వారిద్దరికి సర్దిచెప్పేందుకు ఆమె ప్రయత్నించింది. అయితే ఆగ్రహించిన వినోద్ ఈటెతో పొడిచి తల్లిని హత్య చేశాడు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. నైనా దేవి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తల్లిని హత్య చేసిన నిందితుడు వినోద్‌ను అరెస్ట్ చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జాతీయ మహిళా కమిషన్‌కు క్షమాపణలు చెప్పిన రణ్‌వీర్ అల్లబదియా

**బెంగళూరు-నవభూమి:** ఇండియాస్ గాట్ లేటెంట్ షోలో యూట్యూబర్ రణ్‌వీర్ అల్లబదియా వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆ వ్యాఖ్యల పట్ల జాతీయ మహిళా కమిషన్‌కు క్షమాపణ లేఖను సమర్పించాడు. అల్లబదియాతో పాటు అపూర్వ ముఖిజా కూడా క్షమాపణ పత్రాన్ని అందజేసింది. ఇద్దరూ క్షమాపణ లేఖలు ఇచ్చిన విషయాన్ని ఎన్సీడబ్ల్యూ ప్యానల్ చైర్‌పర్సన్‌విజయా రహత్కార్ తెలిపారు. యూట్యూబ్ షోలో వాళ్లు చేసిన వ్యాఖ్యలను ఏ రకంగానే ఆమోదించడం లేదన్నారు. జాతీయ మహిళా కమిషన్ ప్యానెల్ ముందు గురువారం యూట్యూబర్ అల్లబదియా, ముఖిజా, ప్రొడ్యూజర్లు సౌరభ్ బోత్రా, తుషార్ పూజారిలు హాజరయ్యారు. ఇద్దరు యూట్యూబర్లను కొన్ని గంటల పాటు ప్రశ్నించినట్లు తెలుస్తోంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 హైదరాబాద్ శనివారం 8 మార్చి 2025

# రూ.16 కోట్ల విలువైన.. 4 లగ్జరీ ఫ్లాట్‌లను అమ్మేసిన ప్రియాంక చోప్రా.!



బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా జోనస్ ముంబైలోని అంధేరి వెస్ట్‌లో ఉన్న తన నాలుగు లగ్జరీ ఫ్లాట్‌లను రూ. 16.17 కోట్లకు అమ్మేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఇక ప్రియాంక అమ్మిన అపార్ట్‌మెంట్‌లు లోఖండ్‌వాలా కాంప్లెక్స్‌లోని ఒబెరాయ్ స్కై గార్డెన్స్‌లో ఉండగా.. ఇందులో మూడు ఫ్లాట్‌లు 18వ అంతస్తులో, ఒకటి 19వ అంతస్తులో ఉన్నట్లు సమాచారం. ఇక ప్రియంకా చోప్రా మార్చి 03న ఈ ఫ్లాట్‌లను అమ్మినట్లు ఆర్కిటెక్చరల్ డైజెస్ట్ ఇండియా అనే సంస్థ వెల్లడించింది. ముంబైలోని సంపన్నుల కుటుంబం అయిన సచ్‌దేవ కుటుంబ సభ్యులు ఈ ఫ్లాట్‌లను కొనుగోలుచేసినట్లు తెలుస్తుంది.
18వ అంతస్తులో ఉన్న మొదటి మూడు ఫ్లాట్‌లను వరుసగా.. రూ. 3.45 కోట్లు, రూ. 2.85 కోట్లు, రూ. 3.52 కోట్లకు అమ్మిన ప్రియాంక 19వ అంతస్తులో ఫ్లాట్‌ని రూ.6.35 కోట్లకు అమ్మింది. ఇక ఈ నాలుగు ఫ్లాట్‌లకు సంబంధించి స్టాంప్ డ్యూటీ మొత్తం రూ. 83 లక్షలు చెల్లించినట్లు సమాచారం.బాలీవుడ్‌లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలుగు వెలిగిన ప్రియాంక అనంతరం హాలీవుడ్‌కి షిఫ్ట్ అయ్యింది. అయితే హాలీవుడ్ సింగర్ అయిన్ నిక్ జోనస్‌ని 2018లో వివాహం చేసుకున్న అనంతరం అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లోనే సెటిల్ అయ్యింది ప్రియాంక. అయితే తాను అమెరికాలో ఉన్న కూడా ఇండియాలో తన బిజినెస్‌ను అప్పుడప్పుడు చూసుకోవడానికి వస్తూ ఉంటుంది. 2023లో కూడా ప్రియాంక అంధేరిలో ఉన్న తన రెండు పెంట్ హౌజ్‌లతో పాటు ఒక కమర్షియల్ ప్రాపర్టీని రూ. 13 కోట్లకు అమ్మివేసింది.

నవచిత్ర



# కయాదు సెలబ్రిటీ క్రష్ ఎవరో తెలుసా?




ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వినిపిస్తున్న పేరు కయాదు లోహర్. రీసెంట్ గా డ్రాగన్ మూవీతో ఆడియన్స్ ను అలరించిన ఈ అస్సాం బ్యూటీ సౌత్ ఇండస్ట్రీలో బాగా బిజీ అయిపోయింది. డ్రాగన్ మూవీలో కయాదు అందానికి, చిలిపితనానికి యూత్ మొత్తం ఫిదా అయిపోయారు. సోషల్ మీడియా ఓపెన్ చేస్తే చాలు ఎక్కడ చూసినా కయాదుకి సంబంధించిన ఫోటోలు, వీడియోలే కనిపిస్తున్నాయి. తక్కువ టైమ్ లోనే యూత్ మనసుల్ని కొల్లగొట్టి క్రష్ గా మారిన కయాదుకి సెలబ్రిటీ క్రష్ ఎవరో తెలుసా? రీసెంట్ గా తమిళనాడులోని ఓ ఈవెంట్ లో అమ్మడిని ఈ ప్రశ్న అడగ్గా అమ్మడు చెప్పిన ఆన్సర్ ఇప్పుడు నెట్టింట వైరలవుతోంది. తన సెలబ్రిటీ క్రష్ దళపతి విజయ్ అని, అందులో ఎలాంటి డౌట్ లేదని అమ్మడు తెలిపింది. దళపతి తన క్రష్ అని చెప్పిన కయాదు, విజయ్ సినిమాలన్నింటిలో తనకు తేరి సినిమా అంటే చాలా ఇష్టమని చెప్పింది. అంతేకాదు, అదే ఈవెంట్ లో కయాదు విజయ్ ఫేమస్ సాంగ్ అపిడి పోడే పోడే సాంగ్ కు స్టేజ్ మీద డ్యాన్స్ వేసి అలరించింది. దీంతో విజయ్ ఫ్యాన్స్ ఆ వీడియోను వైరల్ చేస్తున్నారు. డ్రాగన్ మూవీ ప్రమోషన్స్ టైమ్‌లో టాలీవుడ్ లో తనకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అంటే ఇష్టమని చెప్పిన సంగతి తెలిసిందే. గోల్డెన్ స్పారో వీడియో సాంగ్ వచ్చేసింది ముగిల్ పేటె అనే కన్నడ సినిమాతో సినీ ఇండస్ట్రీకి పరిచయమైన కయాదు ఆ తర్వాత మలయాళంలో ఓ మూవీ చేసింది. అల్లూరి సినిమాతో టాలీవుడ్ లోకి ఇప్పటికే ఎంట్రీ ఇచ్చిన కయాదుకి ఆ సినిమా ఫ్లాప్ అవడంతో పెద్దగా గుర్తింపు రాలేదు. ఇప్పుడు డ్రాగన్ హిట్ అవడంతో అమ్మడికి ఒక్కసారిగా క్రేజ్ పెరిగింది. ప్రస్తుతం కయాదు, విశ్వక్ సేన్ సరసన ఫంకీ సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే.

# రెండేళ్లు మహేష్‌కి వనవాసం తప్పదు!

ఎస్ఎస్ఎంబీ 29 షూటింగ్ ఒడిశాలో జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాజమౌళి అండ్ కో స్పాట్ కు చేరుకుని కీలక నటులపై షూటింగ్ మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో తాజాగా సూపర్ స్టార్ మహేష్ కూడా బుధవారం ఒడిశాకు చేరుకున్నారు. అనంతరం దేవ్ మాలి పర్వతంపై బస చేసే ప్రాంతానికి వెళ్లారు. ఆయనతో పాటు వెంట మలయాళం హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ కూడా ఉన్నారు. ఈ చిత్రంలో పృథ్వీరాజ్ నటిస్తున్నాడా? లేదా? అని ఇంత వరకూ సందేహా లుండేవి. తాజాగా ఒడిశాలో ఆయన కూడా కనిపించడంతో పృథ్వీ ఎంట్రీ కూడా కన్ఫమ్ అయింది. ఈనెల 28 వరకూ తోలోమాలి, దేవ్ మాలి, మాచ్ ఖండ్ ప్రాంతాల్లో ఎంపిక చేసిన లొకేషన్లలో షూటింగ్ జరుతుంది. తోలోమాలి ప్రాంతంపై ఇప్పటికే చిత్రీకరణ కోసం ప్రత్యేకమైన సెట్లు కూడా వేసారు. మరికొన్ని రోజుల్లో మిగతా నటీనటులు కూడా స్పాట్ కి చేరుకోనున్నారు. మహేష్ ఇలా అడవుల బాట పట్టడం అన్నది చాలా సంవత్సరాలకు జరుగుతోంది. గతలో సైనికుడు సినిమాలో ఓ యాక్షన్ సన్నివేశం కోసం కొన్ని వారాల పాటు ఓ ఏజెన్సీ కొండ, గుట్టల లోయ ప్రాంతంలో షూటింగ్ చేసారు. మహేష్ అడవులకు వెళ్లడం అదే తొలిసారి. ఆ తర్వాత ఏ సినిమా షూటింగ్ కి అడవుల్లోకి వెళ్లలేదు. మళ్లీ రాజమౌళి కారణంగా అడవుల బాట పట్టాల్సి వచ్చింది. ఈ సారి సినిమా మొదలు నుంచి ముగింపు వరకూ మహేష్ కి వనవాసం తప్పదు. ఎందుకంటే ఈ సినిమా కథ అలాంటింది. ఇదొక అడ్వెంచర్ థ్రిల్లర్ చిత్రం. ఆఫ్రికా అడవుల నేపథ్యంతో కూడిన కథ ఇది. దీనిలో భాగంగా ఆఫ్రికాలోనూ చాలా భాగం షూటింగ్ చేస్తారు. ఇప్పటికే కెన్యా లో కొన్ని లొకేషన్లు ఫైనల్ అయిన సంగతి తెలిసిందే. ఒడిశా షెడ్యూల్ పూర్తయిన తర్వాత ఆఫ్రికాకి వెళ్లే అవకాశం ఉంది. అలాగే రామోజీ ఫిలిం సిటీలో షూటింగ్ చేసినా? అందులోనూ అంతా అడవే. అక్కడ ఉన్నఅడవినే కాకుండా...అడవి నేపథ్యంలో భారీ సెట్లు కూడా సినిమా కోసం నిర్మిస్తున్నారు. ఆ రకంగా సినిమా పూర్తయ్యే వరకూ మహేష్ కి వనవాసం తప్పదు.



# తమన్నా, విజయ్ బ్రేకప్‌కి అసలు కారణం ఇదేనట.. అక్కడే ఆ ఇద్దరికి చెడింది..!



ఇటీవల సెలబ్రిటీల బ్రేకప్‌లు పరిపాటిగా మారాయి. లవ్, బ్రేకప్‌కి మధ్య పెద్ద గ్యాప్ ఉండడం లేదు. గత కొద్ది రోజులుగా తమన్నా, విజయ్ బ్రేకప్‌లకి సంబంధించి నెట్టింట అనేక వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఒకవైపు ఈ వీరి బ్రేకప్ ప్రచారం జోరుగా సాగుతున్నా మరో పక్క తమన్నా కాని విజయ్ కాని దీనిపై ఏ మాత్రం స్పందించడం లేదు. ఇద్దరు సైలెంట్‌గా ఉన్నారు. దీంతో వీరి బ్రేకప్ రూమర్స్ మరింత ఎక్కువ అవుతున్నాయి. అంతేకాదు వారు విడిపోవడానికి గల కారణాలు ఇవేనంటూ పలువురు ముచ్చటించుకుంటున్నారు.తాజాగా తమన్నా, విజయ్ విడిపోవడానికి కారణం ఇదేనంటూ ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. తమన్నా త్వరగా సెటిల్ అవ్వాలని అనుకోగా, పెళ్లి చేసుకోవాలని విజయ్ తొందరపెట్టడంతో ఇద్దరి మధ్య గొడవలు జరిగాయని అంటున్నారు. దీనిపై ఇంకా క్లారిటీ లేదు . ప్రస్తుతం ఓదెలా 2తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధం అవుతోంది తమన్నా అయితే ఈ సినిమా ప్రమోషన్స్ కోసం ఎవరైనా క్రియేట్ చేశారా? అనే అనుమానం కూడా కొందరు వ్యక్తం చేస్తున్నారు. లస్ట్ స్టోరీస్ 2 వెబ్ సిరీస్‌తో బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో తమన్నాకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారి గత రెండేళ్ల నుండి డేటింగ్ చేస్తున్నారు.త్వరలోనే ఇద్దరు పెళ్లి బంధంతో ఒక్కటి కానున్నారని ప్రచారం జరుగుతున్న సమయంలో ఇలా తమన్నా, విజయ్ బ్రేకప్ చెప్పుకున్నారని తెలిసి అందరు షాక్ అవుతున్నారు. తమన్నా గురించి మనందరికి పూర్తిగా తెలుసు. అయితే విజయ్ వర్మ బాలీవుడ్ నటుడిగానే కొందరికి తెలుసు. ఆయన పక్కా హైదరాబాదీ. 1986 మార్చి 29న హైదరాబాద్‌లోని మార్వాడీ కుటుంబంలో జన్మించిన విజయ్ చదువుంతా హైదరాబాద్‌లోనే సాగింది. ఆయన తండ్రి వ్యాపారవేత్త కాగా.. విజయ్ 2005లో ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా నుంచి నటనలో శిక్షణ తీసుకొని ఆ తర్వాత సినిమాలలో నటించారు. చిట్టగాంగ్, రంగేజ్, గ్యాంగ్ ఆఫ్ గోస్ట్స్, పింక్ వంటి హిందీ చిత్రాల్లో నటించారు. తెలుగు నాని హీరోగా వచ్చిన ఎంసీఏ సినిమాలో విలన్‌గా కనిపించి తెలుగు ప్రేక్షకులని కూడా అలరించారు.

# మరోసారి వైరల్‌గా కొత్త జంట

అక్కినేని నాగ చైతన్య, శోభితల వివాహం గత ఏడాది డిసెంబర్ 4న వైభవంగా జరిగింది. అన్నపూర్ణ స్టూడియోలోని ఏఎన్నార్ విగ్రహం ముందు ఇరు కుటుంబాల సమక్షంలో ఈ వివాహం జరిగింది. చైతూ, శోభితల వివాహానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలో సోషల్ మీడియాలో దాదాపు రెండు వారాల పాటు వైరల్ అయ్యాయి. పెళ్లికి ముందు జరిగిన కార్యక్రమాలు, పెళ్లి తర్వాత జరిగిన కార్యక్రమాలు ఇలా ప్రతి సందర్భంలోనూ వీరిద్దరి ఫోటోలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొట్టాయి. తాజాగా మరోసారి వీరిద్దరి ఫోటో సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తూ తెగ వైరల్ అవుతోంది. అక్కినేని ఫ్యాన్స్ ఈ ఫోటోను తెగ షేర్ చేస్తున్నారు. నాగ చైతన్య, శోభిత చివరిసారిగా తండేల్ సినిమా ఈవెంట్ సందర్భంగా కనిపించారు. ఆ సమయంలో తీసిన ఫోటోలు, వీడియోలు సైతం వైరల్ అయ్యాయి. తాజాగా మరోసారి వీరిద్దరు ఒకే ఫ్రేమ్ లో కనిపించారు. ఇటీవలే తండేల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాన్ని సొంతం చేసుకున్న నాగ చైతన్య విజయానందం లో ఉన్నారు. త్వరలోనే చైతూ కొత్త సినిమా షూటింగ్‌కి జాయిన్ కాబోతున్నారు. అంతకు ముందు భార్య శోభితతో కలిసి విదేశాలకు హాలీడే ట్రిప్‌కి వెళ్లినట్లు తెలుస్తుంది. అక్కడ సింపుల్‌గా నాగ చైతన్య, శోభిత ఇలా కూర్చుని తింటున్న ఫోటోలను క్లిక్ అనిపించారు. ఆ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో వైరల్ అవుతోంది. స్టైలిష్ లుక్‌లో నాగ చైతన్య కనిపించగా, శోభిత సింప్లీ సూపర్ అన్నట్లుగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇద్దరి జోడీ చూడ చక్కగా ఉందని, వీరిద్దరూ కలకాలం సంతోషంగా జీవితాన్ని సాగించాలని కోరుకుంటూ పలువురు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తూ పోస్ట్‌లు చేస్తున్నారు. నాగ చైతన్య, శోభిత జోడీని ఇలా చూసిన వారిలో చాలా మంది వీరిద్దరూ కలిసి ఒక సినిమాలో నటిస్తే బాగుంటుంది కదా అనే ఆలోచన చేస్తున్నారు. కానీ ఇప్పట్లో వీరి కాంబోలో సినిమా వచ్చే అవకాశాలు లేవు. ఎందుకంటే శోభిత ప్రస్తుతం బాలీవుడ్‌లో బిజీగా ఉంది. అక్కడ సినిమాలు, సిరీస్‌ల్లో నటిస్తున్న విషయం తెల్సిందే. %ూశ్రీంశీ =ఝం% - బాక్సాఫీస్: హిందీలో చావా దూకుడు.. కానీ పుష్ప 2 రేంజ్ వేరు! నాగ చైతన్య తండేల్ సినిమాతో మొదటి సారి వంద కోట్ల కలెక్షన్స్ క్లబ్‌లో చేరిన నేపథ్యంలో తదుపరి సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అందుకు తగ్గట్లుగానే చైతూతో కార్తీక్ వర్మ దండు ఒక సినిమాను ప్లాన్ చేస్తున్నాడు. భారీ బడ్జెట్‌తో రూపొందబోతున్న ఈ సినిమాను నిర్మించబోతున్నారు. నాగ చైతన్యకు కథ బాగా నచ్చడంతో మరోసారి ఏడాది టైం కేటాయించేందుకు ఓకే చెప్పాడట. సినీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం ఈ పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో ఈ సినిమా రూపొందబోతున్నట్లు సమాచారం అందుతోంది. తండేల్ తర్వాత మరో వంద కోట్ల సినిమా కోసం అక్కినేని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి కార్తీక్ వర్మ దండు ఆ ఎదురుచూపులకు తెర దించేనా చూడాలి.





# 21వ జాతీయ స్థాయి ఓపెన్ టెన్నిస్ పోటీలు షురూ.. ప్రారంభించిన సీపీ సీవీ ఆనంద్




**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ అసోసియేషన్, జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్ ఆధ్వర్యంలో 21వ జాతీయ స్థాయి ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు శుక్రవారం ఉదయం జూబ్లీహిల్స్ క్లబ్‌లో ప్రారంభం అయ్యాయి. నగర పోలీస్ కమిషనర్ సీవీ అనంద్ ఈ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. హైదరాబాద్‌తో పాటు దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన 425 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో టెన్నిస్ క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించేందుకు 21 ఏళ్ల క్రితం హైద్రాబాద్ ఓపెన్ టెన్నిస్ అసోసియేషన్ ప్రారంభించమన్నారు. ప్రస్తుతం దేశంలోని పలు ప్రాంతాల నుంచి క్రీడాకారులు వచ్చి ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నారు. ఇలాంటి టోర్నమెంట్స్ స్థానిక ఆటగాళ్లకు మంచి అనుభవం వస్తుందన్నారు. హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతియేటా ఇలాంటి పోటీలు నిర్వహించాలని సూచించారు. తాను అండర్ 19 జట్టుకు ఆడుతున్నపుడు ఉన్న స్నేహితులు కూడా ప్రస్తుతం టెన్నిస్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఇంటర్నేషనల్ సెంటర్ అధ్యక్షుడు కె.సురేందర్ రెడ్డి, కార్యదర్శి కిలారు రాజేశ్వర్ రావు, హెూటా అధ్యక్షుడు నంద్యాల నరసింహా రెడ్డి, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొమ్మిది మంది పాతతరం టెన్నిస్ క్రీడాకారులను ఘనంగా సత్కరించారు.

# చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు మ్యాట్ హెన్రీ డౌటే.. గాయంతో బాధపడుతున్న కివీస్ పేస్ బౌలర్



**దుబాయ్-నవభూమి:** న్యూజిలాండ్ పేస్ బౌలర్ మ్యాట్ హెన్రీ( ఆదివారం జరగనున్న చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఆడేది అనుమానంగా ఉంది. లాహెూర్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన సెమీస్ మ్యాచ్‌లో అతను గాయపడ్డాడు. క్యాచ్ పట్టే తరుణంలో అతను కింద పడ్డాడు. ఆ సమయంలో అతని కుడి భుజానికి గాయమైంది. అయితే మ్యాట్ హెన్రీ త్వరగా కోలుకుంటాడని ఆశిస్తున్నట్లు కివీస్ కోచ్ గ్యారీ స్టీడ్ తెలిపారు.టోర్నీలో ఎక్కువ వికెట్లు తీసుకున్న బౌలర్‌గా హెన్రీ నిలిచాడు. అతను ఇప్పటి వరకు 10 వికెట్లు తీసుకున్నాడు. భారత్‌తో జరిగిన గ్రూపు మ్యాచ్‌లో అతను 5 వికెట్లు తీసుకున్న విషయం తెలిసిందే. భుజంపై పడడంతో ప్రస్తుతం మ్యాట్ ఇబ్బందిపడుతున్నాడని, ఒకవేళ అతను బౌలింగ్ చేయగలిగితే తమకు పాజిటివ్‌గా ఉంటుందని కోచ్ స్టీడ్ తెలిపారు. మ్యాచ్ సమయానికి కోలుకుంటాడని ఆశిస్తున్నామని, ఈ మ్యాచ్‌లో ఆడేందుకు అతనికి అవకాశాలు కల్పిస్తామని, కానీ ఇప్పుడే ఏమీ చెప్పలేమన్నారు.న్యూజిలాండ్ ఈ టోర్నీలో ఒకే మ్యాచ్ ఓడింది. భారత్ చేతిలోనే ఆ మ్యాచ్‌లో పరాజయం చవిచూసింది. అయితే ఆ మ్యాచ్‌లో హెన్రీ అద్భుతంగా బౌల్ చేశాడు.

నవక్రీడ

# తల్లి కాబోతున్న వినేశ



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగట్ తల్లి కాబోతున్నది. ఈ విషయాన్ని తన భర్త సోమ్‌వీర్ రాఠితో కలిసి గురువారం సోషల్‌మీడియా వేదికగా పంచుకుంది. 2018లో సోమ్‌వీర్‌ను పెండ్లి చేసుకున్న వినేశ్ తన సంతోషాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో అభిమానులతో షేర్ చేసుకుంది. పారిస్(2024) ఒలింపిక్స్‌లో అనూహ్య రీతిలో కెరీర్‌కు వీడ్కోలు పలికిన వినేశ్ 'కొత్త చాప్టర్‌తో మా ప్రేమ ప్రయాణం కొనసాగుతోంది' అని రాసుకొచ్చింది. రెజ్లింగ్‌కు వీడ్కోలు పలికిన వినేశ్..కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**